

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 170 పేజీలు: 10+4 వెల: 6.50



కుక్కల బెడదను ప్రభుత్వం పట్టించుకోదా?: హైకోర్టు 2లో

పరీక్షకేంద్రాల వారీగా నీట్ ఫలితాలు: సుప్రీం 5లో


## రుణ మాఫీ సొమ్ము మళ్లించొద్దు

### మొత్తం 40 లక్షల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నాం

### బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం విక్రమార్క

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీ నిమిత్తం విడుదల చేసిన నిధులను ఇతర వాటికి మళ్లించొద్దని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ నిధులను రైతుల రుణ ఖాతాలకే జమ చేయాలని, ఇతర అప్పులకు ఎంత మాత్రం వినియోగించవద్దన్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ అగస్టు నెల దాటక ముందే రుణ మాఫీ నిమిత్తం 40లక్షల బ్యాంకు ఖాతల్లో 31 వేల కోట్ల రూపాయలను విడుదల చేస్తామని తేల్చిచెప్పారు.ఇందులో భాగంగా గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయానికి 11 లక్షల పైబడిన రైతులకు 6,000 కోట్ల రూపాయలకు పైబడి విడుదల

>>2



సచివాలయంలో రైతుకు చెక్కును అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డి. సిఎం భట్టి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు తదితరులు

# రుణమాఫీ చరిత్రాత్మకం

### తొలివిడతగా రూ. 6098 కోట్లు జమ

### ఆగస్టు నెలాఖరులోగా రూ. 31 వేల కోట్లు పూర్తిగా రైతు ఖాతాల్లోకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై18:** అన్నదాత పండుగ రానే వచ్చింది. ఎప్పటి నుంచో రైతులు ఎదురు చూస్తున్న రుణమాఫీ ప్రక్రియ మొదలైంది. రూ.2లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం సిఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు,రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో

>>2

## దేశానికే తెలంగాణ ఓ రోల్‌మోడల్

### సోనియా గాంధీ, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం

### పాస్‌బుక్ కొలబద్దగా రైతులకు పంపిణి

### పదేళ్లు అధికారంలో ఉన్నవారు 21 వేల కోట్లు మాఫీ చేయలేకపోయారు

### నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ

### పదిమంది రైతులకు సచివాలయంలో చెక్కులు అందజేసిన సిఎం రేవంత్

## 23 నుంచి అసెంబ్లీ

### 25న పూర్తి బడ్జెట్ సమర్పణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై18:** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు నిర్వహించేందుకు గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు. 23న ఉదయం 11 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగించనున్నారు. 24న మొదటి రోజున అసెంబ్లీలో కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు సంతాపం ఉంటుంది. 24న శాసనమండలిలో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. కాగా, అసెంబ్లీలో ఈనెల 25న పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈనెల 23న కేంద్రం ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించే గ్రాంట్‌లు,ఇతర నిధుల్ని పరిశీలించి బడ్జెట్‌కు తుది రూపం ఇవ్వనున్నారు. ఈనెల 25న అసెంబ్లీ కమిటీ హాల్‌లో కేబినెట్... సమావేశం నిర్వహించి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అనుమతి ఇవ్వనుంది. నాలుగు నెలల ప్రభుత్వ వ్యయం కోసం ఫిబ్రవరిలో అసెంబ్లీ ఆమోదించిన రూ.2.75లక్షల కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుంది. ఆగస్టు నుంచి ఏడాది మార్చి వరకు అవసరమైన నిధులు కేటాయింపుల కోసం పూర్తి స్థాయి బడ్జెట్ అమల్లోకి రావాల్సి ఉంది. దీంతో

>>2



యుపిలోని గోండా జిల్లాలో పట్టాలు తప్పిన రైలు

## పట్టాలు తప్పిన రైలు

### ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

### నలుగురు మృతి, 20 మందికి తీవ్ర గాయాలు

**లక్నో,జులై 18:** చండీగఢ్- డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో ప్రయాణీకుల్లో నలుగురు చనిపోయారు. మరో

>>2

## పెదవాగు ప్రాజెక్ట్‌కి పెనుముప్పు

### డ్యాం సామర్థ్యానికి మించి ఇన్‌ఫ్లో

### ఇంజినీర్లందరు అనకట్ట వద్దే

### అప్రమత్తమైన తెలుగురాష్ట్రాలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్ఠాత్మక పెదవాగు ప్రాజెక్ట్‌ని ఉప్పెన చుట్టుముట్టింది. మీడియం ఇరిగేషన్ విభాగంలోని ఈ డ్యాం జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించబడింది. గురువారం ఉదయం 8గంటల నుంచి మొదలైన భారీ వర్షం సాయంత్రానికల్లా గడచిన



గురువారం ఉధృతంగా ప్రవహిస్తున్న పెదవాగు

ఎనిమిది దశాబ్దాల కాలంలో ఎప్పుడూ లేనిరీతిలో పెద్దఎత్తున రిజర్వాయర్‌ని ముంచెత్తింది. ప్రమాదాన్ని ముందుగానే పసికట్టిన ఇఇ సురేష్‌కుమార్ తన యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. డిఈఈ కృష్ణ, ఎఈ కృష్ణలు 9గంటల సమయంలో 3 గేట్లనూ ఎత్తివేసి వరదని బయటకు

>>2




# చరిత్రాత్మకం

>> కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు. రూ.2లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జెడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పనిచేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈ రోజు మరుపురాని రోజని సిఎం భావోద్వేగానికి గురయ్యారు. 2002, మే6వ తేదీన వరంగల్‌లో రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని, నాడే రూ.2లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారని సిఎం రేవంత్ గుర్తు చేశారు. 2023, సెప్టెంబర్ 17వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేతల హామీ ప్రకారం... మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్‌మాట ఇస్తే శిలాశాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 60 సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని సిఎం గుర్తు చేశారు. మాట తప్పని, మడమ తిప్పని నాయకురాలిగా, తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకునేలా సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. ఈ వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉన్న కెసిఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ రూ.16వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, ఐదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ రూ.12వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ. 9వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కెసిఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకే దఫా రూ.2లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1లక్ష వరకు ఉన్న రుణాలను రూ.6,098 కోట్లను విడుదల చేశామని సిఎం వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని సిఎం తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని సిఎం తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబర్ ఏడో తేదీన ప్రమాణ స్వీకారం చేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబర్ 9న తేదిన పరిగణనలోకి తీసుకుని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9వ తేదీనేనని సిఎం గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని సిఎం చెప్పారు.

రుణమాఫీకి రేషన్‌కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. రేషన్‌కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రాతపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్‌నే కొలబద్దగా తీసుకున్నామని సిఎం తెలిపారు.



రుణమాఫీ సందర్భంగా గురువారం సిఎం రేవంత్‌కు అభినందనలు తెలుపుతున్న మంత్రులు

భూమి ఉండి, ఆ భూమికి పాస్‌బుక్ ఉండి, పాస్‌బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని సిఎం వివరించారు,. ఈ వషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అదికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని సిఎం కోరారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సి ఉంటే, గత ప్రభుత్వం చేసిన రూ.7లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకు రూ.7వేల కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని సిఎం రేవంత్ అన్నారు. గత ప్రభుత్వం జీతాలు సరిగా ఇవ్వలేకపోయిందని, ఆర్థిక ఇబ్బందులు న్నా 8 నెలల కాలంలోనే రూ.29వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రుణమాఫీ చేశామని సిఎం తెలిపారు. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరిన వారిని రాజీనామా చేయమని తాము అడగమని సిఎం స్పష్టం చేశారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదని సవాళ్లు విసిరిన వారు గుర్తు పెట్టుకోవాలని సిఎం సూచించారు. రూ.లక్ష రుణమాఫీ అయిన 10 మంది రైతులకు సిఎం రేవంత్‌రెడ్డి చెక్కులను అందజేశారు. సిఎం చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ద చెన్నమ్మ(తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్(చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి(లేమూరు), బండి జగదాంబ(గూడూరు), ఎర్రా అండాలు(ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య (పెద్ద ఎల్కచర్ల), గొడుగు చెన్నయ్య (అగిర్యాల), మారమోని యాదయ్య (తుమ్మలూరు), అరకోటం శారద (ముక్తమదారం), విట్యాల అండాలు(కృష్ణ గర్), మల్లిగారి మాణిక్యరెడ్డి(గోపులాపురం) రుణమాఫీ చెక్కులు అందుకున్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738022
2nd Prize Rs.7000/- 29242
3rd Prize Rs.3500/-
03263 11354 27316 31384 54876
57507 60172 72000 87219 94572
4th Prize Rs.200/-
2688 4007 4169 4579 6363
6455 8402 8469 9052 9549
5th Prize Rs.100/-
0364 0469 1030 1424 1608
2936 2998 3005 4717 4759
6th Prize Rs.50/-
0288 2801 4228 6088 7194 9037
0591 2823 4322 6091 7409 9076
0665 2846 4336 6246 7551 9087
0736 2947 4370 6317 7700 9113
0741 3099 4388 6323 7723 9441
1050 3216 4402 6326 8138 9442
1178 3284 4456 6339 8162 9479
1508 3330 4787 6434 8201 9646
1538 3402 4877 6552 8221 9678
1590 3444 4940 6558 8270 9721
1686 3508 4981 6588 8378 9790
1700 3556 5026 6809 8412 9793
1817 3841 5129 6845 8546 9884
1838 3898 5496 7093 8649 9887
2249 3946 5598 7114 8659 9911
2335 3955 5825 7160 8805
2412 4152 5969 7164 8854

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 269038
2nd Prize Rs.7000/- 34089
3rd Prize Rs.3500/-
06253 11491 17301 20303 21420
24180 26202 35720 60626 80071
4th Prize Rs.200/-
1335 2361 3576 4212 6266
6375 6952 7978 8469 8871
5th Prize Rs.100/-
0564 3105 3174 3367 4553
6162 7279 7914 8785 8981
6th Prize Rs.50/-
0007 0955 2733 4538 6148 8156
0101 1090 2783 4650 6176 8193
0133 1163 2894 4784 6409 8585
0187 1180 2952 4851 6467 8934
0200 1243 3359 4939 6480 8952
0223 1306 3386 4950 6539 8976
0338 1638 3387 5010 6587 9021
0435 1718 3436 5135 6649 9405
0464 1776 3624 5192 6729 9440
0466 1924 3669 5213 6826 9729
0569 1981 3942 5215 6918 9827
0682 2222 4007 5274 7319 9848
0728 2595 4146 5310 7337 9966
0742 2619 4318 5411 7370 9975
0779 2663 4361 5718 7429 9978
0895 2667 4409 5979 7561
0920 2669 4532 6065 7643

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738415
2nd Prize Rs.7000/- 00144
3rd Prize Rs.3500/-
08354 22334 30036 37127 39948
45881 48053 51348 82751 84875
4th Prize Rs.200/-
0495 1114 2225 2328 4394
4830 5765 6457 6875 9255
5th Prize Rs.100/-
0435 1938 3224 4271 6458
6754 7076 7099 7943 8684
6th Prize Rs.50/-
0014 1085 3483 5431 7059 8529
0136 1104 3487 5441 7072 8580
0176 1153 3567 5454 7108 8673
0235 1287 3615 5551 7151 8727
0242 1424 3663 5558 7179 8771
0250 1682 3791 5679 7509 8772
0296 1699 3950 5753 7559 8785
0411 1754 4024 5842 7676 8975
0473 1773 4135 6288 7822 8995
0561 1990 4468 6303 7906 9234
0641 2082 4502 6314 7963 9266
0656 2672 4555 6361 8045 9417
0659 2741 4630 6572 8054 9551
0674 3098 4693 6621 8221 9940
0949 3102 4842 6642 8248 9944
1017 3242 5189 6830 8255
1051 3311 5313 6858 8428

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 453243
2nd Prize Rs.7000/- 44841
3rd Prize Rs.3500/-
07947 17922 34799 49415 50110
50865 65981 67994 80229 91290
4th Prize Rs.200/-
1533 3231 3494 5068 5232
5443 5575 5811 7584 9114
5th Prize Rs.100/-
0045 0251 1601 3925 4519
6251 6566 7336 7856 9822
6th Prize Rs.50/-
0062 1515 3755 5118 6583 8148
0149 1540 3774 5144 6658 8232
0228 1631 3809 5230 6793 8299
0274 1676 3902 5255 6879 8593
0347 1801 4036 5390 6935 8730
0428 1803 4133 5412 6944 8754
0430 1963 4149 5417 7088 8894
0545 2304 4171 5592 7172 8986
0643 2368 4286 5736 7244 9185
0705 2384 4367 5801 7309 9358
0798 2393 4385 5912 7372 9544
0925 2527 4427 6003 7693 9701
0983 2586 4554 6259 7708 9784
1133 2643 4655 6285 7735 9885
1219 2716 4692 6293 7903 9939
1333 3313 4853 6315 8039
1337 3471 4944 6332 8075

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 328342
2nd Prize Rs.7000/- 46306
3rd Prize Rs.3500/-
36643 38575 50613 59814 69718
74893 76818 84580 84985 90303
4th Prize Rs.200/-
0748 1917 3626 3645 4158
4324 4863 6383 7200 8505
5th Prize Rs.100/-
0417 0672 2489 3373 4494
5403 7191 8064 8750 9598
6th Prize Rs.50/-
0003 2148 3419 5557 7249 8283
0204 2252 3499 5914 7322 8370
0223 2277 3515 5939 7325 8398
0562 2288 3675 5943 7338 8794
0604 2543 3859 5991 7509 9048
0866 2571 4249 6100 7654 9194
1133 2626 4529 6238 7701 9243
1296 2637 4833 6279 7716 9272
1446 2661 4887 6463 7722 9346
1505 2742 4920 6682 7728 9395
1648 2897 5064 6723 7744 9427
1708 2975 5102 6763 7860 9827
1814 3064 5188 6779 7880 9924
1871 3153 5241 6813 8045 9941
2043 3260 5274 6838 8197 9997
2057 3274 5422 7231 8214
2145 3302 5495 7233 8237

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 751638
2nd Prize Rs.7000/- 64459
3rd Prize Rs.3500/-
03213 18409 26882 39039 45306
48186 53959 57661 89317 98794
4th Prize Rs.200/-
0286 0746 1007 1311 1874
4344 4720 5374 6060 7564
5th Prize Rs.100/-
0993 1464 3140 5176 6608
7793 8013 9006 9384 9966
6th Prize Rs.50/-
0139 1672 3573 5311 6592 7882
0547 1820 3658 5465 6631 7914
0658 1962 3706 5491 6770 8057
0858 2044 3731 5495 6837 8270
0872 2098 3942 5633 6919 8609
0887 2291 3995 5734 6920 8867
0951 2466 4036 5852 7059 8986
0974 2601 4238 5887 7153 9022
1102 2636 4472 5894 7292 9093
1130 2647 4489 5957 7430 9294
1147 3129 4568 5976 7572 9385
1236 3171 4590 5993 7625 9466
1244 3172 4970 6025 7652 9642
1255 3380 5101 6150 7707 9650
1467 3458 5217 6444 7721 9907
1528 3535 5294 6460 7821
1567 3552 5295 6474 7827

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 526319
2nd Prize Rs.7000/- 68432
3rd Prize Rs.3500/-
11456 29941 45009 69583 81955
82907 87392 94680 98160 98687
4th Prize Rs.200/-
0283 0927 2152 3852 4170
5849 6238 7732 8982 9954
5th Prize Rs.100/-
0498 3316 3946 4932 5067
6409 7840 7987 9147 9979
6th Prize Rs.50/-
0136 2014 3386 4668 6763 8869
0195 2032 3477 4831 7212 8965
0333 2121 3611 4941 7229 9148
0726 2156 3780 5078 7441 9150
0880 2271 3813 5106 7857 9179
0899 2369 3880 5286 7900 9200
0905 2443 3936 5331 7998 9215
1141 2572 3945 5630 8020 9353
1288 2651 3954 5759 8080 9360
1352 2727 3963 5965 8106 9446
1520 2814 4019 6146 8313 9517
1620 2835 4157 6148 8458 9767
1636 2879 4338 6194 8468 9812
1650 2989 4381 6251 8528 9927
1766 3163 4465 6331 8593 9983
1811 3249 4522 6376 8695
1914 3289 4559 6544 8768

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 942401
2nd Prize Rs.7000/- 58944
3rd Prize Rs.3500/-
12335 27325 28855 34648 63498
73028 76350 88608 89905 91297
4th Prize Rs.200/-
0364 0955 2199 2616 3475
3506 3762 4764 6046 8035
5th Prize Rs.100/-
1181 2078 4048 5606 6432
6657 6970 7135 8808 9459
6th Prize Rs.50/-
0112 2178 3787 5132 6790 8512
0233 2191 3831 5362 6799 8549
0282 2329 3922 5376 6963 8832
0324 2553 3971 5409 7013 8852
0451 2624 4139 5434 7052 8868
0464 2665 4149 5552 7368 8937
0510 2673 4297 5568 7484 8967
0653 2718 4306 5579 7540 9033
0684 2953 4332 5665 7545 9369
1043 2975 4387 5750 7692 9422
1052 3062 4480 6088 7832 9708
1098 3099 4625 6108 7908 9724
1243 3172 4773 6404 8134 9777
1319 3230 4793 6419 8435 9780
1561 3347 4807 6472 8438 9875
1998 3387 4860 6678 8464
2021 3476 5019 6763 8501

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 218517
2nd Prize Rs.7000/- 75281
3rd Prize Rs.3500/-
29144 31208 31474 42843 53336
64277 64903 75723 86389 97351
4th Prize Rs.200/-
0599 1778 3753 5804 5813
6403 7200 8003 8029 8864
5th Prize Rs.100/-
0413 0537 0777 2040 7774
8577 8632 9005 9333 9821
6th Prize Rs.50/-
0156 1387 3280 4720 6671 8316
0192 1714 3305 4769 6701 8338
0252 1765 3308 4819 6763 8351
0300 1859 3498 5105 6892 8366
0647 2295 3667 5211 7227 8396
0762 2306 3697 5224 7273 8706
0833 2578 3732 5302 7507 8711
0897 2595 3825 5498 7609 9041
0949 2749 3845 5521 7656 9145
1113 2778 3875 5921 7838 9479
1125 2858 3983 5948 8078 9631
1173 2898 4086 6005 8152 9658
1190 3003 4311 6021 8181 9748
1222 3069 4315 6274 8209 9873
1269 3089 4410 6297 8218 9889
1317 3108 4580 6352 8224
1363 3149 4694 6569 8233

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 417115
2nd Prize Rs.7000/- 85147
3rd Prize Rs.3500/-
17728 28220 28545 39894 41334
52485 63489 74877 85942 96477
4th Prize Rs.200/-
0239 0845 1607 1700 2709
3272 5703 8651 8807 9985
5th Prize Rs.100/-
0494 1511 3053 4228 4736
5385 6881 7839 7988 8386
6th Prize Rs.50/-
0053 2249 3483 4846 6327 8604
0084 2334 3522 4935 6403 8669
0098 2379 3576 5058 6414 8881
0113 2386 3586 5094 6424 8977
0495 2475 3670 5107 6428 9151
0500 2682 3699 5299 6537 9175
0786 2703 3712 5314 6538 9211
1007 2711 3816 5416 6588 9218
1239 2795 3953 5504 6714 9239
1324 2797 3956 5621 6723 9471
1328 2812 4146 5645 7018 9589
1422 2840 4225 5935 7108 9715
1453 2875 4421 5944 7303 9790
1527 3036 4442 5989 7829 9795
1596 3095 4667 6011 8275 9888
1850 3106 4751 6256 8486
2158 3336 4771 6316 8566

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:18/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 262740
2nd Prize Rs.1000000/- 866979
3rd Prize Rs.7000/- 33107
4th Prize Rs.3500/-
00593 08381 09054 17458 19206
40742 52666 52826 71067 75372
5th Prize Rs.200/-
1232 1515 1682 1874 2400
3558 4455 4594 5036 5966
6th Prize Rs.100/-
2821 2998 3677 3861 3875
4476 6168 6562 7362 7642
7th Prize Rs.50/-
069 108 260 348 470
534 630 710 886 943
8st Prize Rs.100000/- 262740
9st Prize Rs. 50000/- 62740
10st Prize Rs. 30000/- 2740
11st Prize Rs. 1000/- 740
12st Prize Rs. 100/- 40
13st Prize Rs. 10/- 0

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 250651
2nd Prize Rs.1000000/- 443241
3rd Prize Rs.7000/- 01647
4th Prize Rs.3500/-
16040 17240 27068 34566 39038
47429 51468 60989 62716 81950
5th Prize Rs.200/-
0495 0685 0994 2218 3988
4045 4632 4954 5232 6733
6th Prize Rs.100/-
1181 3248 3960 4234 6146
6174 8684 8780 8839 9348
7th Prize Rs.50/-
037 182 219 302 443
563 658 769 865 987
8st Prize Rs.100000/- 250651
9st Prize Rs. 50000/- 50651
10st Prize Rs. 30000/- 0651
11st Prize Rs. 1000/- 651
12st Prize Rs. 100/- 51
13st Prize Rs. 10/- 1


# రుణ మాఫీ సొమ్ము మళ్లించొద్దు

>> చేస్తామని తెలిపారు. ఈ నెలలోనే రెండో దఫా 1.50 లక్షల రూపాయల వరకూ బకాయిలు ఉన్న రుణాలకు కూడా నిధులను విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. తదుపరి 2 లక్షల రూపాయల వరకూ రుణ మాఫీని పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇక 2 లక్షల రూపాయలకు పైబడి ఉన్న మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకుని ప్రభుత్వం మంజూరు చేసే నిధులను కలుపుకొని మొత్తంగా ఏ రైతుకు బకాయిలు ఉండకూడదన్నారు. దేశ చరిత్రలోనే రైతు రుణ మాఫీ చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి 31 వేల కోట్ల రూపాయల మేర రుణ మాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వ నిర్ణయం బ్యాకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహమని తెలిపారు. కాగా వ్యవసాయాభివృద్ధి కోసం భవిష్యత్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టబోతుందన్నారు. రాష్ట్ర జిఎస్‌డిపిలో 16.5 శాతం వ్యవసాయం నుండే వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో రుణ మాఫీ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వ రావు సూచించారు. బ్రాంచీల వద్ద తొక్కిసలాట జరగకుండా గ్రామాల వారీగా తేదీలు ప్రకటించి రుణ మాఫీని ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. గత ప్రభుత్వం రుణ మాఫీని నాలుగు సార్లు విడుదల చేస్తే అవి వడ్డీలకే సరిపోయాయన్నారు. ఒకేసారి రుణ మాఫీ కింద 20 వేల కోట్ల రూపాయలు విడు దల చేయాల్సి ఉండగా, కేవలం 10 నుండి 11 కోట్ల రూపాయలు మాత్రమే జమ చేశారని చెప్పారు.

# 23 నుంచి అసెంబ్లీ

>> కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన ఎన్డీయే సర్కార్ ఈనెల23న పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి పూర్తి స్థాయి పద్దును ప్రవేశపెట్టనుంది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు ఏ మేరకు ఉంటాయో చూసుకుని వాటి ఆధారంగా ఇక్కడ తెలంగాణ సర్కార్ పూర్తి స్థాయి పద్దుకు తుది మెరుగులు దిద్దనుంది. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన 2 రోజుల తర్వాత రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే స్పష్టం చేశారు. కాగా, ఈసారి సుమారు 10 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. బడ్జెట్‌తో పాటు ధరణి, రైతు భరోసా, స్థానిక సంస్థలో బీసీ రిజర్వేషన్లు, జాబ్ క్యాలెండర్, సంక్షేమ పథకాల్లో అక్రమంగా లబ్ది పొందిన వారి నుంచి రికవరీ, కొత్త ఆర్‌ఓఆర్ చట్టం, తెలంగాణ తల్లి విగ్రహం, ప్రభుత్వ చిహ్నం మార్పు, పలు బిల్లులు తదితర అంశాలపై చర్చించి తీర్మానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్దిరోజుల నుంచి డిప్యూటీ సిఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఏయే శాఖలకు కేటయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. అగస్టు 2వ వారంలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాపర్యటనకు వెళ్లనున్నారని సమాచారం. దీంతో ఆగస్టు మొదటి వారంలోనే అసెంబ్లీ సమావేశాలు ముగిసే అవకాశం ఉంది. ఇప్పుడు రైతు రుణమాఫీ రూ.30వేల కోట్లతో ఆగస్టు చివరినాటికి పూర్తి చేసేందుకు ప్రభుత్వం పూనుకుంది. ఈ క్రమంలో గురువారం రుణమాఫీ నిధులు మొదటి విడతగా రూ.7వేల కోట్లను రూ.1.50లక్షల కంటే తక్కువ మాఫీ ఉన్న రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు.

# పట్టాలు తప్పిన రైలు

>> 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం23 కోచ్‌లలో 21 కోచ్‌లు కోచ్‌లు పట్టాలనుంచి తప్పుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందని చెపుతున్నారు. వీటిలో ఐదు ఏసీ కోచ్‌లు ఒక జనరల్ కంపార్టుమెంట్, ప్యాంట్రీకార్‌కూడా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈప్రమాదం సంభవించింది. ప్రమాదానికి గలకారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో ఇదే రూటులో వెళుతున్న 11 రైళ్లను బదలాయించారు. రెండు రైళ్లను రద్దుచేసారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలలోని చండీగఢ్, డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గం. ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వేస్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనీసం 11 రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. మృతుల కుటుంబాలకు పదిలక్షల రూపాయలు, తీవ్రస్థాయి గాయాలయి నవారికి 2.5 లక్షలు, స్వల్పగాయాలపాలయినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి.



గురువారం భారీ వరదలకు వాయనాడ్‌లోని తలప్పుఝాలో నీట మునిగిన కాలనీలు

## కుక్కల బెడదను ప్రభుత్వం పట్టించుకోదా?

### ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై18:** చిన్నారులపై వీధికుక్కల దాడిపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. గురువారం పిటీషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో ఆనిమల్ వెల్ఫేర్ అసోసియేషనన సభ్యులు భేటీ అయ్యి పరిష్కారం చూపాలని హైకోర్టు సూచించింది. ఈ క్రమంలో తదుపరి విచారణను రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది. పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో ఏడాదిన్నర బాలుడు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కుక్కల దాడుల ఘటనపై వేసిన పిటీషన్లపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ క్రమంలో అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ జిహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.80 లక్షల వీధి కుక్కలు ఉన్నాయి. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని చెప్పింది. మరోవైపు రహదారులపై వ్యర్థాల వల్లే వాటి స్వైరవిహారం ఎక్కువైందని హైకోర్టు వ్యాఖ్యానించింది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించింది. కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఆరు స్టేట్ లెవల్ కమిటీలను వేశామని, హైదరాబాద్‌లో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నారన్నారు. ఒక్కో కేంద్రం వద్ద రోజుకు సుమారు 200 కుక్కలను స్టెరిలైజేషన్ జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు స్పందిస్తూ స్టెరిలైజేషన్ ద్వారా ఎలా దాడులను ఆపుతారని ప్రశ్నించింది.

# పెదవాగు ప్రాజెక్ట్‌కి పెనుముప్పు

>> పంపే ప్రయత్నం చేశారు. కావడిగుండ్ల, గుబ్బలమంగమ్మ పరిసర అటవీ ప్రాంతాలు దాని చుట్టుపక్కల కొండలే క్యాచ్‌మెంట్ ఏరియా కావడం అక్కడ అతిభారీ వర్షాలు కుమ్మరించేయడంతో ఈ పరిస్థితి ఎదురైంది. దీంతో రిజర్వాయర్ కెపాసిటీ 0.5టిఎంసి ఉండగా, అనూహ్యంగా ఇన్‌ఫ్లో చేరింది. డిస్చార్జ్ సామర్థ్యం 39వేల క్యూసెక్కులైతే, ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో 65వేలకు పైగా చేరుతున్నది. అంటే అదనంగా 25వేలు కావడంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. ఆనకట్ట ఈ చివరి నుంచీ ఆ చివరిదాకా ఓవర్‌ఫ్లో అవుతున్నది. ఏక్షణంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఇంజనీర్లందరూ అక్కడే మకాంవేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. నిజానికి క్రస్ట్ గేట్లు ఎత్తితేనే నీరంతా ఆంధ్రప్రదేశ్ మీదనే విరుచుకు పడుతుంది. అలా ంటిది ఇప్పుడు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఆరాష్ట్రంలోని తక్షణం వసంతవాడ, అర్వపల్లి, గుండుగూడెం, లచ్చిగూడెం, కొత్తగుండుగూడెం గ్రామాలు మిగలవు. ఇవన్నీ 2014 కి ముందు ఖమ్మం జిల్లాలోనివి. విభజన తరువాత ప్రస్తుతం ఏలూరు జిల్లాకు వెళ్ళాయి. ఈ నేపథ్యంలో ఎపి సర్కార్ రక్షణ చర్యలు చేపట్టింది. తెలంగాణా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఆంధ్రా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు. గురువారం రాత్రి 8గంటల వరకూ ఉన్న పరిస్థితి ఇది. ఇదే సమయానికి ప్రభాతవార్త ఒక ఇరిగేషన్ ఇంజనీర్‌తో మాట్లాడటం జరిగింది.

## వారం - వర్జ్యం

తేది : 19-07-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి రా.7.42
మూల రా.2.54
వర్జ్యం రా.11.14-12.48, 2) రా.1.21-2.55
దు.ఊ.8.27-9.19, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.9.15-10.05,
సా.6.00-6.45
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. ఇంటాబయటా ఎదురైన చికాకులు తొలుగుతాయి.

**వృషభం :** మానసిక ప్రశాంతత పొందుతారు. పనులలో విజయం సాధిస్తారు.

**మిథునం:** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**తుల :** రుణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆత్మీయులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది.

**మకరం:** నూతన పరిచయాలు కలుగుతాయి. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**మీనం :** పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రేపు ఢిల్లీకి సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై18:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 20న ఢిల్లీకి వెళ్లనున్నారు. వరంగల్ కృతజ్ఞత సభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకున్నందున సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుదామని ముఖ్యమంత్రి రైతు వేదికల్లో ఉన్న రైతులను అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లతో ఆమోదం తెలపడంతో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలకు కృతజ్ఞత తీర్మానాన్ని ఆమోదించారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి రాహుల్‌గాంధీని వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిసామని సిఎం రేవంత్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష రుణమాఫీలో ఆందోల్‌దే అగ్రభాగం

### 2,3 స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి నియోజకవర్గాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ , జులై18:** రూ.లక్ష రుణమాఫీలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఆందోల్ నియోజకవర్గం నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో హుస్నాబాద్, కల్వకుర్తి రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. రూ.రెండు లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతలో రూ.లక్ష వరకు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం గురువారం మాఫీ చేసింది. రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల పరిధిలోని(9 నగర నియోజకవర్గాల్లో రైతు రుణాలు లేవు) 10లక్షల 84వేల 050 రైతు కుటుంబాలకు చెందిన 11లక్షల 50వేల 193 మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. దీంతో ఆ కుటుంబాలన్నీ రుణవిముక్తం అయ్యాయి. రుణమాఫీ జరిగిన 110 నియోజకవర్గాల్లో అత్యధికంగా ఆందోల్ నియోజకవర్గంలో 19,186 రైతు కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు చెందిన రూ.107.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గంలో 18,101 రైతు కుటుంబాలకు చెందిన 18,907 మంది రైతులకు చెందిన రూ.106,74 కోట్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 17,270 రైతు కుటుంబాలకు చెందిన 18,196 మంది రైతులకు చెందిన రూ.103,02 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి.

# అమెజాన్ అడవుల్లో అరుదైన తెగ సంచారం!

## మాష్కోపైరో తెగ ప్రజలు సముద్ర తీరంలో కదలికలు



లీమా (పెరూ), జులై 18: అమెజాన్ అడవుల్లో సంచరిస్తున్న అరుదైన తెగ ప్రస్తుతం వెలుగులోకి వచ్చింది. ఈ తెగను మాష్కో పైరోగా గుర్తించారు. సర్వేవల్ ఇంటర్నేషనల్ అనే స్వదేశీ హక్కుల అడ్వకసీ గ్రూప్ ఈఫోటోలను విడుదలచేసింది. పెరూవియన్ అమెజాన్ అడవుల్లో ఈ తెగ సంచరిస్తున్నట్లు గుర్తించారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేని అతిపెద్ద స్వదేశీ సమూహాం ఇదేనని తెలుస్తోంది. ఆహారం కోసం అన్వే షిస్తూ లాస్‌పీడ్రాస్ నది తీరానికి వచ్చిన ఈ గుంపును సంస్థ ఫొటోలు, విడియోలు తీసి విడుదలచేసింది. బాహ్య ప్రపంచంతో ఎలాంటి సంబంధంలేకుండా నివసించే గిరిజన తెగల్లో ఇదే అతిపెద్ద తెగ అని చెపుతున్నారు. పెరూ సమీపంలోని లాస్ పీడ్రాస్ నదికి సమీపంలో వీరు సంచరిస్తున్నట్లు తేలింది. ఆప్రాంతాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలం అవడమే కాకఉండా లాగింగ్ కంపెనీలకు ఈప్రాంతాన్ని విక్రయించిందని ఆయన ఆరోపించారు. మారుమూల గ్రామాలయిన మోంటే సాల్వడో, పూఎర్టో న్యూవో సమీపంలో ఈ తెగ ఆహారంకోసం అన్వేషిస్తూ ఇలా కెమేరా కంటికి చిక్కింది. ఈ తెగ బయటకు రావడంతో స్థానికులకు వారికి మధ్య పోరాటాలు జరిగే అవకాశం లేకపోలేదని పెరూ దేశంలోని స్థానిక సంస్థ పెనామడ్ అధ్యక్షుడు ఆఫ్రెడో వర్గాస్ పియో అన్నారు. మాద్రే డి డియోస్ రీజియన్‌లోని నదీతీరానికి ఈ గుంపు వచ్చింది. ఆగ్నేయ పెరూలో బ్రెజిల్‌కు సరిహద్దుల్లోని అడవుల్లో ఈ తెగను గుర్తించినట్లు సర్వైవల్ ఇంటర్నేషనల్‌ప్రకటించింది. కనీసం 50 మందికంటే ఎక్కువమంది మాషో పిరో తెగ ప్రజలు కనిపించారని యైనీ గ్రామం సమీపంలో నదీతీరంలో ఆహారంకోసం వచ్చినట్లు సంస్థ ఎవల్లడించింది. మరో 17మంది ఫ్యూర్టో న్యూవో సమీపంలో కనిపించినట్లు హక్కుల సంస్థ అధ్యక్షుడు తెలిపారు. అయితే ఈ అడవుల్లో సుమారు 53 వేల హెక్టార్లలో కలప రవాణాకోసం కాంట్రాక్టర్లు లీజులు పొందారు. ఇందుకోసం ఒక సంస్థ అయితే సుమారు 120 కిమీ మేర రోడ్డును కూడా నిర్మించింది. భారీ కలప ట్రక్కులు ఈ రోడ్డుపైనే వెళుతుంటాయి. పెరూ ప్రభుత్వం మాత్రం గతనెల 28వ తేదీ స్థానికులు మాష్కోపైరో తెగ ప్రజలు బయటికి వచ్చారని తెలిపిందని, లాస్ పీడ్రాస్ నదీతీరంలో వారు సంచరిం చినట్లు తేలిందని ప్రభుత్వంప్రకటించింది. అలాగే బ్రెజిల్ సరిహద్దు తీరంలోకూడా కేథలిక్ బిషప్‌ల స్వదేశీ మిషనరీ మండలి తాము కూడా వీరిని గుర్తించినట్లు ప్రకటించింది.

## రైతులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు

### ఏదో బ్యాంక్ పేరిట వాట్సాప్‌కు ఎపికే ఫైళ్లు

### దాన్ని ఓపెన్ చేస్తే ఫోన్ వాళ్ల కంట్రోల్లోకి వెళ్లే అవకాశం

### అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచన

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18: సైబర్ నేరగాళ్లు రైతులను కూడా వదలడం లేదు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంక్ పేరిట మోసానికి పాల్పడుతున్నారు. ఏదో ఒక బ్యాంక్ పిక్చర్‌ను వాట్సాప్ ప్రొఫైల్ పిక్‌గా పెట్టి ఏపికే ఫైల్స్ పంపుతున్నారు. అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచిస్తోంది. సైబర్ నేరగాళ్లు పంపించే లింకు యాక్సెస్ట్ చేస్తే.. ఫోన్ వాళ్ల కంట్రోల్లోకి వెళ్లే అవకాశం ఉందని తెలిపింది. ఫోన్ పే, గూగుల్‌పే, యూపే వాడకంలో జాగ్రత్తలు పాటించాలని వెల్లడించింది. అలాంటి లింక్ వస్తే ఓపెన్ చేయొద్దని చెప్పింది. ఎవరైనా అలా డబ్బులు పోగొట్టుకుంటే 1930 ఫోన్ చేయాలని సూచించింది. కాగా, శుక్రవారం తెలంగాణ సర్కార్ రూ.లక్షలోపు రైతు రుణాలు మాఫీ చేయడం ప్రారంభించింది. రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవడం ప్రారంభమయ్యాయి. 11.50లక్షల మంది రైతుల రుణమాఫీ సాయాన్ని పొందుతారు. ఇప్పటికే బ్యాంకులకు ఆర్థిక శాఖ నిధులు జమ చేసింది. ఆగస్టు 15 పూర్తయ్యేలోపు 3 దశల్లో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ జరగనుంది. ఈ నెలాఖరులోపు రూ.1.50లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ కానున్నాయి. కుటుంబాన్ని నిర్ధారించేందుకు ప్రామాణికంగా రేషన్‌కార్డును చూడనున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సైబర్ సెక్యూరిటీత బ్యూరో ఈ మేరకు సూచనలు చేసింది.

## కవిత వైద్య పరీక్షలకు కోర్టు అనుమతి

### జ్యుడీషియల్ కస్టడీ

### 22 వరకు పొడిగింపు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలులో ఉన్నారు. రెండు రోజుల క్రితం ఆమె అనార్యోగానికి గురికావడంతో హుటాహుటిన దీన్‌దయాళ్ ఆసుపత్రికి తరలించారు. సాయంత్రానికి జ్వరం తగ్గడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ క్రమంలో కవిత తరఫున న్యాయవాదులు కోర్టును ఆశ్రయించడంతో ఎమ్మెల్సీ కవితకు వైద్య పరీక్షల కోసం కోర్టు అనుమతించింది. ఢిల్లీ ఎయిమ్స్‌లో కవితకు వైద్య పరీక్షలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే, వైద్య పరీక్షల అనంతరం ఆమె అరోగ్యానికి సంబంధించిన నివేదికలను కోర్టుకు అందించాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో పాటుగా కవిత జ్యుడీషియల్ కస్టడీ ఈనెల 22 వరకు పొడిగిస్తున్నట్లు తీర్పు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ సిబిఐ కేసులో జ్యుడీషియల్ కట్టడీపై గురువారం కోర్టులో విచారణ జరిగింది. లిక్కర్ కేసులో విచారణ కోసం కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు హాజరుపరిచారు. ఈ సందర్భంగా తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, పరీక్షా ఫలితాల్లో(ల్యాబ్ టెస్టులు) వ్యత్యాసాలను కవిత న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కవితకు వైద్య పరీక్షలకు కోర్టు అనుమతించింది. ఎయిమ్స్‌లో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. వైద్య పరీక్షల అనంతరం రిపోర్టును కోర్టుకు అందించాలని ఆదేశాలు జారీ చేసింది.

## రెండోసారి తెరచుకున్న శ్రీక్షేత్ర రత్నభాండాగార్

పూరి, జులై 18: ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్నభాండాగారాన్ని గురువారంమరోసారి తెరిచారు. రహస్య గదిలోని విలువైన వస్తువుల్ని తాత్కాలికంగా ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించనున్నారు. ఆ గదిని తెరుస్తున్న కారణంగా భక్తులప్రవేశాన్ని నిలిపివేసారు. 46 ఏళ్ల తర్వాత ఆభరణాల లెక్కింపునకు శ్రీకారం చుట్టడంతో గత ఆదివారం తర్వాత మరోసారి గురువారం రత్నబాండాగార్ తెరు చుకుంది. గడచిన ఆదివారమే మూడో రహస్యగదిని తెరిచారు. తొలుత ఆ గది తలుపులు అక్కడున్న మూడు తాళం చెవుల తోనూ తెరుచుకోలేదు. దీనితోమేజిస్ట్రేట్ సమక్షంలో తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లారు.



హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథ్‌రథ్ అధ్యక్షతన శ్రీక్షేత్ర పాలనాధికారి అరవింద పాడి, పూరి కలెక్టర్ సిద్దార్థ్ శంకర్‌స్వెయిన్ మరో ఎనిమిది మంది ఉన్నతాధికారులు భాండాగార్ లోపలికి వెళ్లారు. సూర్యాస్తమయం సమీపిస్తుండటంతో ఆభరణాల తరలింపు సాధ్యం కాదని మళ్లీ గదులకు సీల్‌వేసారు. మూడో రహస్య గదిని చివరిసారిగా 1978లో తెరిచారు. భాండాగార్‌లోని తొలి రెండు గదుల్లోని విలువైన వస్తువులను స్వామి గర్భగుడికి సమీపంలో ఉన్న చంగడాగోపురంలో భద్రపరిచారు.

భాండాగారం నుంచి విలువైన వస్తువుల్ని తరలించేనిమిత్తం ఏర్పాటయిన రథ్ కమిటీ ప్రతినిధులు ముందుగా జగన్నాథ దర్శనంచేసుకున్నారు. గుడిలోకి వెళ్లేముందు కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ఖజానా లోపలి గదిలో భద్రపరిచిన విలువైన వస్తువుల తరలింపుసజావుగా పూర్తిచేసేందుకు భగవంతుడి ఆశీస్సులు కోరామన్నారు. వాటి తరలింపు ఈరోజు పూర్తికాకపోతే నిబంధనల ప్రకారం ఆప్రక్రియను కొనసాగిస్తామని పూరీ కలెక్టర్ తెలిపారు.

ఆలయం చుట్టూ సీసీటివి కెమేరాలు భద్రతా సిబ్బందిని మొహరించారు. అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను కూడా అక్కడే సిద్ధం చేసారు.

## యూట్యూబ్ చానళ్లపై వేటు

### డిజిపిని కలిసిన 'మా' అసోసియేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త: ఇతరుల మనసు నొప్పించని ఏ పనైనా మంచిదేనని, అవతలి వాళ్ళు బాధపడే చిన్న చిరునవ్వు కూడా తప్పుడుదేనని నటుడు రాజీవ్ కనకాల అన్నారు. యూట్యూబ్‌లో పరిధులు దాటిన ట్రోలర్లను టార్గెట్ చేస్తూ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) పలు చానళ్ళపై తొలగింపు వేటు వేస్తున్న క్రమంలో 'మా' ప్రతినిధులతో కలిసి గురువారం ఆయన తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్‌ను కలిశారు. సినిమా పరిశ్రమకు చెందిన వారిపైన హద్దులు దాటి యూట్యూబ్‌లో డార్క్ కామెడీ చేస్తున్న వాళ్ళపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి చానళ్ళను అధికారికంగా తొలగించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో ట్రోలర్లపై డీజీపీకి అధికారికంగా ఫిర్యాదు చేశారు. 'మా' ప్రతినిధులైన శివబాలాజీ, నటుడు శివకృష్ణ తదితరులతో కలిసి నటీనటులపై చేసే దుష్ప్రచారాలను అరికట్టే చర్యలపై డీజీపీతో చర్చించారు. నటీనటులపై వ్యక్తిగత దుష్ప్రచారం చేస్తున్న 200 యూట్యూబ్ చానళ్ళపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఇప్పటికే 25 యూట్యూబ్ చానళ్ళపై 75 స్ట్రైక్‌లు వేసి డిలీట్ చేయించినట్లు వెల్లడించారు. హద్దు దాటిన ట్రోల్ వీడియోలు తొలగించకపోతే మిగతా చానళ్ళను కూడా తొలగిస్తామని హెచ్చరిస్తూ వాటి నిర్వాహకులకు మెయిల్‌లో లేఖలు పంపారు. 'మా' సభ్యుల ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన డీజీపీ, హద్దు దాటి చేసే ట్రోల్స్‌కు సంబంధించి సైబర్ క్రైమ్‌లో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంపై పోలీసుల సమన్వయం కోసం మా అసోసియేషన్ అధికారులు కూడా ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.

## మాకు రాజకీయాలు అవసరం లేదు

### రైతు సంక్షేమమే ముఖ్యం

### రుణమాఫీ హామీని మా ప్రభుత్వం నిలబెట్టుకుంది

### మీడియా సమావేశంలో ఎంపిలు రేణుకాచౌదరి, రఘురాంరెడ్డి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: మాకు రాజకీయాలు చేయనవసరం లేదని ప్రజా సంక్షేమమే ప్రధాన అజెండగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఖమ్మం వచ్చిన రేణుకాచౌదరి ఆ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన స్వాగతం పలికారు. తర్వాత పార్టీ ఆఫీస్‌లో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి రేణుకాచౌదరి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేస్తే, రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు కాషాయ వస్త్రాలు పంపిస్తామని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 5నెలల్లోనే రుణమాఫీ కింద మొదటి విడతగా 6800కోట్లను రైతుల ఖాతాలో జమచేయనుందన్నారు. విడతల వారీగా ఆగస్టులోగా 2లక్షల రుణమాఫీ రైతుల ఖాతాలో ప్రభుత్వ జమ చేస్తోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి సంక్షేమ పథకాన్ని అమలుచేస్తూ వస్తున్నట్లు చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. పార్టీ ఫిరాయింపులు నేర్పిందే బీఆర్ఎస్ పార్టీ అని ఎంపీలు గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. పట్టా ఉన్నా లేకున్నా ప్రతి రైతుకు రుణమాఫీ అందుతోందని తెలిపారు. పట్టాలేని ప్రతి రైతుకు టైటిల్ అస్టాబ్లిస్ చేసి వారికి కూడా సీఎం రుణమాఫీ అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని లైబ్రరీ ఇటీవల శిధిలావస్థకు చేరి కూలిన బిల్డింగ్ స్థలంలోశాశ్వత భవనం నిర్మించేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు. లైబ్రరీలో సుమారు 4వందల మంది నిరుద్యోగ అభ్యర్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. ఎంపీల కింద వచ్చే ఎంపీ నిధులను జిల్లా అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలు మాట్లాడారు. రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చుతూ సంబరాలు జరిపారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

## కౌలు రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలి

### రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్

హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త: రాష్ట్రంలోని కౌలు రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని అందుకు రైతులకు అందిస్తున్నలుగా వారికి కూడా రుణమాఫీ, రైతుబీమా, నష్టపరిహారం వంటివి కౌలు రైతులకు కూడా అందించాలని రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు పరిచి రైతులను, కౌలురైతులను ఆదుకుని తద్వార వ్యవసాయ రంగాన్ని బతికించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు సమస్యలు ఏదైనా ఉంటే ఆత్మహత్యలు పరిష్కారం కాదని పోరాడి సాధించుకోవాలన్నారు. జివల్ నర్సింహారావు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఇచ్చే నష్టపరిహారాన్ని 10లక్షల వరకు పెంచుతూ కౌలు రైతులకు కూడా వర్తించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఆత్మహత్య చేసుకున్న కొంతమంది రైతు కుటంబాలకు 10వేల చొప్పున చెక్కులు అందించారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాండురంగాచారి, సోమిడి శ్రీనివాస్, పృథ్వీరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నటుడు ఆర్.నారాయణమూర్తికి మెరుగైన చికిత్స అందించాలి

### మంత్రి దామోదర రాజనర్సింహ

### పరామర్శించిన విహెచ్

హైదరాబాద్ (పంజగుట్ట), జులై 18, ప్రభాతవార్త: ప్రముఖ నటుడు ఆర్. నారాయణమూర్తి ఆరోగ్య పరిస్థితిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో చర్చించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని ఆయన మంత్రికి వివరించారు. అన్నిరకాల వైద్యపరీక్షలు చేస్తున్నామని అవసరమైన అన్ని చికిత్సలు చేయడానికి వైద్యుల బృందం సిద్ధంగా ఉందని వివరించారు. మంత్రి రాజనర్సింహ అనుభవజ్ఞులైన డాక్టర్లచే నారాయణమూర్తికి వైద్యం అందించాలని కోరారు. కాగా నిమ్స్ ఆసుపత్రిలో రంగారెడ్డి బ్లాక్‌లో చికిత్స పొందుతున్న నారాయణమూర్తిని గురువారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, ఎపి వైసీపీ నేత జూపూడి ప్రభాకర్‌రావు, సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్, సినీ గాయకులు అర్జున్, నిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ సత్యనారాయణ తదితరులు పరామర్శించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన డిఎస్సీ పరీక్షలు

### జనరల్ అవేర్‌నెస్‌పై ఎక్కువ ప్రశ్నలు

### సిబిఆర్‌టి విధానంలో పరీక్షల నిర్వహణ

### 14 జిల్లాల్లో 56 పరీక్షాకేంద్రాల ఏర్పాటు

హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సీ–2024 పరీక్షలు గురువారం నుంచి ప్రారంభ మయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రం లోని 33 జిల్లాల్లోని 14 జిల్లా కేంద్రాల్లో.. 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పరీక్షలకి రాష్ట్ర వ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. గురువారం స్కూల్ అసిస్టెంట్.. ఫిజికల్ సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పరీక్షలు జరిగాయి.

వాటిలో కరెంట్ అఫైర్స్‌లో సెంట్రల్ స్కీమ్ నుంచి ప్రశ్నలు రాగా.. తెలంగాణ స్కీమ్స్ నుంచి రాలేదని అభ్యర్థులు తెలిపారు. ఫ్యూచర్ ఈవెంట్స్, స్పోర్ట్స్ గురించి అడిగారని.. కరెంట్ అఫైర్స్ కంటే జనరల్ అవేర్‌నెస్‌పై ప్రశ్నల సరళి ఉందని అభ్యర్థులు తెలిపారు. ఎన్‌సీఎఫ్, ఎన్‌ఈపీ 2020, ఎన్‌ఈపీ 1986 నుంచి ప్రశ్నలు వచ్చినట్టు అభ్యర్థులు





చెబుతున్నారు. ఎక్కువగా 8, 9, 10వ తరగతి స్టాండర్డ్స్‌లో ప్రశ్నల సరళి ఉందనీ అభ్యర్థులు తెలిపారు. కొన్ని ప్రశ్నల సరళి ఇంటర్ రేంజ్‌లో కూడా ఉన్నట్టు అభ్యర్థులు తెలిపారు. పరీక్షలను ప్రతి రోజు రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ప్రతి సెషన్‌లో 13వేల మంది పరీక్షలను నిర్వహించనున్నారు. ఒక రోజు రెండు సెషన్‌లలో మొత్తం 26వేల మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. డీఎస్‌సీ–2024 పరీక్షలను ఆగస్టు 5 వరకు నిర్వహించనున్నారు. మొదటిసారిగా డీఎస్‌సీ పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహిస్తున్నారు. గురువారం మొదటి షిఫ్ట్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష నిర్వహించారు. నేటి నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు జరుగుతాయి. 24న స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్, 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ, మరాఠీ పరీక్షలు, ఈ నెల 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

### ఇద్దరు జవాన్‌లు మృతి.. మరో నలుగురికి గాయాలు

### బీజాపూర్ జిల్లా తెర్రం పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన





చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. భద్రతా బలగాలనే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఇద్దరు జవాన్లు మృతి చెందగా .. మరో నలుగురు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘ టనకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బీజాపూర్ జిల్లా తెర్రం పోలీసు స్టేషన్ పరిధిలో మందమర్క అట వీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ కోబ్రా సీఏఎఫ్ డీఆర్జీ బలగాలు కూంబింగ్ నిర్వహించి తిరుగు ప్రయాణం అయిన భద్రతా బలగాల రాకను ముందుగానే గమనించిన మావోలు వారు వచ్చేదారిలో శక్తివంతమైన ఐఈడీ బాంబును అమర్చి పేల్చారు.

ఈ ఘటనలో ఎస్టీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ భరత్‌లాల్‌సాహూ, కానిస్టేబుల్ సితేర్‌సింగ్ అక్కడిక్కడే మృతిచెందగా .. పురుషోత్తం, నాగ్‌కోమల్‌యాదవ్, సియారామ్, సోరి సంజయ్‌కుమార్ అనే జవాన్లు గాయపడ్డారు. గాయపడిన వారిని భద్రతా బలగాలు హుటాహుటిన బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించారు. వీరి ఆరోగ్య పరిస్థితిపై కొంత ఆందోళన చెందిన పోలీసు ఉన్నతాదికారులు మరింత మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలించారు.

## 103.28 టిఎంసిల నీటిమట్టానికి చేరిన ఆల్మట్టి

### ఉజని డ్యామ్ నిండకపోవడంతో కృష్ణాలో పెరగని వరద

### జూరాలలో 6.99 టిఎంసిల నీటినిల్వ

హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త : లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్‌లో నీటిమట్టం క్రమంగా పెరుగుతోన్నది. గురువారం ఉదయం ఆరుగంటలకు ఆలమట్టిలో 103.28 టిఎంసిల నీటిమట్టంకు చేరుకొంది. నైరుతి రుతుపవనాలు వర్షించడం ఆరంభించిన 53రోజుల్లో కృష్ణానది పరివాహాక ప్రాంతం నుంచి ఆలమట్టి డ్యామ్‌కు 93.82 సంచిత(క్యుములేటివ్) వరద నీరు వచ్చి చేరింది. ఇంకా 26.44టిఎంసిల నీరు ఆలమట్టి ఆనకట్టలోకి వస్తే గరిష్ఠనీటి మట్టం నిల్వకు చేరుకొంటుంది. గత ఏడాది జూన్ 18న ఆలమట్టిలో27.59 టిఎంసిల నీరు మాత్రమే ఉండేది. ఆలమట్టిలోకి సగటున 72286 క్యూసెకుల ఇన్‌ఫ్లో రిజర్వాయరుకు వచ్చింది. అయితే స్పిల్‌వే ద్వారా 25వేలు, పవర్ హౌజ్‌ద్వారా 40వేల క్యూసెక్కులు బయటికి వదిలిపెడుతున్నారు. గురువారం సాయంత్రం ఇన్‌ఫ్లో తగ్గింది ప్రస్తుతం 48667 క్యూసెక్కులు వరద రిజర్వాయర్‌లోకి వస్తుంటే 65వేల క్యూసెక్‌లు కిందికి వదిలారు. దీనితో సాయంత్రంకు ఆలమట్టి నీటి మట్టం 98.729 టిఎంసిలకు పడిపోయింది. నారాయణపూర్ రిజర్వాయ్‌లో 35.57టిఎంసిల నీరు ఉంది. గరిష్ఠనీటి మట్టం 37.64టిఎంసిలు కాగా ఈ జలాశయంకు 68797 క్యూసెకుల ఇన్‌ఫ్లో, అదే విధంగా స్పిల్‌వే ద్వారా 41212 క్యూసెకులు, పవర్‌హౌజ్ ద్వారా 4375 క్యూసెకులు నీటిని, కాలువల ద్వారా 608 క్యూసెకులు మొత్తంగా 46195 క్యూసెకులు బయటకు వదిలిపెడుతున్నారు.

ఈసారి ఆలమట్టిలో నారాయణపూర్‌లో నీటి మట్టం జూలై నెలలోనే పెరుగుతున్నా కృష్ణా ఉపనది భీమాలో వరద తక్కువగా ఉండటంతో తెలుగు నేలపై కృష్ణవేణి పరుగులు పెట్టడంలేదు. భీమాశంకర్‌లో పుట్టిన బీమానది 725 కి.మి పొడువున ప్రవహించి రాయచూర్‌లో కృష్ణానదిలో కలుస్తుంది. అందువల్ల జూరాలకు ఈ వర్షాకాలం ఆరంభం నుంచి 8.88టిఎంసిల వరద నీరు మాత్రమే వచ్చింది. జూరాల గరిష్టనీటి మట్టం 9.66 టిఎంసిలకు గాను, ప్రస్తుతం జూరాలలో 5.76 టిఎంసిలు నిల్వఉంది. ఉజని డ్యామ్ వరకు 22 ఆనకట్టలు ఉండటంతో చివరగా ఉన్న ఉజని డ్యామ్‌కు నైరుతి రుతుపవనాలు వర్షించిననాటి నుంచి ఉజనీ డ్యాం జలాశయంకు భీమా నదిపరివాహక నుంచి 17.32 టిఎంసిలు సంచిత వరద నీటి ప్రవాహం వచ్చింది. ప్రస్తుతం ఉజని డ్యామ్‌లో49.81టిఎంసిలు నీటినిల్వఉంది. ఉజని డ్యాం గరిష్ఠనీటి నిల్వసామర్థ్యం 117.24 టిఎంసిలు, ఇంకా 67.43 టిఎంసినీరు వచ్చిచేరితే అది పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. ప్రస్తుతం భీమా నది నుంచి ఉజని డ్యామ్‌కు 11072 క్యూసెకుల నీటిప్రవాహం వస్తుంది. ఉజని నుంచి కేవలం 217 క్యూసెకులు మాత్రమే బయటకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర జలాశయం 105.79 టిఎంసిల గరిష్ట నీటి మట్టం కాగా ఇది కూడా 50.82టిఎంసిలు మాత్రమే నిండింది. తుంగభద్రలోకి 112221 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఈఏడాది నైరుతికాలం ఆరంభమైన నాటి నుంచి 46.04 టిఎంసిలు తుంగభద్రకు వరదతో వచ్చిచేరింది. శ్రీశైలం రిజర్వాయర్‌కు నైరుతి ఆరంభంనుంచి కేవలం 8.51టిఎంసిల నీరు మాత్రమే వచ్చింది. శ్రీశైలం జలాశయంలో గరిష్ఠ నీటి మట్టం 215.81 టింఎంసిలు నిల్వసామర్థ్యం కాగా ప్రస్తుతం32.47టిఎంసిలు నీటి నిల్వఉంది. నాగార్జునసాగర్‌లోకి గత యాభై రోజులుగా ఎగువనుంచి 3.96 టిఎంసిలు నీటి ప్రవాహం వచ్చింది. ఎన్ఎస్‌పి గరిష్ఠనీటి మట్టం 312.02కాగా అందులో డెడ్‌స్టోరేజి లెవల్‌లో 123.34టిఎంసిలు మాత్రమే ఉంది. పులిచింతలలో 073టింఎంసిలు, కృష్ణాడెల్టాలో 3.03టిఎంసిలు డెడ్‌స్టోరేజిలో నీటి నిల్వలు ఉన్నాయి. పోయినా ఏడాది గోదావరి నదిలో జలకళ ఉంటే ఈ యేడాది గోదావరి బేసిన్ మొత్తానికి వట్టిపోయింది. గైక్వార్డ్, సింగూర్, నిజామ్‌సాగర్, శ్రీరాంసాగర్, మిడ్‌మానేరు, లోయర్‌మానేరు, కడెం, శ్రీపాద ఎల్లంపల్లి, గోదవరిడెల్టా, మొత్తం డెడ్‌స్టోరేజిలో ఉన్నాయి. గైక్వార్డ్ ప్రాజెక్టులో 102.3గరిష్ఠనీటి మట్టానికి గాను 29.27టిఎంసిలు నీరు ఉంది. సింగూరులో గరిష్ట నీటిమట్టం 29.91టిఎంసిలకు గాను 13.57టిఎంసిల నీరు ఉంది. అదేవిధంగా నిజామ్‌సాగర్‌లో 3.10టిఎంసిలు, శ్రీరాంసాగర్‌లో 14.36టిఎంసిలు, మిడ్‌మానేరులో5.55 లోయర్ మానేరులో 5.55కడెంలో 4.58టిఎంసిలు, శ్రీపాద యెల్లంపల్లిలో 5.14 గోదావరి డెల్టాలో 2.93 టిఎంసిలు, నీరు ఉంది.

పని చేయడం అలవాటైతే ఆ తరువాత అది లేకుండా ఉండడం కష్టమవుతుంది. ఈ ప్రపంచంలో ప్రతి విషయం పనిమీదే ఆధారపడి ఉంటుంది.

-థామస్ పుల్లర్

# భయపెడుతున్న వీధికుక్కలు!

వీధి కుక్కలు ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఎప్పుడు,ఎక్కడ,ఎవరిమీద దాడి చేస్తాయోఊహించని పరిస్థితులు నెలకొన్నాయి. గత నాలుగైదు నెలలుగా దేశవ్యాప్తంగానూ, ప్రధానంగా తెలంగాణలో ఈ కుక్కలదాడులు పెరిగిపోతున్నా నియంత్రించాల్సిన అధికారగణం సమీక్షలు,సమావేశాలతో కాలం గడుపుతూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. చివరకు ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకున్నా పరిస్థితి మెరుగుపడడం లేదు. గత ఏడునెలల్లో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పదిహేను మందికిపైగా కుక్కల దాడుల్లో మరణించారు.ఇది యేడాది యేడాదికి కుక్కకాటు కేసులు పెరిగిపోతున్నాయి. 2022లో 19వేలకుపైగా కేసులు నమోదుకాగా 2023లో 26వేలకుపైగా చేరుకున్నట్లు ఈ యేడాది జరుగుతున్న సంఘటనలు పరిస్థితులను పరిశీలిస్తే అది ముప్ఫైవేలకు దాటినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. తాజాగా హైదరాబాద్ శివారులోని జవహర్‌నగర్‌లో వీధికుక్కలు ఒకబాలుడిపై దాడిచేసి చంపిన సంఘటనపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు.ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం అధికారులను ఆదేశించారు. మరోపక్క బుధవారమే హుజురాబాద్ పట్టణంలో సాయంత్రం నుంచి రాత్రివరకు వీధికుక్కలు చేసిన దాడిలో దాదాపు ఇరవైఐదు మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కుక్కకాట్లు పెరిగిపోతున్నాయి. శ్రీకాకుళం జిల్లా జి.సింగడాం మండలంలో మంచంపై నిద్రిస్తున్న ఒకటిన్నర సంవత్సర పసిపాపను గొంతుపట్టుకొని ఈడ్చికెళ్లి హతమార్చాయి. అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న ఒక గ్రామంలో పట్టపగలు అందరు చూస్తుండగానే కుక్కలు నాలుగేళ్ల బాలుడిని పొట్టన పెట్టుకున్నాయి. రెక్కాడితేకానీ డొక్కాడని దంపతులు ఇద్దరు కూలిపనికోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. ఎవరూ అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరాఅడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. ప్రాణాలు పోయాయి. చిత్తూరు జిల్లాలో ఓ పిచ్చికుక్క స్వైరవిహారం దాటికి ఒకే రోజు నలభైమందికిపైగా క్షతగాత్రులయ్యారు. దేశవ్యాప్తంగా 2023లో ఇరవైయేడు లక్షల కుక్కకాట్లు నమోదైనట్లు కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నివేదిక వెల్లడించింది. గతయేడాది తెలంగాణలో లక్ష, ఆంధ్రప్రదేశ్‌లో లక్షాఎనభై తొమ్మిదివేలు కుక్కకాట్లు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్‌లో ఈయేడాది తొలి మూడున్నర నెలల్లోనే తొమ్మిదివేల మందికిపైగా శునకాల పంటిగాట్లకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా కుక్కకాటు వల్ల సంక్రమించే రేబీస్‌వ్యాధి వల్ల యేటా దాదాపు యాభై తొమ్మిదివేల మంది ప్రాణాలు కోల్పోతుండగా అందులో ముప్ఫైఆరు శాతంపైగా భారతీయులే ఉన్నారు. కుక్క కాటుకు గురైన సందర్భంలో సరైన వైద్యం అందక మరికొన్ని ప్రాంతాల్లో యాంటిరేబీస్ టీకాలు లేక నాటువైద్యాన్ని ఆశ్రయించి ఎందరో అభాగ్యులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. భారతదేశం నుంచి ఈ రేబీస్ వ్యాధిని 2030నాటికి పూర్తిగా నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగానిర్ణయించింది. కానీ ఆమేరకు నిధులు కేటాయించకపోవడం చర్యలు చేపట్టకపోవడంతో లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు కన్పించడంలేదు. మరొకపక్క కుక్కలకు శస్త్రచికిత్స ద్వారాపెంపుదలను నియంత్రించాలని లక్ష్యంగా కొంత మేరకు చర్యలు చేపడుతున్నా చాలావరకు రికార్డులకే పరిమితమవుతున్నాయన్న విమర్శలను కొట్టివేయలేం. జనంపై పడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలనుపట్టి దూరంగా వదిలివచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. రేబీస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒకమిథ్యగా మారిపోతున్నది.కోట్లాది రూపాయలు వ్యయంచేసికొన్నట్లు చెప్తున్నా మందులు మాత్రం అందుబాటులో లేవు.అలాగే కుక్కల సంఖ్యపెరిగిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు కూడా నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. టీకాల ధరల విషయంలో కూడా పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీలు కానీ,ఇటు పంచాయితీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడం అంతకంతకు పెరిగిపోతున్నాయి.ప్రధానంగా సీజన్ మారినప్పుడు కొత్తనీరు వచ్చినప్పుడు కుక్కలకువ్యాధులుప్రబలిపోతున్నాయి.అంతేకాదు కుక్కల నియంత్రణకు సంబంధించి స్థానికసంస్థల కార్యాలయాలకు స్పష్టమైన నిబంధనలు ఏమీలేవని చెప్పొచ్చు. ఉన్నా కాలంచెల్లిన వాటిని ఏమాత్రం అమలుచేయడంలేదు.ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలు త్రికరణశుద్ధిగా అమలుకు అన్నిస్థాయిల్లో ప్రయత్నం జరగాలి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది. ప్రధానంగా కుక్కకాటుకుగురైన వారికి తక్షణ వైద్యసహాయం అందించే ఏర్పాటుచేయాలి. రేబీస్ చికిత్సకు అవసరమైన అన్నిమందులు మండల కేంద్రాల్లోని ఆస్పత్రుల్లోఉంచాలి.ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాట్లు,తద్వారా వచ్చే రేబీస్ వ్యాధితో పాటు మరెన్నో వ్యాధులు ఎందరినో కబళించకతప్పదు.

యాచించడం నేర్పకూడదు. జీవించడం నేర్పాలి. పరులపై ఆధారపడ్డం నేర్పొద్దు. సొంత కాళ్లపై నిలబడ్డం నేర్పాలి.



మహాత్మాగాంధీ

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### భద్రతా వైఫల్యం

**అత్యంత** శక్తివంతమైన దేశంగా గణతికెక్కిన అమెరికాలో మరోసారిడొల్లతనం బయటపడింది.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. ఈ దాడి ఖండించదగినది. ఇది ముమ్మాటికి వారిలో భద్రతా వైఫల్యాలుగా చెప్పవచ్చు.గతంలో అమెరికాలో కాల్పులలో అధ్యక్షులే ప్రాణాలు కోల్పోయారు. అయినా అమెరికా భద్రతావ్యవస్థలో మార్పురాలేదు. నాడు సెప్టెంబర్ 11న జరిగిన ఉగ్రదాడిలో ట్విన్ టవర్స్ ధ్వంసం అయ్యాయి. అప్పటి నుండి ఇప్పటివరకు అమెరికా లాంటి గొప్ప దేశంలో భద్రతడొల్లతనం కనిపిస్తోంది.మనదేశంలో విఐపిలను సామాన్యులను భద్రతా పేరుతోఅవమానించే అమెరికా. ఇప్పుడు తమదేశ పౌరుడే జరిపిన ఈ దాడిని ఎలా సమర్థిస్తుంది.ప్రపంచానికి తమ శక్తిని ఎలా ప్రకటిస్తుంది. ఇకనైనాఅమెరికా భద్రతావ్యవస్థలో మార్పులుజరగాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### వలసల కార్మికుల పట్ల అలసత్వం తగదు

**మనదేశంలో** వలస కార్మికులకు రేషన్ కార్డులు మంజూరులోప్రభుత్వాలు ఉదాసీనత వహిస్తున్నాయి.ఫలితంగా పొట్ట చేతపట్టుకుని బతుకుతెరువు కోసంఊరుగాని ఊరు, పట్నం కాని పట్టణానికి వెళ్లి పనులు చేసుకునే కూలీలకు వెళ్లిన చోటఒక్కోసారి అతివృష్టివల్లనో, ప్రకృతి వైపరీత్యాల వల్లనో పనులకు అంతరాయం ఏర్పడితే వారికి పస్తులే గతి. అన్న మోరామచంద్రా అని ఆకలితోఅల్లాడిపోవాల్సిందే. ఎనిమిది కోట్ల మంది వలస కార్మికులున్నారు. వీరికి ఈ శ్రమ పోర్టల్ ద్వారా తక్షణమే రేషన్‌కార్డులు మంజూరు చేయాలి. కేంద్రం మన రాష్ట్రప్రభుత్వాలు జాప్యం చేయకుండా వీరికి రేషన్ కార్డులు ఇచ్చినప్పుడే వలస కూలీలకు వెతలు తీరుతాయి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### డ్రైనేజీలను క్లీన్ చేయాలి

**వర్షాకాలం**మొదలైపోయింది. గ్రామీణ,నగర, మున్సిపాలిటీ, పట్టణ ప్రాంతాలలో అక్కడక్కడ డ్రైనేజీ పొంగుతుంది. డ్రైనేజీసైడ్ కాలువలు,పైప్‌లైన్‌లలో పేరుకు పోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఇబ్బంది లు కలగకుండా చూస్తూ మ్యాన్‌హోల్స్‌ను మూసివేయాలి. అదే విధంగా రోడ్లపై గుంతల దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-ఎం. సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

### పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**జూన్** ఒకటో తేదీ నుండి బడిబాట కార్యక్రమానికి సర్కారు శ్రీకారంచుట్టింది.ప్రభుత్వపాఠశాలలవైపునకు పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రణాళిక ప్రకటించింది. దీన్ని మరింత క్రియాశీలకంగా ఆచరణలో పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న తక్షణకర్తవ్యం. ఇందులో భాగంగా సమయానికి పాఠ్యపుస్తకాలు అందరికీ చేరేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రుతుస్రావం మొదలైన ఆడపిల్లలు స్కూళ్లకు వచ్చేందుకు అయిష్టత చూపుతున్నారు. దీనికి కారణం వారి అవసరాలకు తగిన పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం. కనుక ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలి. ఇప్పటికీ చెట్ల కింద పాఠాలు బోధిస్తున్న పాఠశాలలు రాష్ట్రంలో ఎన్నో. ఇలా సవాలక్ష సమస్యల్లో కునారిల్లుతున్న బడులకు ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలను ఏధైర్యంతో పంపిస్తారోప్రభుత్వం ఆలోచించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉక్రెయిన్ సరికొత్త ఆలోచన

**దాదాపు** రెండున్నర ఏళ్లుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుందనే ఆశలు లేనేలేవు. ఇది మరింత ఉధృతంగా సాగవచ్చు. ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. ఉక్రెయిన్‌కు ఆయుధాలు పశ్చిమ దేశాలు సమకూరుస్తూనే ఉన్నాయి. యుద్ధంలో ఎవరిదిపైచేయో తెలడంలేదు. అటు రష్యా కూడా చిన్న దేశంపై ఇంతకాలం యుద్ధం చేయడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది.రెండుదేశాలలో నష్టం ఇరువురికివచ్చినారష్యాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌కు భారీ నష్టం కలిగింది. యుద్ధంలో మిలిటరీ సిబ్బందిని చాలా పోగొట్టుకుంది. సైనికుల నష్టం అపారంగా ఉంది. ఇప్పుడు రష్యాతో యుద్ధం చేయాలంటే సైనిక సిబ్బంది కొరతతో ఉక్రెయిన్ అల్లాడుతూ ఉంది. ఎవరిది గెలుపో కొద్ది రోజులలో తేలిపోతుంది. లేకపోతే యుద్ధం దీర్ఘకాలం కొనసాగుతుందో వేచి చూడాలి. యుద్ధం కొనసాగకూడదు అని శాంతి ప్రేమికులు కోరుకుంటున్నారు.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

### తొలగించాలి

**లంచాలకు** అలవాటుపడి,లంచాలు తీసుకుంటున్న ఉద్యోగుల్ని అధికారులు ఎంత మంది పట్టుకుంటున్నా, లంచాలకు అలవాటుపడ్డవాళ్లలో మార్పు ఏమాత్రం రావడం లేదు. లంచాలు తీసుకోవడం మానడం లేదు. వాళ్లని ఉద్యోగాల నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. అప్పుడే మార్పు వస్తుంది. లంచం తీసుకోవాలంటే భయపడతారు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

# పల్లె ప్రగతితోనే అభివృద్ధి భారత్

**వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు దేశ జనాభాలో సగంమందికి ఉపాధికల్పించే వ్యవసాయం, పశుపోషణ, చేపలు, కోళ్ల పెంపకం ఆక్వా రంగాల రైతులకు వచ్చే బడ్జెట్లో కేంద్రఆర్థిక మంత్రి తగు ప్రోత్సాహకం కల్పించి ఆదుకోవాలి. ఐ.టి రంగంలో ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకుని మన యువత అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచి తమను తాము పోషించుకుంటూ కుటుంబాలను ఆదుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకి ఎంతో తోడ్పడుతున్నారు. సేద్యం, అనుబంధరంగాలను కేంద్రం ప్రోత్సహిస్తే, వంటనూనెలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, చేపలు, మాంసం ఉత్పత్తిలో మన అన్నదాతలు అగ్రగాములుగా నిలిచి ఎగుమతులకు తోడ్పడి, 2047 నాటికి అభివృద్ధి భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాకారం చేస్తారని పాలకులు గుర్తించి ఆ దిశగా విధాన నిర్ణయాలు తీసుకోవాలి.**



పతకమూరు దామోదర్ ప్రసాద్
సీనియర్ జర్నలిస్టు

భారత సేద్యపురంగం అనేక సమస్యలతో సతమతమవుతూ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశానికి స్వాతంత్ర్యం లభించి వందేళ్ల పూర్తయ్యే 2047 నాటికి అభివృద్ధి భారత్‌గా మార్చాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అయితే భారత్‌నూ అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలంటే పల్లె ప్రజల జీవితాలలో గణనీయమైన మార్పులు తేవడానికి, వారి ఆదాయాలు పెంచడానికి రహదారులు, కమ్యూనికేషన్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం విధానపరమైన చర్యలు చేపట్టవలసి ఉంది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా తమ ప్రాంతాల నిర్దిష్ట భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచడం ఉపాధి కల్పన, విద్య తదితర రంగాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఇటీవల మూడు నెలలపాటు విస్తృత ప్రచారం తర్వాత మెజారిటీ తగ్గినా తెలుగుదేశం, జెడియు వంటి మిత్రపక్షాల సహకారంతో నరేంద్రమోడీ మూడవ సారి ప్రధానిగా, ఎన్డీయే ప్రభుత్వం కొత్త ఢిల్లీలో కొలువుదీరింది. ఇప్పటివరకు వాణిజ్య పారిశ్రామిక వర్గాలు, నగరాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులు, బిసిలు, మైనారిటీలు దూరమైన వాస్తవాన్ని ఆలస్యంగా గుర్తించింది. 142కోట్ల దేశజనాభాలో ఇప్పటికీ 80 కోట్లకుపైగా ప్రజలు పల్లెల్లో సేద్యం దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భారత్ ఆత్మ పల్లెల్లో ఉందని, పల్లెల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని జాతిపిత మహాత్మాగాంధీ దశాబ్దాల క్రితమే సూచించారు. అందువల్ల మన పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరచి గ్రామసీమల ప్రగతికి ప్రణాళికబద్ధ విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం అవసరం. గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుపడటం అటుంచితే ఎదుగూబొదుగూ లేని స్థితిలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 80 కోట్లకుపైగాప్రజలు సేద్యం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వారి ఆదాయాలు వస్తుసేవల వినియోగాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించాలి. గత వేసవి నుండి ఇప్పటివరకు వాతావరణ పెనుమార్పుల వల్ల తీవ్ర వడగాల్పులు, తాగుసాగు నీటి కొరతతో ప్రజలు తల్లడిల్లారు. అందుకే ఆహార పదార్థాల ధరలుపెరిగి టోకుధరల సూచీ గత 15 నెలల్లో ఎన్నడూ లేనంతగా పైపైకిపోయి ద్రవ్యోల్బణం పెరిగింది.ఆహార పదార్థాలు వస్తువులు ఉత్పత్తి స్థానం నుండి వినియోగదార్లకు చేరేవరకు వివిధ స్థాయిలలో వచ్చే ఖర్చులు లాభాల ఆధారంగా ఈ ఆహార ద్రవ్యోల్బణాన్ని లెక్కిస్తారు. ఇటీవల కూరగాయల ధరలు 30 నుండి 50 శాతం వరకూ పెరిగాయి. కేజి బీన్స్ ధర రూ.100కి పెరగడం గమనార్హం. 10 కేజీల బరువు ఉండే పొట్టేలు, గొర్రె హైదరాబాద్ వంటి నగరాలలో రూ.25వేలు పలుకుతోంది. మే నెలలో వీచిన వడగాల్పుల వల్ల కూరగాయల ద్రవ్యోల్బణం రేటుగత 9నెలల్లో ఎన్నడూ లేనంతగా 32.4 శాతం అత్యధికస్థాయికి పెరిగింది.పండ్ల ధరలు ఆరు నెలల్లో గరిష్టంగా 8.5 శాతానికి పెరిగాయి. రిజర్వుబ్యాంకు నిర్దేశించిన నాలుగు శాతానికి మించి చిల్లరద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉంది. టోకు ధరల సూచీ ఉత్పత్తివ్యయాల పెరుగుదలను సూచిస్తోంది. ఈ వివరాలను పరిశీలిస్తే కొన్నేళ్లక్రితం వరకూ జీవనాడికి తోడ్పడిన సేద్యం ఇంకెంతమాత్రం లాభసాటిగా లేకపోగా అన్నదాతలు పెట్టిన సాగుఖర్చులు కూడా రావడం లేదని స్పష్టం అవుతోంది. అది కనీస జీవనానికి



కూడా చాలదు. పల్లెల్లో ఉపాధిలేక వేరే మార్గం లేక పట్టణాలు, నగరాలలో నిర్మాణ తదితర రంగాలలో రోజువారి కూలీకి వెళ్లిన వారు అక్కడ పనుల్లేక మళ్లీ పల్లెబాట పట్టి కూలీపనులకు వెళుతున్నారు. శ్రామికుల తాకిడి పెరిగినా వారి జీవనానికి గ్రామీణ రంగమే ఆలంబన. మరోపక్క రైతాంగం కూడా పెరిగిన కూలీ రేట్లను భరించే స్థితిలో లేదు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ ధరలు,ట్రాక్టర్ బాడుగలు, ఎరువులు, పురుగుమందుల ధరలు సాగుఖర్చు తడిసిమోపెడై అన్నదాతలకు భారమైనా వేరే దారిలేక సాగురంగంలో కొనసాగక తప్పడం లేదు. ఇది పల్లె ప్రజల వస్తువుల కొనుగోలు, వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రైవేట్ వినియోగం, గిరాకీ పెరిగితేనే దేశ ఆర్థికవ్యవస్థ మెరుగవుతుంది. పల్లెల్లో వినియోగం, చేసే ఖర్చులు తగ్గడం వల్ల అది జాతీయ వినియోగం, గిరాకీలపై తీవ్రప్రభావం చూపుతోంది. దేశంలో నిరుద్యోగం, పాక్షిక నిరుద్యోగం పెరుగుతున్నది.రాజకీయ పార్టీలు, నాయకులు ఏ కొందరోతప్ప ఎన్నికల వేళ తాము ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన మొక్కుబడి హామీలను అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక చేపట్టి అమలు చేయడం లేదు. ఆహార రంగంలో మనదేశం స్వయం సమృద్ధి సాధించడానికి అన్నదాతలు ఆరుగాలం శ్రమించి ఇబ్బడిముబ్బడిగా పంటలు పండిస్తున్నా వారి ఆర్థిక స్థాయి జీవన ప్రమాణాలు మాత్రం నానాటికీ క్షీణిస్తున్నాయి. కేంద్ర పాలకుల ఆలోచనా పరిధి కనీస మద్దతు ధర స్థాయిని దాటడం లేదు. పంటల సాగులో రాబడులు బాగా తగ్గడమేకాక, వాతావరణంలో సంభవించే ఒడిదుడుకులు, ప్రతికూల ప్రభావాల వల్ల అన్నదాతలు తరచూ పంటనష్టాలు ఎదుర్కోక తప్పడం లేదు. దేశంలో రైతుల ఆదాయాన్ని 2021 కల్లా రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ సహా కమలం పార్టీ నేతలు2015 నుండి ఊదరగొడుతూనే ఉన్నా ఆచరణలో చేసిందిశూన్యం. అందువల్లనే కడుపు మండిన అన్నదాతలు తరచూ దేశ రాజధాని ఢిల్లీ నగర శివార్లలో పంటలకు గిట్టుబాటు కనీస మద్దతు ధర కోసం ఆందోళనలకు దిగాల్సివస్తోంది.మార్కెట్ రైతులకు అనుకూలంగా లేదు.అందువల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సేద్యం అనుకూల విధానాలతో రైతాంగాన్ని ఆదుకోవడం అవసరం. అయితే వినియోగదారుల ధరల సూచీలు పెరగకుండా చూస్తున్న ప్రభుత్వం కొన్ని ఆహార పదార్థాల దిగుమతులకు అనుమతించి దేశంలో రైతులు పండించిన పంటలకు తగిన ధరలు రాకుండా చేస్తోందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.విదేశాలలో మన మిర్చికి మంచి గిరాకీ ఉన్నా, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశంఉన్నా ఎగుమతులపై ఆంక్షలు విధించడం వల్ల సాగుకు భారీగా ఖర్చు చేసిన వేలాది మంది రైతులు సరుకు అమ్ముకోలేక అష్టకష్టాలు పడుతున్నారు. భారత ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి, పంటల బీమా వంటి పథకాలు రూపొందించినా వాటి వల్ల రైతులకు అందేసాయం తక్కువే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 200వరకూ ఇలాంటి పథకాలు ప్రకటించినా అవి 15శాతం అన్నదాతలకు కూడా అందడం లేదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈనెల 23న 2024–25 బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. తాజా ఆర్థిక సర్వేకు అనుగుణంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి, అన్నదాతలను గట్టెక్కించడానికి, వారికి ప్రయోజనం కలిగించే పథకాలను ప్రకటించి అమలు చేయాలి. మనదేశంలో ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధనకు 1960–70 దశకాలలో అమలు చేసిన హరిత విప్లవపథకం ఉత్తరాదిలో పంజాబ్,హర్యానా, పశ్చిమ యూపికే పరిమితం. దేశంలో ఎక్కువ సాగు వర్షాధారమే. గత యేడాది దేశంలో చాలా ప్రాంతాల్లో దుర్భిక్ష పరిస్థితులు నెలకొని రైతులు వేలకోట్ల పంట నష్టపోయారు. గత రబీ సీజన్‌లోపంటలు నష్టపోయిన రైతులకు తెలుగు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు బీమా గానీ, పరిహారం గానీ చెల్లించలేదు. వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు దేశ జనాభాలో సగంమందికి ఉపాధికల్పించే వ్యవసాయం, పశుపోషణ, చేపలు, కోళ్ల పెంపకం ఆక్వా రంగాల రైతులకు వచ్చే బడ్జెట్లో కేంద్రఆర్థిక మంత్రి తగు ప్రోత్సాహకం కల్పించి ఆదుకోవాలి. ఐ.టి రంగంలో ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకుని మన యువత అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచి తమను తాము పోషించుకుంటూ కుటుంబాలను ఆదుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకి ఎంతో తోడ్పడుతున్నారు. సేద్యం, అనుబంధరంగాలను కేంద్రం ప్రోత్సహిస్తే, వంటనూనెలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, చేపలు, మాంసం ఉత్పత్తిలో మన అన్నదాతలు అగ్రగాములుగా నిలిచి ఎగుమతులకు తోడ్పడి,2047నాటికి అభివృద్ధి భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాకారంచేస్తారని పాలకులు గుర్తించి ఆ దిశగా విధాన నిర్ణయాలు తీసుకోవాలి. ●

# మహిళా జనాభా తగ్గితే సమాజానికి ప్రమాదమే!

అడపా నాగదుర్గారావు

అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో మహిళల సంఖ్య తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తుంది. జనాభాకు సంబంధించి రానురాను లింగనిష్పత్తిలో వస్తున్న వ్యత్యాసం ప్రమాదఘంటికలు మోగిస్తుంది. గత దశాబ్దకాలంపైగా అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో వివాహం కాని బ్రహ్మచారుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గడంపై జనాభాలో చైతన్యంరాకపోతే భవిష్యత్‌లో వివాహ వ్యవస్థేకాదు సామాజిక సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.ఆడపిల్ల పుడితే సహించలేని తత్వంతో భ్రూణహత్యలకు పాల్పడటం, ఒకే బిడ్డ విధానానికి తల్లిదండ్రులు మొగ్గుచూపడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులతో బిడ్డలు కనడంపై ఆచితూచి ముందుకువెళ్లడం లాంటి కారణాలు అమ్మాయిల కొరతకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఏవయస్సులో జరగాల్సిన ముచ్చట ఆ వయస్సులో జరగాలి అని గతంలో పెద్దలు పిల్లలు పెళ్లీడుకు వచ్చిన సమయంలో చెప్పిన మాట. కానీ ప్రస్తుత తరుణంలో అనేక దేశాల్లో పెళ్లి వయస్సు మూడు పదుల నుండి నాలుగు పదులు దాటుతున్నా అమ్మాయిల కొరతతో పెళ్లి కాని ప్రసాదుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. ప్రపంచంలోని అత్యధిక జనాభా గల చైనా లాంటి దేశంలో అమ్మాయిలు లేకపోవడంతో 30మిలియన్ల మంది బ్రహ్మచారులుగా మిగిలిపోయినట్లు 2021 మే 14న ఆ దేశ జనాభా లెక్కలు విడుదల సందర్భంగా ప్రకటించారు. సగటున ఈ దేశంలో 111 మంది పురుషులు ఉంటే కేవలం వంద మంది మాత్రమే అమ్మాయిలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చైనాలో తల్లిదండ్రులు ఒకే బిడ్డ విధానాన్ని అనుసరించడం, అబ్బాయిలనే ఇష్టపడే తీరు కారణంగా ఆడబిడ్డల సంఖ్య అక్కడ గణనీయంగా తగ్గుతుంది. ఆ దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆడపిల్లల పట్ల విముఖత కారణంగా విపరీత పరిణామాలు జరుగుతున్నాయనే వార్తలు వెలువడుతున్నాయి. ఆడపిల్లల కొరతతో ఇతర దేశాల నుండి బాలికలను అక్రమరవాణా చేయడం, పొరుగు దేశాల నుండి అమ్మాయిలను కొనుగోలు చేసే పరిస్థితి దాపురించింది. మనదేశంలో కూడా ఆడపిల్లల పట్ల కొన్ని వర్గాల్లో ఉన్న అహేతుకమైన భావనతో నేడు లింగ నిష్పత్తిలో యువతులసంఖ్య తగ్గిపోవడానికి కారణమవుతుంది.ఒక అంచనాప్రకారం వెయ్యిమంది యువకులుంటే కేవలం 928 మంది మాత్రమే యువతులున్నారు. గుజరాత్‌లో బలమైన పటేళ్ల సామాజిక వర్గంలో ముఖ్యంగా పటేళ్లవర్గంలో స్త్రీ, పురుష నిష్పత్తిలో వ్యత్యాసం అనేక సమస్యలను సృష్టిస్తుంది. గతంలో సామాజిక కట్టుబాట్లు, ఆచారాలు, శాఖలు అంటూ చెప్పుకొచ్చే ఆయా సామాజికవర్గాల వారు అన్నిటిని బ్రేక్ చేసి అబ్బాయిలకు అమ్మాయిలు దొరికితే చాలు పెళ్లి చేద్దాం అనే పరిస్థితికి వచ్చారు. అమ్మాయిల కొరతతో ఎదురవుతున్న పరిస్థితులపై సమాజంలో మార్పు రావలసిన అవసరం ఉంది. భ్రూణహత్యలను అరికట్టడంతోపాటు తల్లిదండ్రుల్లో అవగాహన రావాల్సిన అవసరం ఉంది.ఒకే బిడ్డ చాలు అనేభావన వీడాల్సిన అవసరం ఉంది. పరిస్థితుల్లో మార్పు రాకపోతే ప్రపంచవ్యాప్తంగా లింగనిష్పత్తిలో వచ్చే వ్యత్యాసం కారణంగా ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గి దుష్ఫలితాలు తలెత్తే అవకాశాలున్నాయి. ●

# సమకాలీన జ్ఞానంపై ‘ఫోకస్’ పెట్టాలి



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య వైర్యం పాతది. అది చాలా కాలంగా కొనసాగుతోంది. తాజాగా అక్కడ యుద్ధం జరుగుతోంది. తీవ్రవాద సంస్థ ‘హమాస్’పై ఇజ్రాయిల్ విరుచుకుపడుతోంది. గాజా నగరంలో తిష్టవేసిన హమాస్ తీవ్రవాదులను ఏరివేసేందుకు ఇజ్రాయిల్ భద్రతాబలగాలు కంకణం కట్టుకున్నాయి. హమాస్‌తో పాటు లెబనాన్‌కు చెందిన హెచ్‌బొల్లా తీవ్రవాదులు ఇజ్రాయిల్‌పై సాయుధ దాడులు జరుపుతూ రెచ్చగొడుతున్నారు. దాంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా కనిపిస్తున్నాయి. పరస్పర ప్రతీకారదాడులతో ఆ ప్రాంతం దద్దరిల్లుతోంది. ఇజ్రాయిల్ ప్రధానంగా యూదుల దేశం.యూదులు తెలివైన వారనే మాట వాడుకలో ఉంది. అందుకు అనేక ఉదాహరణలు కనిపిస్తాయి. అంతర్జాతీయ యవనికపై ఎందరో ప్రముఖ యూదులు కనిపిస్తారు.తాజాగా గూగుల్ వ్యవస్థాపకులు లారీపేజ్‌ను చెప్పుకోవచ్చు. ఇజ్రాయిల్ వందల మంది బిలియనీర్లను తయారు చేసిందని చెబుతారు. ప్రస్తుతం అమెరికాలోని సంపన్నుల్లో యూదులే ఎక్కువ మంది కనిపిస్తారు. సంపద సృష్టి వారికి వెన్నతో పెట్టిన విద్య. ఇది పెట్టుబడిదారుల ప్రపంచమని చాటిన కారల్‌మార్క్స్ సైతం యూదుడు కావడం గమనార్హం.వాస్తవానికి యూదుల సంప్రదాయ జీవన విధానం సమష్టితత్వం. వారి మతం జుడాయిజం. అందులోంచి వచ్చినదే ‘జియోనిజం’ అంటే సమష్టి జీవనం. ఇది పూర్తిగా సంప్రదాయ సోషలిస్టు విధానం. సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలను సమష్టికుటీర పరిశ్రమల క్షేత్రాలను వారు కిబుట్జ్‌లని పిలుస్తారు. ఇది గొప్ప ఆదర్శప్రాయమైన జీవన విధానం సమష్టితత్వానికి ప్రతీక. కారల్ మార్క్స్ ప్రవచించిన సోషలిజం,కమ్యూనిజం మూలాలు ఈ కిబుట్జ్‌లో కనిపిస్తాయి. పాతికేళ్ల క్రితం అప్పటి ప్రముఖ భారత కమ్యూనిస్టు నాయకుడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు ఇజ్రాయిల్ వెళ్లినప్పుడు అక్కడి ఈ సమష్టి క్షేత్రాలను సందర్శించి ముగ్ధుడయ్యాడు. ‘దిస్ ఈజ్ ది వర్కింగ్ మోడల్ ఆఫ్ కమ్యూనిజం’ అని శ్లాఘించారు. అభినందించారు. విచిత్రమేమిటంటే ఇజ్రాయిల్‌ను కీర్తించడం, శ్లాఘించడం, అభినందించడం కమ్యూనిస్టులకు, నక్సలైట్లకు, మావోయిస్టులకు అప్పటికీ ఇప్పటికీ నచ్చదు.ఆదేశాన్ని ఆదేశ విధానాలను వీరు పూర్తిగా వ్యతిరేకిస్తారు. జ్యోతిబసు ఆ ప్రకటనను సైతం ఆరోజుల్లో ఆయన సహచరులు తీవ్రంగా తప్పుపట్టారంటే వారి అవగాహన లోతు ఆలోచనలబలిమి ఏపాటితో అర్థమవుతుంది. కిబుట్జ్ లోని మూలతత్వాన్ని మార్క్స్ తన రచనల్లో చూపితే అవి శాస్త్రీయం, సైన్స్ అంతటి స్వచ్ఛమైనవి, ప్రపంచమంతా అనుసరించి ఆచరించ దగ్గవిగా కనిపించాయి. ఈ కిబుట్జ్‌ల ప్రభావం వివిధ రూపాల్లో యూరప్‌లోని ఆయా సమాజాల్లో కనిపిస్తోంది. బ్రిటన్, ఫ్రాన్స్, తదితర దేశాల్లో సమష్టి సహకార పద్ధతులు ఆరోజుల్లో విరివిగాకొనసాగాయి.ప్రజలు సుఖశాంతులతో జీవించారు.ఫ్రెంచి విప్లవానికి పూర్వం ఫ్రాన్స్‌లో సమష్టి సహకార వ్యవసాయక్షేత్రాలు, కుటీర పరిశ్రమలున్నాయి. కొనసాగాయి. ప్రజలు సాధికారతతో జీవించారు. బ్రిటన్‌కు చెందిన ఓ పారిశ్రామికవేత్త రాబర్ట్ ఓవెన్స్ ఈ ఆలోచనలతో అభిప్రాయాలతో మానవాభ్యుదయానికి ఎంతో కృషి చేశాడు. శ్రమించాడు. ఇదంతా కారల్ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడక ముందేనన్న విషయం విస్మరించరాదు. దీన్ని మార్క్సిస్టులు మావోయిస్టులు ప్రస్తావించరు. తొక్కిపెడతారు. భారత్‌లోనూ ఈ సహకారోద్యమ ప్రభావం కనిపిస్తోంది. ప్రముఖ ఇంగ్లీషు రచయిత రస్కిన్ రచనల ప్రభావంతో మహాత్మాగాంధీ మహారాష్ట్రలోని వార్దా కేంద్రంగా ఈ భావజాలాన్ని భారత్‌లో ప్రముఖంగా విస్తరింపచేశారు. ఆ తరువాత జయప్రకాశ్ నారాయణ్, వినోబాభావే తదితరులు తమదైన శైలిలో ముందుకు తీసుకెళ్లారు. ఇది భారతీయ ఆత్మకు దగ్గరైంది. కాని 1917లో రష్యాలో కమ్యూనిస్టు నాయకుడు లెనిన్ నేతృత్వంలో రక్తపాత విప్లవం విజయంసాధించడంలో కమ్యూనిజాన్నిప్రపంచవ్యాప్తం చేయాలని,అంతర్జాతీయ కమ్యూనిస్టు వేదికపుట్టుకొచ్చింది.అది లగాయితు కిబుట్జ్‌తత్వం, సహకారోద్యమం, సమష్టితత్వం,సౌభ్రాతృత్వం, సాత్విక విధానం, వ్యవహారం, సామరస్యం సన్నగిల్లసాగింది. దాని స్థానంలో రాజ్యాధికార యావ,ప్రతీకారేచ్ఛ, ప్రకోపం,పరుషపదజాలం పెచ్చరిల్లసాగింది.ఈ వాతావరణానికి కమ్యూనిస్టు భావజాలం మరింత ఆజ్యంపోసింది. కలహాలు,కల్లోలం,కల్మషం,ప్రతీకార భావన పెరిగి మానవ ఆలోచనల్లో,మానవ సంబంధాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకొనసాగాయి. వర్తమానంలో అది పరాకాష్ఠకు చేరింది.ఈ పరిణామాన్ని రూపాంతరాన్ని ఎవరి దృక్కోణంలో వారు తిలకిస్తూ పరికిస్తూఉన్నారు. ముఖ్యంగా భారతదేశంలో 1904నాటి సహకార, సర్వోదయ ఉద్యమం ఊపందుకుని విస్తృతమై అనేకమంది శ్రమజీవుల ఆకాంక్షలు నెరవేరుతున్న సమయంలో1920–25ప్రాంతంలో కమ్యూనిస్టు భావజాల కెరటం ఎం.ఎస్.రాయ్ నేతృత్వంలో తాకడంతో సాత్వికత,సామరస్యం, స్నేహశీలత,సౌభాతృత్వ భావన, మానవీయ విలువల్ని కాపాడే లక్షణం క్రమంగా లుప్తమై ప్రతీకారం, సమ్మెలు, ధర్నాలు,తిరుగుబాట్లు, సంఘర్షణ, సాయుధదాడుల మనస్తత్వం పెరగసాగింది.దాని అత్యున్నత రూపం వర్తమానంలో దండకారణ్యంలో మావోయిస్టుల రూపంలోకనిపిస్తోంది. ప్రతీకార్చేతో కూడిన సోషలిస్టు ఈ వందేళ్లలో భారత్‌లో ఈభావజాలం గొప్పఆదర్శ సమాజాన్ని ఏర్పాటు చేసిందా?అని ప్రశ్నించుకుంటే లేదనే సమాధానమే వస్తోంది.మరి జరిగిందేమిటంటే విద్వేషం,విధ్వంసం,హింస, అసహనం, జ్ఞానానికి దూరంకావడం, సహేతుక దర్శనానికి మరింత దూరం జరగడం. ఇది వర్గసమాజం కాబట్టి దీన్ని ధ్వంసంచేసి వర్గరహిత సమసమాజంకోసం పాటుపడదామని ప్రతీ కార్చేతో రెచ్చిపోతే ఆ ‘కల’ సాకారమవుతుందా? సకారాత్మక పద్ధతిలో కదంతొక్కితే ఆ కలనెరవేరేదా? అన్న విచక్షణాజ్ఞా నాన్ని తుంగలోతొక్కి శతాబ్దానికిపైగా త్యాగాల పేర జీవితాలను బలిపెట్టడం,బలిఇవ్వడం ఏ మేరకు సమంజసం?ఈడిజిటల్ యుగంలో మరింత లోతుగా అధ్యయనం చేయాలి. వర్తమాన జ్ఞానప్రపంచాన్ని డిజిటల్ ప్రపంచాన్ని అన్వయించుకుని ముందుకుసాగితే మానవాళికి మంచి రోజులొస్తాయి.దండకారణ్యాన్ని నమ్ముకుని ప్రజలుప్రతీకారంతో రగిలిపోతేమాత్రం మిగిలేది బూడిద.దీన్ని వర్తమానతరం తిరస్కరిస్తున్న ‘దృశ్యం’ స్పష్టంగా కనిపిస్తోంది. వచ్చే తరాలైతే అటువైపు దృష్టి సారించేందుకు ఇష్టపడటంలేదు. మరి మావోలు తమ ‘ఫోకస్’ జ్ఞానంపై నిలపాలి కదా? ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వలసలతో అజిత్ శిబిరంలో కలకలం!

## మరో 20 మంది మాజీ కౌన్సిలర్లు, మేయర్లు కూడా...



**ముంబయి,జులై 18:** మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ శిబిరంలో కలకలం బయలుదేరింది. వరుసవెంబడి తమ కూటమిలోని సీనియర్లు రాజీనామాలుచేసి పార్టీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ శిబిరంలోకి చేరిపోవడంతో అజిత శిబిరంలో ఆందోళన బయలుదేరింది. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురయిన తర్వాత నుంచే నాయకుల వలసలు భారీగా పెరిగాయి. ఎన్సీపీకి కంచుకోటగా ఉన్న పింప్రిచించ్‌వాడ్‌ప్రాంతానికి చెందిన 20 మంది మాజీ కార్పొరేటర్లు, మేయర్లు, యూనిట్ చీఫ్‌లు సీనియర్ పవార్ శిబిరంలోకి వెళ్లిపోయారు. వచ్చినవారి నందరినీ ఆహ్వానిస్తామని, పార్టీప్రతిష్టను దెబ్బతీసిన వారిని మాత్రంచేర్చుకోమని, పార్టీ నేతలను సంప్రదించిన తర్వాతనే వారికి అనుమతి ఉంటుందని శరద్‌పవార్ తెగేసి చెప్పారు. అయితే నాయకుల వలసలు మాత్రం ఎక్కడా ఆగకపోవడంతో అజిత్‌శిబిరంలో అంతర్మథనం బయలుదేరింది. అక్టోబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీలు తమతమ ఓటుబ్యాంకును, పార్టీని క్షేత్రస్థాయినుంచి బలోపేతంచేసుకునే పనిలో పడ్డాయి. డిప్యూటిసిఎంగా ఉన్న అజిత్‌పవార్ పార్టీ పటిష్టతపై దృష్టిపెట్టడంలేదని ఈ వలసలు స్పష్టంచేస్తున్నాయి. ప్రత్యేకించి నలుగురు పూణెకు చెందిన నాయకులు రాజీనామాచేసి మరీ శరద్‌పవార్ శిబిరంలోకి వెళ్లిపోవడం అజిత్‌శిబిరాన్ని కలవరపాటుకు గురిచేసింది. ఎన్సీపీ మాజీ పింప్రిచీఫ్ అజిత్ దవ్‌హానే, స్థానిక నాయకులు రాహుల్ భోసాలే, పంకజ్ భాలేకర్; యష్‌సానేలు ముందురోజు పార్టీ శిబిరాన్ని వీడివెళ్లిపోయిన సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి పదిస్థానాల్లో ఎనిమిది సీట్లు గెలుచుకున్న సంగతి తెలిసిందే. దీనితో అజిత్‌శిబిరం అసంతృప్తికి లోనయింది. కేవలం ఒకే ఒక్కస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నాలుగుస్థానాలకు పోటీచేసిన మూడింట ఓటమి చవిచూసింది. ఈ ఫలితాలు సీనియర్‌పవార్‌కు మహారాష్ట్రలో ఉన్న పట్టును స్పష్టంచేసాయి. 1999లో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన శరద్‌పవార్ గత ఏడాది తన రక్తసంబంధీకుడే అయిన అజిత్‌పవార్ ఇచ్చిన షాక్‌కు కొంతమేర పార్టీ నాశనం అయిన సంగతి తెలిసిందే. శివసేన బిజెపి ప్రభుత్వంతో కలిసి డిప్యూటి సీఎం పదవిని దక్కించుకున్నారు.

అంతేకాకుండా వృద్ధనేతకు పార్టీ పేరు, గుర్తుకూడా లేకుండా చేయడం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. అయినా కూడా శరద్‌జీ వెనక్కి తగ్గకుండా ఎన్సీపీ(ఎస్పీ)విభాగంగా పార్టీని పునర్నిర్మించారు. సార్వత్రిక ఎన్నికల్లో పదిస్థానాల్లో పోటీచేస్తే శరద్‌పవార్ వర్గం ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో రాజకీయ నాయకులు పోల్‌పాస్‌లు సాధించుకునేందుకు తమతమ వంతు ప్రయత్నాలు, కసరత్తులు ఇప్పటినుంచేప్రారంభించారు. లోక్‌సభలో ఎక్కువ స్థానాలు గెలవడంతో ఇపుడు ఎన్సీపీ చీలకవర్గం నాయకులందరూ పవార్‌వైపు మొగ్గుచూపిస్తున్నారు. ఇదేపరిస్థితి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పునరావృతం అయితే ఇక భవిష్యత్తు ఉండదని భావించిన అజిత్‌వర్గం నాయకులు భారీ సంఖ్యలోనే శరద్‌పవార్‌వైపునకు మళ్లుతున్నారు. అంతేకాకుండా స్థానిక పరిస్థితులు కూడా కొంత కారణమని కొందరునేతలు చెపుతున్నారు. లోక్‌సభ ఎంపి పార్టీ అధ్యక్షురాలు సుప్రియా సూలే మాట్లాడుతూ శరద్‌సాబ్ 60 ఏళ్లుగా మహారాష్ట్ర అభివృద్ధికోసం పని చేస్తున్నారని అన్నారు. పవార్‌జీ సిద్ధాంతాలు, ఆలోచనలను మేం గౌరవిస్తామని, విపక్షాల్లో ఉన్న నాయకులు కూడా శరద్‌పవార్ వ్యూహాలను గౌరవిస్తారన్నారు. అందువల్లనే ఇపుడు శరద్‌సాబ్‌తో కలిసివెళతామని నాయకులు వస్తున్నారన్నారు.

నాయకుల వలసలపై ఎన్సీపీల్లో గుసగుసలు కూడా పెరిగాయి. అయితే పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెపుతామన్నారు. అజిత్ పవార్ బిజెపి, షిండే శివసేనలతో కలిసి వెళ్లడమే లోక్‌సభ ఎన్నికల్లో ఆయనపార్టీకి విఘాతం కలిగింది. ఆయన ఇపుడు డిప్యూటి ముఖ్య మంత్రి అయినా లోక్‌సభలోమాత్రం ఒకేఒక్క స్థానంతో ఉన్నారు. ఈ సంక్షోభ సమయంలో అజిత్‌పవార్‌కు అసెంబ్లీ ఎన్నికలు నెగ్గుకురావడం ఒక పెద్ద సవాల్ వంటిదేనని చెప్పాలి.




ఉత్తరాఖండ్‌లోని చంపావత్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండ చరియలు భారీగా విరిగిపడిన దృశ్యం

# పరీక్ష కేంద్రాల వారీగా 'నీట్' ఫలితాలు ప్రకటించండి

## ఎన్టీయేకు సుప్రీం ఆదేశాలు, తిరిగి 22కి వాయిదా



**న్యూఢిల్లీ, జులై 18:** నీట్, యుజి పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్టీఎను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. నీట్, యూజి సంబంధిత పిటిషన్లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగల మని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవలం పాట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే గుజరాత్‌లో అలాంటి దేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్‌లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా?లేదా ఇతర కేంద్రాలు, దేశ వ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించకుండా ఉంచాలని తెలిపింది.



# అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్ - జోబైడెన్ హింట్!

**వాషింగ్టన్, జులై 18:** అమెరికా అధ్యక్ష ఎన్నికల నుంచి జో బైడెన్ తప్పుకోవాలనే డిమాండ్ వస్తున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. అధ్యక్షపదవికి అర్హురాలు అంటూ బైడెన్ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో, అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకుంటున్నారనే చర్చ మొదలైంది. కాగా, తాజాగా అధ్యక్షుడు జో బైడెన్ నేషనల్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ కలర్డ్ పీపుల్స్ (ఎన్ఎఎసిపి) అన్వాల్ కన్వేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ.. కమలాహారిస్ కేవలం గొప్ప ఉపాధ్యక్షురాలు మాత్రమే కాదు. ఆమె అమెరికా ప్రెసిడెంట్‌కూడా కావచ్చు అనిచెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు విన్న డెమొక్రాట్స్ ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టారు. ఇక బైడెన్ వ్యాఖ్యలపై రాజకీయంగా చర్చ మొదలైంది.

ఇదిలా ఉండగా.. ఇటీవల ట్రంప్‌తో భేటీ సందర్భంగా బైడెన్ తేలిపోవాలి. దీంతో, బైడెన్ అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలని డెమొక్రటిక్ పార్టీలోనే కొందరునేతలు వ్యాఖ్యలు చేశారు. బైడెన్ స్థానంలో కమలాహారిస్‌కు అవకాశం ఇవ్వాలని మరికొందరు వ్యాఖ్యలు చేశారు. ఇక పలు సర్వేల్లో ట్రంప్‌కు పోటీగా కమలా హారిస్ బెటర్ అనే ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. సిఎన్ఎన్ సర్వేల్లో కమలాహారిస్‌కు 45 శాతం ఓట్లు రాగా ట్రంప్‌కు మాత్రం 47 శాతం ఓటింగ్ వచ్చింది.

# ఉష చిలుకూరి మూలాలు ఉయ్యూరులోనే!

## అమెరికా వైస్ అభ్యర్థి సతీమణిపై నెటిజన్ల ఆరా..



**న్యూఢిల్లీ,జులై 18:** అమెరికా ఉపాధ్యక్షపదవికి ఓహియో సెనేటర్ జెడీవాన్స్ పేరును రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ప్రకటించగానే ఆయన భార్య ఉష చిలుకూరి వాన్స్ పేరు ఇపుడు అమెరికాలోనే కాకుండా భారత్‌లో కూడా మారుమోగుతోంది. ఆమె వంశవృక్షంపై పలువురు ఆరా తీస్తున్నారు. ఉష చిలుకూరి కృష్ణా జిల్లా ఆడపడుచు. ఆమె మూలాలు ఉయ్యూరు మండలం సాయిపురం గ్రామంలో ఉన్నాయి. ఉషకు తాతవరుసఅయిన చిలుకూరి రామ్మోహనరావు కుటుంబం ప్రస్తుతం ఇక్కడ నివసిస్తోంది. ఉష పూర్వీకులు కృష్ణా జిల్లానుంచి దశాబ్దాల కిందటే ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. సాయిపురంలో 18వ శతాబ్దంలో చిలుకూరి బుచ్చిపాపయ్యశాస్త్రి నివసించారు. ఆయన సంతానమే శాఖోపశాఖలుగా మారి ఉషవరకూ విస్తరించింది. ఆమె ముత్తాత వీరావధాన్లు, ఆయనకు రామశాస్త్రి, సూర్యనారాయణశాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణమూర్తి అని ఐదుగురు సంతానం. వీరిలో రామశాస్త్రి ఎప్పుడో మద్రాసు వెళ్లిపోయారు ఐఐటి మద్రాసులో ఆయన ప్రొఫెసర్. ఆయనభార్య బాలాత్రిపురసుందరి, వీరికి అవధాని, నారాయణశాస్త్రి, రాధాకృష్ణ ముగ్గురు కుమారులు. శారద కుమార్తె. ముగ్గురు కుమారులూ అమెరికాలో స్థిరపడగా శారద చెన్నైలో ఉంటున్నారు. రాధాకృష్ణ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేసారు. శాన్‌డియాగో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. ఆయన పామర్రుకు చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరి సంతానమే ఉష. సాయిపురానికి చెందిన రామ్మోహనరావు మాట్లాడుతూ ఉషతాత రామశాస్త్రి చిన్నసోదరుడు గోపాలకృష్ణశాస్త్రి తాను తోడల్లుళ్లం అని ఒక ఇంటి ఆడపడుచులనే వివాహాలుచేసుకున్నామని వివరించారు. ఇటీవలే తమ వంశవృక్షం రూపొందించినట్లు కూడా ఆయన చెప్పారు. ఉషకు విశాఖపట్నంలో ఇప్పటికీ బంధువులున్నారు. 90 ఏళ్లవయసులోనూ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతోపాటు పరిశోధనలుచేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరస అవుతారు. శాంతమ్మభర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి. తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన కొన్నేళ్లక్రితం మరణించారు. సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరుడు రామశాస్త్రి ఆయన కుమారుడు రాధాకృష్ణ శాస్త్రి సంతానమే ఉష.చెన్నైలో వైద్యురాలిగా ఉన్న ఉష మేనత్త శారద తాము వాన్స్ ఉషల వివాహానికి కూడా వెళ్లామని గుర్తుచేసుకున్నారు. మాబంధువులు అమెరికాలో వివిధ సంస్థల్లో ఉన్నతస్థానాల్లో పనిచేస్తున్నారు. ఉష దంపతులు ఈస్థాయికి వెళ్లారని తెలియగానే సంతోషంగా గర్వంగా అనిపించింది. నా ఆశీస్సులు వారికిఎప్పుడూ ఉంటాయిఅని శాంతమ్మ అన్నారు. ఎన్నికల తర్వాత వాన్స్ దంపతులను విశాఖకు ఆహ్వానిస్తామని 98 ఏళ్లప్రొఫెసర్ శాంతమ్మ చెపుతున్నారు. గత ఏడాదివరకూ విశాఖపట్టణం నుంచి విజయనగరంలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బోధనలు చేసేందుకువెళ్లేవారు. ప్రస్తుతం పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకురాలిగా ఉన్నారు.

# చాందిపుర వైరస్ బాధితుల ఆరోగ్యం విషమం

## మరో నాలుగేళ్ల బాలిక వైరస్‌బారిన పడి మృతి

**అహ్మదాబాద్,జులై 18:** గుజరాత్‌లో ప్రబలుతున్న చాందిపుర వైరస్ మరో నాలుగేళ్ల బాలికను బలితీసుకుంది. ఇప్పటికే ఆరుగురు ఈ వైరస్ బారినపడి మృతిచెందగా మరో 14 మందికి ఈ వైరస్ సోకడంతో వారంతా ఆసుపత్రుల్లోచేరి విషమపరిస్థితుల్లో ఉన్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో 29 కేసులు చాందిపుర వైరస్ సోకినట్లు నమోదయ్యాయయని, ఈ వైరస్‌కు జ్వరం, ఫ్లువంటి లక్షణాలే ఉంటాయని, తీవ్రస్థాయిలో మెదడులో మంటలు మండుతున్నట్లు అనిపిస్తుంది అంటే ఎన్‌సెఫలి టిస్ తరహా లక్షణాలు పెరుగుతాయని అన్నారు. ఆరవల్లి జిల్లాలోని మోటాకంథారియా గ్రామంలో నాలుగేళ్ల బాలికనుంచి నమూనాలు సేకరించామని సబర్‌కాంత జిల్లాలోని హింత్‌నగర్ ఆసుపత్రిలో ఈ బాలిక చనిపోయిందని జిల్లా ఆరోగ్యధికారి సిడిహెచ్ఒ రాజ్ సుతారియా చెప్పారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన ఒకరోగికి ఈ వైరస్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగానే చనిపోయినట్లు ఆయన చెప్పారు. మరో 12కేసులు తీవ్రస్థాయిలో ఉన్నాయని, సబర్‌కాంతలో రెండు, ఆరవల్లిలో రెండు, వమిసాగర్‌లో ఒకటి, మెహసానాలో ఒకటి, రాజ్‌కోట్‌లో రెండు, సురేంద్రనగర్‌లో ఒకటి, అహ్మదాబాద్‌లో ఒకటి, మోర్బిలో రెండు, జిఎంసిలో ఒకటి చొప్పున ఉన్నట్లు తేలింది. మొత్తం 29 కేసులు అనుమానంగా నమోదయితే వీటిలో 15 కేసుల్లో వైరస్ ఉన్నట్లు తేలింది. తాజాగా ఒకరు చనిపోవడంతో మృతులసంఖ్య ఏడుకుపెరిగింది.

# ట్రంప్‌ను ఓడించడం నీవల్ల కాదు బైడెన్

## నేరుగా ఫోన్ చేసి చెప్పిన నాన్సీపెలోసీ!



**వాషింగ్టన్, జులై18:** జోబైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని సొంతపార్టీ కీలక నేతలే డిమాండ్లను తీవ్రం చేశారు. తాజాగా డెమొక్రటిక్ సీనియర్ నాన్సీ పెలోసీ ఆయనకు ఫోన్ చేసి మరీ రేసు నుంచి వైదొలగాలని కోరినట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌పై సొంత పార్టీ నుంచే ముప్పేటలా ఒత్తిడి పెరిగిపోతోంది. డెమొక్రటిక్ పార్టీ సీనియర్ నేత, మాజీ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ కూడా బైడెన్‌పై నేరుగా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అమెరికా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఆమె నేరుగా బైడెన్‌కే ఫోన్ చేసి.. 2024లో నువ్వు ట్రంప్‌ను ఓడించలేవని ఎన్నికల సూచనలు వెల్లడిస్తున్నాయి' అని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో పాటు 81 ఏళ్ల బైడెన్ కనుక అధ్యక్ష రేసులో కొనసాగితే .. నవంబర్ ఎన్నికల్లో ప్రతినిధుల సభలో కూడా డెమొక్రాట్ల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆంగ్ల పత్రిక సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది.

మరోవైపు బైడెన్‌మాత్రం తాను చూసిన పోలింగ్ అంచనాలు మొత్తం తనకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నట్లు ఆ కథనంలో వెల్లడించారు. ఇప్పటికే బైడెన్ అభ్యర్థిత్వంపై ఒబామాతో కలిసి గతవారం పెలోసీ ప్రైవేటుగా పలువురి వద్ద ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసందే. డెమొక్రాట్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం మార్పుపై మాట్లాడిన పెద్ద నేతల్లో పెలోసీ నాలుగో వారు.

సెనేట్ నేత చాక్ స్క్యూమర్ కూడా బైడెన్ వైదొలగాలని గత వారం డిమాండ్ చేసినట్లు కథనాలొచ్చాయి. కాలిఫోర్నియా డెమొక్రటిక్ ప్రతినిధి ఆడమ్ షిఫ్ కూడా బైడెన్ రేసు నుంచి వెనక్కి తగ్గాలని కోరారు. ఈ ప్రకటనతో పార్టీ ప్రతినిధి తొలిసారిగా బహిరంగంగా పిలుపు నిచ్చినట్లు అయింది. 'నవంబర్‌లో జరుగనున్న అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌ను బైడెన్ ఓడించగలరా అనేది నాకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది.పోటీ నుంచి తప్పుకోవాలా .. వద్దా అనే నిర్ణయాన్ని ఆయన మాత్రమే తీసుకోగలరు' అని షిఫ్ పేర్కొన్నారు.మరోవైపు జోబైడెన్‌కు కొవిడ్ సోకినట్లు తేలింది. దీంతో ప్రస్తుతం ఏకాంతంలో ఉన్నారు.





# జ్యోతిర్మఠ్ స్వామీజీ వ్యాఖ్యలపై ఎంపి కంగనా ఫైర్!

**న్యూఢిల్లీ,జులై 18:** మహారాష్ట్రలోని ఎంవిఎ కూటమిలోని థాకరే శివసేనకు మద్దతుగా జ్యోతిర్మఠ్ స్వామీజీ స్వామి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి చేసినవ్యాఖ్యలను ఎంపి కంగనారనౌత్ తీవ్రంగా ఖండించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను విశ్వాసఘాతకుడు అన్నట్లు మాట్లాడారని, ఇలాంటి వ్యాఖ్యలతో మొత్తం హిందూ సెంటిమెంట్లనుకూడా స్వామీజి అవమానించారని బిజెపి ఎంపి కంగనారనౌత్ ధ్వజమెత్తారు. షిండేనుద్దేశించి జ్యోతిర్మఠం శంకరాచార్యలు ఎవరైతే విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారో వారు హిందువులు కానేకాదని అన్నారు. మనమంతా హిందువులమని సనాతన ధర్మాన్ని పాటించేవారమని పాపపుణ్యాలను విశ్వసిస్తామని, వీటన్నింటికంటే విశ్వాసఘాతకం అనేది అతిపెద్ద పాపం వంటిదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో ఇపుడు అదే జరిగిందని స్వామీజీ పేర్కొన్నారు థాకరేకు విశ్వాసఘాతుకం జరిగిందని, మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేంతవరకూ ఈ బాధ మనలో తగ్గదనికూడా చెప్పినట్లు స్వామీజీ అన్నారు. మహారాష్ట్ర ప్రజలు ఈ విశ్వాసఘాతుకాన్ని సహించలేదని, అందుకే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి 30స్థానాలు ఇచ్చారని, అదే ఎన్డీయేకు 21స్థానాలు మాత్రమే ఇచ్చారన్నారు. రాజకీయాలతో మాకు సంబంధం లేదని, హిందూత్వంలో నమ్మకద్రోహం క్షమించరానిదని ఆమోదించలేనిదని శంకరాచార్య అన్నారు. అయితే స్వామీజీ వ్యాఖ్యలను కంగనా రనౌత్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ నాయకులు రాజకీయాలు చేయకపోతే గోల్‌గప్పాలు అమ్ముతారా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోనే కూటములు, ఒప్పందాలు అనేవి ఉంటాయని రాసి ఉందని, కాంగ్రెస్ పార్టీ 1907లో చీలిందని, మళ్లీ 1971లో కూడా చీలిందని ఆమె తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై గుర్తుచేసారు. స్వామి శంకరాచార్య హిందూ సెంటిమెంట్లకు విఘాతం కలిగించారని షిండేను నమ్మకద్రోహి, విశ్వాసఘాతకుడని చెప్పి హిందూయిజంపై దెబ్బకొట్టారని చెప్పిన ఆమె స్వామీజి హిందూ మతాన్ని అవమానించారని దెప్పిపొడిచారు.



# మాల్‌కు ఏడు రోజులు తాళం..

## రైతుకు అవమానంపై కర్ణాటక చర్యలు

**బెంగళూరు, జులై 18:** పంచెకట్టుతో వచ్చిన ఓ అన్నదాతను బెంగళూరులోని ఓ మాల్‌లోకి రానివ్వకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఏడు రోజుల పాటు మాల్‌ను మూసివేయాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవర్తన వ్యక్తి గౌరవానికి భంగం కలిగించడం కిందికే వస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మాగడి రోడ్డు జిటి మాల్‌లోని మల్టీప్లెక్స్ లో కుమారుడితో కలిసి సినిమా చూసేందుకు వచ్చిన హవేరికి చెందిన ఫకీరప్ప అనే రైతును అక్కడి కాపలాదారు గోపాల్ అడ్డుకున్నాడు. పంచెకట్టుకుని వచ్చిన ఆయన్ను లోపలికి అనుమతించలేదు.

ఈ ఘటనపై రైతు సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. మాల్ యాజమాన్యం క్షమాపణలు చెప్పకపోతే, పంచెకట్టుతో వేల మంది రైతులు వచ్చి మాల్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. దాంతో దిగొ చ్చిన మాల్ యాజమాన్యం రైతుకు శాలువా కప్పి సత్కరించింది. అందరి ముందు క్షమాపణలు కోరింది. ఇకపై ఇటువంటి పొరపాటు చేయబోమని ప్రకటించింది.

# బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు

## పర్యటనలకు వెళ్లొద్దని భారతీయులకు సూచన



**ఢాకా,జులై 18:** ఉద్యోగాల్లో కోటాపై బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడి భారతీయులకు ఇండియన్ ఎంబసీ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాల వద్దని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని సంస్కరించి.. ప్రతిభకు పట్టం కట్టాలని డిమాండు చేస్తూ బంగ్లాదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో గత కొన్ని రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవి కాస్తా హింసాత్మకంగా మారిన నేపథ్యంలో అక్కడి దేశ పౌరులకు భారత ఎంబసీ గురువారం అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణాలను తగ్గించుకోవాలని సూచించింది.'బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో భారత కమ్యూనిటీకి చెందిన పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. అనవసర ప్రయాణాలు చేయొద్దు. బయటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఎదురైతే సాయం కోసం వెంటనే హైకమిషన్, అసిస్టెంట్ కమిషన్స్‌ను సంప్రదించండి' అని ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. 24 గంటల ఎమర్జెన్సీ నంబర్లను కూడా విడుదల చేసింది. ప్రస్తుత కోటా విధానం ప్రకారం.. 1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో అశువులు బాసిన వారి పిల్లలకు, మనవళ్లు, మనవరాళ్లకు 30 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 10 శాతం స్థానిక పరిపాలన జిల్లాల వారికి, 10శాతం మహిళలకు, 5శాతం మైనారిటీ తెగల వారికి, 1శాతం దివ్యాంగులకు ఇస్తున్నారు. ఈ పద్ధతిని సంస్కరించి.. ప్రతిభ ఆధారంగా మొదటి, రెండోశ్రేణి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయాలని డిమాండ్ చేస్తూ బంగ్లాదేశ్‌లోని ప్రధాన నగరాలైన ఢాకా, రాజ్‌షాహీ, ఖుల్నా, చత్తోగ్రాంలలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. దీనికి ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఆందోళనకారులకు, వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అధికార అవామీలీగ్ పార్టీ విద్యార్థి సంఘాల నేతలకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందగా 100 మందికి పైగా గాయపడ్డారు. దీంతో పారామిలిటరీ బలగాను రంగంలోకి దించి దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

# భారత్ శక్తిమంతమైన దేశం..

## వారి ప్రజల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం: రష్యా

**న్యూయార్క్, జులై 18:** బయటి శక్తుల ప్రభావం లేకుండా దేశ ప్రయోజనాలు, తమ భాగస్వాములను స్వయంగా నిర్దేశించుకోగల శక్తిమంతమైన దేశం భారత్ అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అన్నారు. మాస్కోతో ఉన్న చమురు సహకారం వల్ల భారత్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని తెలిపారు. ఇటీవల ప్రధాన మంత్రి మోడీ రష్యా పర్యటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కొట్టిపారేశారు.

రష్యా ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి అధ్యక్ష హోదాలో ఉంది. ఈ నేపథ్యంలో వివిధ సమావేశాలకు అధ్యక్షత వహించేందుకు లావ్రోవ్ న్యూయార్క్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మోడీ రష్యా పర్యటన, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై వస్తున్న విమర్శల గురించి విలేకరులు ఆయన వద్ద ప్రస్తావించగా పైవ్యాఖ్యలు చేశారు. మోడీ ఈ నెల 8, 9 తేదీల్లో రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపిన ఆయన పలు ద్వైపాక్షిక అంశాలపై సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

భారత్ చమురు అవసరాల గురించి విదేశాంగ మంత్రి జైశంకర్ గతంలోనే స్పష్టంగా వివరించారని ఈ సందర్భంగా లావ్రోవ్ గుర్తు చేశారు. ఏయే దేశాలు రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నాయో.. అది కాలానుగుణంగా ఎంతమేర పెరిగిందో ఆయన గణాంకాలతో సహా వివరించినట్లు స్పష్టం చేశారు.

## రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రైతన్నకు రుణ విముక్తి, తెలంగాణ ప్రగతికి నాంది అని రుణమాఫీ అంటూ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. గురువారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్షలోపు పంటరుణాలను మాఫీ చేసిందన్నారు. వ్యవసాయశాఖ రుణమాఫీ నిధుల విడుదల కాగా, నేరుగా బ్యాంకు ఖాతాల్లో డబ్బుల్లో జమ కావడంపై మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అన్నారు. పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం నెలన్నర రోజుల్లోనే చేసి చూపించిందన్నారు. రూ.లక్షలోపు రుణమాఫీ అయినా సందర్భంగా రైతు లోకానికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సీతక్క ప్రకటించారు. కర్షకుల కష్టసుఖాలు తెలిపిన రైతు ప్రభుత్వాం మాది అన్నారు. అందుకే వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామిని నిలబెట్టుకున్నామన్నారు. దేశచరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్నదాతలకు ఏక కాలంలో రెండు లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసుకుంటున్న శుభసందర్భం ఇది అన్నారు. లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటికే రూ.1లక్షల జమ కావడంతో వారంతా రుణ విముక్తులయ్యారు. యావత్ తెలంగాణ రైతాంగం రుణమాఫీ పండగ చేసుకుంటుందని సీతక్క అన్నారు.

## రైతు రుణమాఫీ అమలు చరిత్రాత్మకం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ అమలు చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసిన చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముందుగా గురువారం రూ.లక్ష రుణమాఫీ చేశామనీ, ఆ తరువాత రూ.2 లక్షల మాఫీ జరుగుతుందన్నారు. దీంతో మొత్తం రైతాంగానికి రుణమాఫీ పూర్తవుతుందన్నారు. రైతు రుణమాఫీ పొందిన వారందరికీ శుభాకాంక్షలనీ, వాళ్లంతా తెలంగాణ ఈ దేశ నిర్మాణంలో తెలంగాణ వ్యవసాయ రంగంలో ప్రధాన భూమిక పోషించాలని కోరారు.

**మంత్రి పొన్నంతో కెకె భేటీ**

తెలంగాణ సచివాలయంలో మంత్రి పొన్నంతో సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు భేటీ అయ్యారు. వారిద్దరూ పలు అంశాలపై చర్చించారు.

## నిరుద్యోగుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళతా

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్ (బేగంపేట,) జులై 18, ప్రభాతవార్త :** నిరుద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, సానుకూలమైన ప్రకటన వచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. నగరంలోని బేగంపేట టూరిజం ప్లాజాలో నిరుద్యోగులతో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, చరణ్ కౌశిక్, లోకేష్ యాదవ్, బలలక్ష్మి, దయాకర్ ఇతర ముఖ్య నాయకులతో కల్సి సమావేశమైన బల్మూరి నిరుద్యోగుల డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ డీఎస్సీ గ్రూప్ 2 పరిక్షల మధ్య కొద్ది వ్యవధి ఉందన్నారు. అయితే అవి ఉద్దేశపూర్వకంగా ఇచ్చిన తేదీలు కావని చెప్పారు.గ్రూప్ 2 పరిక్షలపై సానుకూలమైన ప్రకటన వచ్చేలా చూస్తామని,త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.నిరుద్యోగులు చెప్పిన సమస్యలు విన్నామని అయితే యువకులు మరోసారి డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలని కోరారని అన్నారు. నిరుద్యోగుల కోరిక మేరకు ఆ రోజు టెట్ నిర్వహించామని తెలిపారు.అయితే అప్పటికే టీజీపీఎస్సీ పరిక్షలకు డేట్స్ ఇవ్వడంతో డీఎస్సీ గ్రూప్ 2 పరిక్షలు వారం రోజుల వ్యవధి లోనే వచ్చాయని వివరించారు.ఇది న్యాయమైన డిమాండ్ కాబట్టి తాను ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వారి సమస్యను విన్నామని, రానున్న రోజుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా వచ్చే అసెంబ్లీ సమావే శాల్లో 80వేల పుస్తకాలు చదివిన వ్యక్తితో బీజేపీ నాయకులతో చర్చించి నిరుద్యోగులకు శాశ్విత పరిష్కారం చూపిస్తామని తెలిపారు.అసెంబ్లీలో అందరిముందు కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులపట్ల ఉన్న చిత్తశుద్ధి చాటుకునేలా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామ న్నారు

# పల్లెల్లో పంట రుణమాఫీ సంబురాలు



మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

## ఓరుగల్లులో కాంగ్రెస్ భారీ బహిరంగసభ

### కృతజ్ఞతగా రాహుల్‌ను ఆహ్వానిస్తాం: సిఎం రేవంత్‌రెడ్డి

**హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** ఎన్నో ఉద్యమాలకు, ఎన్నో భారీ బహిరంగ సభలకు నిలయమైన ఓరుగల్లు వేదికగా రాష్ట్రంలో పంట రుణమాఫీ జరుగుతున్న నేపథ్యంలో అతి త్వరలోనే రాహుల గాంధీని ఆహ్వానించి ఓరుగల్లులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు మొదటి విడుతగా రూ.లక్షను రైతుల ఖాతాల్లో తెలంగాణ ప్రభుత్వం జమ చేసింది.

అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను ఉద్దేశించి సందేశాలను ఇవ్వగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాలలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడగా రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రాలలో టీవీల ద్వారా దృశ్యశ్రావణ మాధ్యమాల ద్వారా రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని తిలకించారు. కాగా నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో, గ్రామాలలో సైతం పల్లెల్లో అన్నదాతలు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా మంత్రుల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నియోజకవర్గాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు చేశారు. కొన్ని నియోజకవర్గాల మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను చేతబూని బైక్ ర్యాలీలు భారీ ఎత్తున నిర్వహించారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోనే 12 నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనలు, సదస్సులు నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలుతో పాటు అప్పుల్లో కూరుకుపోయిన అన్నదాతలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటున్న ఆవశ్యకత గురించి ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులకు సందేశాన్ని ఇచ్చారు.

# ఏం సాధించారని సంబురాలు చేసుకుంటున్నారు?

### రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా?

### రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేసినందుకా?

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రుణమాఫీ అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను తప్పిందని, గత ఎన్నికల్లో రూ.2లక్షలలోపు రుణాలు తీసుకున్న రైతులందరికి రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కొర్రీలు, మీద కొర్రీలు పెడుతూ కొద్ది మందికే రుణమాఫీ చేయడం దుర్మార్గం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒకనప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 39లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదరు చూస్తుంటే వారిలో 11 లక్షల మందికి మాత్రమే రుణమాఫీని వర్తింప చేయడం అన్యాయం అన్నారు. ఈ లెక్కన నూటికి 70శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించకపోవడం దారుణం. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాల మొత్తం రూ.64వేల కోట్లకుపైమాటే అన్నారు. అందులో 10వ వంతు మాత్రమే చెల్లించి సంబురాలు చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అయినా సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఏం సాధించారని సంబురాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్న దాతలను గోసపెట్టినందుకా? రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేసినందుకా? నూటికి 70శాతం మంది రైతులకు క్షోభ మిగిల్చిలా నిర్ణయం తీసుకున్నందుకా? అంటూ ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న డ్రామా తప్ప రైతులపట్ల ఆ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. రూ.లక్ష రూపాయల రుణాలు తీసుకున్న వారు 39లక్షల మంది మాత్రమే ఉన్నారని, మిగిలిన వారికి రుణమాఫీ చేయకపోవడానికి కారణాలుచెప్పాలన్నారు.



గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రెండు విడతలలో కలిపి గత యేడాది 70లక్షల మంది రైతులకు రూ.15వేల కోట్ల ఖర్చు చేసింది. కాంగ్రెస్ ఇచ్చిన హామి ప్రకారంన రాష్ట్రంలో 14లక్షల కౌలు రైతు కుటుంబాలు 10లక్షలకుపైగా కూలీల కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరితో కలిసి రైతు భరోసా కింద రైతులకు, కౌలురైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేల చొప్పున చెల్లించాలంటే రూ.20వేల కోట్లకుపైగా నిధులు అవసరం అన్నారు. ఇచ్చిన హామి ప్రకారం ఆ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయకుండా ఎగ్టొటి అందులో మూడవవంతు నిధు లను రుణమాఫీకి మళ్లించి గొప్పలు చెప్పు కుంటూ సంబురాలు చేసుకోవడం సిగ్గు చేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షలలోపు రైతులు తీసుకున్న అప్పులన్నింటిని అసలు,వడ్డీతో సహా మొత్తాన్ని చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధిఉన్నా నిబంధనలు, కొర్రీలు పేరుతో ఇబ్బంది పెట్టకుండా బ్యాంకుల నుంచి తీసుకున్న ఆయా రుణాల మొత్తాన్ని చెల్లించి డిఫాల్టర్ల జాబితా నుంచి రైతులను తొలగించి కొత్తగా రుణాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.

# నేడు ఎప్ సెట్-2024 మొదటి విడత సీట్ల కేటాయింపు

### ముగిసిన వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ

### కౌన్సెలింగ్ కోసం 99,170 మంది దరఖాస్తు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా నేడు మొదటి విడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. మంగళవారంతో వెబ్ ఆప్షన్ల గడువు ముగిసిన నేపథ్యంలో.. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకి నేడు సీట్ల కేటాయింపు జరగనుంది. రాష్ట్రంలో అదనపు సీట్ల కేటాయింపు నేపథ్యంలో వెబ్ ఆప్షన్లకి అదనంగా 15 నుంచి 17 వరకు పొడిగించిన విషయం తెలిసిందే. గడువు ముగిసే నాటికి సుమారు 91వేల మందికిపైగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్లు తెలుస్తోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి ఈ నెల 12తో గడువు ముగిసింది.

గడువు ముగిసే సమయానికి 99,170 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ఈ నెల 8 నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. 95,383 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకి నేడు సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో 1,01,661 ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 72,741 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. సుమారు 178 కాలేజీల్లో ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.

# లారీ డ్రైవర్‌పై జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్సై అత్యుత్సాహం

### చేయిచేసుకొని దుర్భాషలు

**హైదరాబాద్ (దుండిగల్), జులై 18, ప్రభాతవార్త:** రోడ్డు పక్కన వాహనాలు నిలిపినందుకు చాలనాలు వేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు వారిపై అనుచితంగా ప్రవర్తించడం పట్ల ప్రజలు తీవ్రంగా మండి పడుతున్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అధికారి వ్యవహారశైలిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తున్నామంటూ ఉన్నతాధికారులు పేర్కొంటున్నప్పటికి క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదు. వాహనదారులు తప్పు చేస్తే జరిమానాలు విధించాల్సింది పోయి నోటికి వచ్చినట్లు బూతుపురాణం ఎత్తుకుంటున్నారు.



లారీడ్రైవర్ కాలర్ పట్టుకున్న ట్రాఫిక్ పోలీసులు

ఇందుకు జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్సై యాదగిరి ఓ లారీ డ్రైవర్ పట్ల ప్రవర్తించిన తీరు నిదర్శనంగా పేర్కొనవచ్చు. వివరాల్లోకి వెళితే.. గండిమైసమ్మ నర్సాపూర్ రహదారిలో నో పార్కింగ్ ప్రాంతంలో ఒక లారీ సాంకేతిక సమస్యతో నిలిచిపోయింది. అదే ప్రాంతంలో వాహనదారులు ట్రాఫిక్ చలనాలు విధిస్తున్న ఎస్సై యాదగిరి సదరు లారీ ఇక్కడ ఎందుకు నిలిపారు అంటూ తన సిబ్బందిని అడిగాడు. దీంతో డ్రైవర్ వచ్చి ఎస్సై యాదగిరికి సాంకేతిక సమస్య రావడంతో నిలిచిపోయింది సార్ అనే చెబుతున్న ఏమాత్రం వినకుండా డ్రైవర్‌పై చేయి చేసుకున్నాడు. అంతటితో ఆగకుండా నోటికి వచ్చినట్లు(రాయలేని విధంగా) అతన్ని తిడుతూ స్టేషన్‌కు తరలించండి అంటూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాడు. నిబంధనలు ఉల్లంఘిస్తే చలానాలు వెయాలని కానీ ఇలా డ్రైవర్‌పై చేయి చేసుకోవడం, తీవ్ర పదజాలంతో దూషించడం సరికాదని కొందరూ, సదరు ఎస్సైపై తగిన చర్యలు తీసుకోవాలని కొందరు అభిప్రాయపడ్డారు.

**స్పందించిన ఉన్నతాధికారులు.. ఎస్సై బదలీ**

లారీ డ్రైవర్‌పై చేయి చేసుకోవడంతో పాటు దుర్భషలాడిన ఎస్సై యాదగిరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు నెటిజన్లతో పాటు మాజీమంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈఘటనపై ఉన్నతాధికారులు స్పందించారు. ఎస్సై యాదగిరిని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ నుండి బదలీచేసి హెడ్‌కార్వర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

# పిడుగుపాటుకు అన్నదమ్ములు మృతి

### అపస్మారక స్థితిలో మరోఇద్దరు

**దమ్మపేట రూరల్, జులై 18, ప్రభాతవార్త :** మండలంలో గురువారం ఒక్కరోజు విస్తారంగా కురిసిన భారీవర్షాలకు ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సోదరులు మృత్యువాత పడ్డారు. మెరుపులు, ఉరుములతో కూడిన వర్షానికి పిడుగుపాటుకు బొర్రా చందు (13), బొర్రా సిద్దు (15) అక్కడికక్కడే తల్లిదండ్రుల ఎదుట తుదిశ్వాస విడిచారు. అప్పటి వరకూ తల్లిదండ్రులతో వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబానికి బాసటగా ఉన్న ఆ ఇద్దరూ ఆ కుటుంబంలో ఇక లేరనే వార్తను తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఆదివాసీ గిరిజన గ్రామం ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయింది. వీరితో పాటుగా ప్రక్కనే ఉన్నసున్నం తిరుపతిరావు, గడ్డం దుర్గమ్మ అను మరో ఇద్దరు పిడుగు షాక్‌తో అపస్మారక స్థితిలోకి వెళ్లగా కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి వారిని తరలించారు. గ్రామస్థులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జమేదారు బంజర గ్రామానికి చెందిన బొర్రా మల్లేశు, నాగమణి దంపతులకు చందు, సిద్దు అను ఇద్దరు కుమారులు న్నారు. కాగా పెద్దకుమారుడు కుటుంబానికి ఆసరాగా ఉండటంకోసం తన చదువును పూర్తిగా మానివేసి తల్లిదం డ్రులకు చేయూతగా ఉంటున్నాడు. తన సోదరుడు స్థానికంగా ఉన్న పాఠశాలలో 5వ తరగతి చదువుచున్నాడు. వర్షాల కారణంగా పాఠశాలకు వెళ్లకుండా తల్లిదండ్రులకు బాసటగా ఉండాలని ఇంటివద్దనే ఉన్నారు. స్థానికంగా ఉన్న పుల్లయ్య చెరువు సమీపంలో వ్యవసాయపనులకు తల్లిదండ్రులు వెళ్లగా వారితోపాటు ఆ ఇద్దరూ కూడా వెళ్లారు. భారీ మెరుపులు, ఉరుములకు తల్లిదండ్రుల కళ్లు చీకట్లు కమ్ముకున్నాయి. అమ్మా అంటూ పెద్దశబ్దం రావడంతో కళ్లుతెరిచి చూసే సరికి తన ఇద్దరు కుమారులు ఒక్కసారిగా విగత జీవులుగా పడిఉన్నారు.

# భారీ ఆదాయం లక్ష్యంగా రవాణాశాఖ కార్యాచరణ

### త్వరలో ఉన్నతస్థాయి సమావేశం

### కొత్త ఎంవిఐల శిక్షణ వ్యవధి పెంచే యోచన

### చెక్‌పోస్టులు ఎత్తివేసే అవకాశం

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణ రవాణా శాఖ భారీ ఆదాయం సముపార్జించడమే లక్ష్యంగా సంస్కరణలు ప్రవేశపెట్టనుంది. ఇతర రాష్ట్రాలలో రవాణా శాఖ అమలు చేస్తున్న విధివిధానాలపై ఇటీవలే పలు రాష్ట్రాలలో అధ్యయనం చేసి వచ్చిన అధికారుల బృందం నివేదికను రవాణా శాఖకు అందజేశారు. ఈ నివేదికను కూలంకశంగా పరిశీలించి తెలంగాణలో అమలుకు గత సాధ్యాసాధ్యాలపై త్వరలోనే ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలి సింది. రవాణా శాఖ అమలు చేయనున్న సంస్క రణలలో భాగంగా అవినీతి, అక్రమా లకు అడ్డాలుగా మారిన చెక్‌పోస్టులకు మంగళం పాడే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి రూ.8478 కోట్ల భారీ రాబడి లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ శాఖ రాబడిపరంగా చూస్తే దక్షిణాది 5 రాష్ట్రాలు సాధిస్తున్న ఆదాయంలో తెలంగాణ 4వ స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలలో అధ్యయనం చేసిన అధికారులు ఆదాయం పెంపునకు మెరుగైన విధానాల అమలుకు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా త్వరలో రవాణా శాఖకు కొత్తగా 110 ఎంవీలు రానున్నట్లు సమాచారం. కొత్తగా నియమితులైన ఎంవీఐలకు గతంలో మూడు నెలల పాటు మాత్రమే శిక్షణ ఇచ్చేవారు. ఇకపై కొత్తగా నియమితులయ్యే వారికి ఈ వ్యవధిని పెంచనున్నారు. దీంతో పాటు వారి సామర్థ్యం పెరిగి బకాయిలు, పన్ను వసూళ్ల రూపంలో వారి ఆదాయం మెరుగవుతుందని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వానికి రాబడి సమకూర్చే కీలక శాఖల్లో ఒకటైన రవాణా శాఖకు 2022 23లో రూ.5,345 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్దేశించగా, అంతకు రూ.1000 కోట్లకు పైగా అంటే రూ.6390 కోట్ల మేర ఆదాయం సమకూరింది. 2023 24లో రూ.7212 కోట్ల ఆదాయం లక్ష్యం కాగా, దాదాపు రూ.300 కోట్లు తక్కువ ఆదాయం వచ్చింది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో లైఫ్ టాక్స్ రూ.6024 కోట్లు, త్రైమాసిక పన్ను, గ్రీన్ ట్యాక్స్ రూ.75.68 కోట్లు, ఫీజులు రూ.648.10 కోట్లు, ట్రాఫిక్ చలాన్ల రూపంలో రూ.300 కోట్లు, బకాయిల వసూలు ద్వారా రూ.186.03 కోట్లు, యూజర్ చార్జీల ద్వారా రూ.159.65 కోట్లు ఆదాయం సాధించాలని ప్రభుత్వం రవాణా శాఖకు లక్ష్యంగా నిర్దేశించింది. ఇదిలా ఉండగా, తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర అధికారుల బృందం పలు రాష్ట్రాలలో పర్యటించింది. ఇందులో భాగంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహా రాష్ట్రలో బృందం అధికారులు పర్యటిం చారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. ఈ అధ్యయనంలో ఆయా రాష్ట్రాలలో అమల వుతున్న ఈ బృందం అధ్యయనం చేసింది. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయిం టెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసు కున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, ఆయా రాష్ట్రాలలో ఆర్టీవో కార్యా లయాల నిర్వహణ, పనితీరును పరిశీలించింది.

## రెండో ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

### కమిషనర్ కార్యాలయం వద్ద ఉద్యోగుల ధర్నా

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** గత 17 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసే వరకూ ఏఐటీయూసీ పోరాడుతూనే ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ వెల్లడించారు. రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలనీ, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఎన్‌హెచ్‌ఎం కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నరసింహ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వీళ్లను రెగ్యులర్ చేయాలని ఎన్నోసార్లు పోరాటం చేశామన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో జరిగిన సమ్మె సందర్భంగా ప్రస్తుత అధికారపక్ష నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉండి సమ్మె శిబిరాలను సందర్శించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కచ్చితంగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులను కలిశామనీ, చివరికి ప్రజా భవన్‌కు వెళ్లి సీఎంవోలో కూడా వినతులు ఇచ్చామన్నారు. ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందనా రాకపోడంతో ధర్నాకు దిగాల్సి వచ్చిందని చెప్పారు. రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ గత సంవత్సరంలో సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందనీ, ఇంత వరకూ ఆ కమిటీ సమావేశం కాలేదన్నారు. ఇప్పటికైనా రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలనీ, లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రామాంజనేయలు హెచ్చరించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావు తదితరులు

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాల్సిందే

### ఆగస్టు 6న పార్లమెంట్ ముట్టడి..

### 7న అఖిలపక్ష సమావేశం: ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసిల అభివృద్ధికి కేంద్రం 2లోల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న ఛలోపార్లమెంట్ ముట్టడి, 7న కానిస్టిట్యూషన్ క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు గురువారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావుతో కలిసి ఛలోడిల్లీ పోస్టర్ ఆవిష్కరించి ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ఈకార్యక్రమానికి కాంగ్రెస్, సమాజ్‌వాదిపార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, డిఎంకే, అన్నాడిఎంకే, జనతాదళ్, టిడిపి, వైసిపిలతోపాటు అన్ని ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈసందర్భంగా అన్ని రాష్ట్రాలు ద్యమాన్ని ఉధృతం చేయడంతోపాటు బిసిలకు జరిగిన అన్యాయాలపై కేంద్రప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈదేశంలో బిసిలకు అన్యాయం జరుగుతుందని ప్రపంచంలో ఏదశంలో మెజార్టీ ప్రజలు ఈవిధంగా అణచిపెట్టబడలేదన్నారు.

## ఆంధ్రా నుంచి చేపల సీడ్

### పెద్దఎత్తున సాగుతున్న అవినీతి

### బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 85.60కోట్ల చేపపిల్లలు అవసరం ఉంటే ఇందులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నీటి వనరుల్లో పెంచుతున్న చేపపిల్లల సీడ్‌లో కనీసం 10శాతం కూడా ఉండటం లేదని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ మండిపడ్డారు. దీంతో 90శాతానికిపైగా చేప పిల్లలను కొని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో జలశయాల్లో చేపపిల్లలను పెంచుకునే వెసులుబాటు ఉన్నా, ఆంధ్రా నుంచి చేపల సీడ్ తెప్పించుకోవడంలో పెద్ద ఎత్తున అవినీతి దాగుందని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారీ, మధ్య తరహా, చిన్న రిజర్వాయర్‌లలో 80 నుంచి 100 మిల్లీమీటర్ల సైజు చేప పిల్లలను విడుదల చేయనునాన్రని, చేప పిల్లల సైజు, ప్రతిపాదిత ధరను ఆఫీసర్లు ఖరారు చేశారు. పెద్దసైజు ఫిష్ సీడ్‌ను రూ.1.63 చొప్పున ధరకు సేకరించాలని ప్రతిపాదించారు. అదేవిధంగా సీజనల్ వాటర్ బాడీస్‌లో 35శాతం నుంచి 40మిల్లీ మీటర్ల సైజు చేప పిల్లలను విడుదల చేయనున్నారు. ఈ సైజు చేప పిల్లకు రూ.0.61పైసల చొప్పున ధరను ప్రతిపాదించారు. టెండర్ల ద్వారా సేకరిస్తున్న వాటిలో 60శాతం తెలంగాణలోని వరంగల్, జగిత్యాల, నల్గొండ, కరీంనగర్, వనపర్తి, గద్వాల, నారాయణపేట ఏరియాల్లోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాల నుంచి సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. మిగిలిన 40శాతం ఏపిలోని కేంద్రాల నుంచి సేకరిస్తున్నామని అంటున్నారు.



## నిరుద్యోగులను మోసం చేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

### రేపు నిరుద్యోగ మహాధర్నా

### బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మండిపడ్డారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 20వ తేదీన బిజెపి రాష్ట్ర యువ మోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగులకు మద్దతుగా ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద చేపట్టబోయే నిరుద్యోగ మహా ధర్నా పోస్టర్‌ను బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుల సెవెళ్ల మహేందర్‌తో పాటు ఇతర నేతలు కలిసి విడుదల చేశారు. నిరుద్యోగుల భవిష్యత్తు కోసం చేపట్టబోయే ఈ ధర్నా కార్యక్రమంలో నిరుద్యోగ యువత, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని మహేందర్ కోరారు.

## కూతురుపై తండ్రి అఘాయిత్యం!

**బోడుప్పల్, జులై 18 ప్రభాతవార్త :** మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘోరం జరిగింది. ఒక తండ్రి తన కన్నకూతురిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఒడిశాకు చెందిన వ్యక్తి మేడిపల్లి సాయినగర్‌లో తల్లితో కలిసి ఉంటున్నాడు. గతంలో అతని భార్య అతన్ని వదిలివెళ్లిపోయింది. కూతురు (12)ను హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నాడు. బాలికకు జ్వరం రావడంతో ఇంటికి తీసుకొచ్చారు. అర్ధరాత్రి మద్యం మత్తులో బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. విషయం తెలిసిన పక్కింటి మహిళ పోలీసులకు తెలియజేయడంతో విచారణ జరిపిన మేడిపల్లి పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఫోక్సో చట్టం, భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం అతనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



గురువారం గాంధీభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటోకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

# క్షీరాభిషేకంతో రేవంత్ రుణమాఫీ రుణం తీర్చుకున్న కాంగ్రెస్ శ్రేణులు

### 70 లక్షల మంది రైతులకు మేలు

### టిపిసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటంకు గాంధీభవన్‌లో క్షీరాభిషేకం చేసి రైతు రుణమాఫీ చేసిన రుణంను కాంగ్రెస్ శ్రేణులు తీర్చుకున్నారు. గురువారం గాంధీభవన్‌లో పండుగ వాతావర్ణం నెలకొంది. మిఠాయిలు పంపిణీచేశారు. బాణసంచా కాల్చిసంబురాలు చేసుకున్నారు. తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, మత్స్యకార్పొరేషన్ మెట్టసాయికుమార్, రోహిన్‌రెడ్డి, మంథని కమల్, టిపిసిసి అధికార ప్రతినిధి రోహిన్‌రెడ్డి, సత్యంశ్రీరంగం పాల్గొని సందడి చేశారు. ఏకకాలంలోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫి దేశచరిత్రలోనే మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని టిపిసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షీ, తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణమాఫి ప్రక్రియలో భాగంగా గురువారం లక్షరూపాయల రుణమాఫీ చేపట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌లో నిర్వహించిన సంబరాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ హాజరైనారు.

ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ రైతు డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫి చేస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇప్పటి వరకు లేని విధంగా 70లక్షల మందిరైతులకు 31వేల కోట్ల రుణమాఫీ అవుతుండడం రాష్ట్ర చరిత్రలోనే గొప్ప విషయం అని అన్నారు. రైతులంతా సంతోషంతో పండుగ చేసుకుంటున్నారని జులై 18రైతుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. కేంద్రంలో పదేళ్ళ పాలన పూర్తి చేసుకున్న మోడీ ప్రభుత్వం రైతులు అడిగిన కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా రైతుల గొంతు నొక్కిందన్నారు. రాష్ట్రంలో పదేళ్ళు పాలించిన కేసిఆర్ ప్రభుత్వం రూ.28వేల కోట్ల రుణమాఫి చేయలేక, ఇచ్చిన మాట నిలుపుకోలేక చేతులెత్తేశాడని విమర్శించారు. తమ ప్రభుత్వం రుణమాఫి ప్రారంభించడంతో కెసిఆర్, కెటిఆర్ హరీష్‌రావులకు తల దిమ్మతిరిపోయి ఏంచేయాలో అర్థం కావట్లేదు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడి తప్ప కెసిఆర్ పాలనలో రైతులకు ఒరిగిందేమి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అప్పుల్లో ఉన్నా ఆర్థిక వనరుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నా ఇచ్చిన మాటకు కట్టుబడి తమ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫి చేస్తుందన్నారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మాచారెడ్డిలో 20 ఏళ్ళ క్రితం రైతుల ఆత్మహత్యలపై చలించి వారిని వ్యక్తిగతంగా ఆదుకున్నానని రైతులకు మేలు చేకూర్చాలని తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు మధుయాష్కీ వివరించారు. ఆనాడు యుపిఎ ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా రూ.74వేల కోట్ల రుణమాఫి చేశామని అదే స్ఫూర్తితో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ చేశామని, అదే స్ఫూర్తితో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగ రుణమాఫీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ అంటనే రైతుల సంక్షేమ ప్రభుత్వమని పునరుద్ఘాటించారు. రుణమాఫి సంబరాల్లో రాష్ట్ర రైతాంగమంతా పాల్గొనాలనిఆయన పిలుపునిచ్చారు.

# దంతెవాడ జిల్లాలో ఎదురుకాల్పులు

### మహిళా నక్సలైట్ మృతి

### ఘటనా ప్రాంతంలో ఆయుధాలు స్వాధీనం

**చర్ల, ప్రభాతవార్త:** దంతెవాడ జిల్లాలోని కిరండోల్ అరన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దోడి తుమ్నార్ పిడియా తమోడి గ్రామం చుట్టూ ఉన్న అటవీ ప్రాంతంలో దర్భ డివిజన్ డీవీసీఎం సుక్మా జిల్లా జేగురుగొండ బీజాపూర్ జిల్లా గంగులూరు బాసగూడ ఏరియా కమిటీ సెక్రటరీ జగదీష్ వెస్ట్ బస్తర్ డివిజన్ డీవీసీఎం దినేష్ కంపెనీ నెం.2 కమాండర్ నేతృత్వంలో సమావేశం అయినట్లు నిఘా వర్గాల సమాచారం మేరకు రెండు రోజుల నుండి డీఆర్‌జీ బస్తర్ ఫైటర్స్ ఎస్‌టీఎఫ్ సీఆర్‌పీఎఫ్ కోబ్రా సీఆర్‌పీఎఫ్ 111 వీ కార్ప్స్ 230 కార్ప్స్ 231 వీ కార్ప్స్ 221 వీ కార్ప్స్ 195 వీ కార్ప్స్ యొక్క యంగ్ ప్లాటూన్ దంతెవాడ బీజాపూర్ సుక్మా జిల్లా బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు పురంగెల్ ఇరల్‌గూడెం ప్రాంతంలో డిఆర్జీ దంతెవాడ బస్తర్ ఫైటర్స్‌పై మావోయిస్టులు మెరుపుదాడి చేసారు. దీంతో భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపారు. భద్రతా బలగాలను దాడి నుంచి తప్పించుకొని మావోయిస్టులు అక్కడి నుంచి జారుకున్నారు. కాల్పులు అనంతరం ఘటనాస్థలంలో పరిశీలించగా ఒక మహిళా మావోయిస్టు మృత దేహంతోపాటు ఆయుధాలు, నక్సల్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్ కౌంటర్ తర్వాత గుర్తించిన మావోయిస్టు మృతదేహాన్ని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఎన్ కౌంటర్‌లో మరికొంతమంది నక్సలైట్లు గాయపడే అవకాశం ఉంది. భద్రతా బలగాలకు ఎటువంటి నష్టం జరగలేదు.

# 22న హాస్టల్ వార్డెన్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల

### 23 నుంచి 27 వరకు అభ్యంతరాలు స్వీకరణ

### ప్రకటించిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ సంక్షేమ గురుకులాల్లోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్(హెచ్‌డబ్ల్యూవో) పోస్టుల భర్తీ కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) పరీక్షల ప్రాథమిక కీని ఈ నెల 22ను విడుదల చేయనున్నట్లు కమిషన్ కార్యదర్శి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్‌ను కూడా ఈ నెల 22 నుంచి అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నియామకం కోసం నోటిఫికేషన్ నంబర్ 25-2022ను డిసెంబర్ 23, 2022న టీజీపీఎస్‌సీ జారీ చేసింది. ఇందుకు సంబంధించిన పరీక్షలను ఈ ఏడాది జూన్ 24 నుంచి 29 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక కీని ఈ నెల 22న విడుదల చేయనున్నారు. అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్ ఈ నెల 22 నుంచి ఆగస్టు 21 వరకు కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు ప్రకటించారు. ప్రాథమిక కీపై ఉన్న అభ్యంతరాలను ఈ నెల 23 నుంచి 27 వరకు స్వీకరించనున్నారు. అనంతరం ఫైనల్ కీని విడుదల చేయనున్నారు.

# తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి ఆదిలాబాద్‌కు జిల్లాకు నీళ్లు ఇస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** ప్రాణహిత నదిపై తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి ఆదిలాబాద్ జిల్లాకు నీళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతురుణమాఫీని పురస్కరించుకుని రాష్ట్ర సచివాలయం నుంచి వివిధ జిల్లాలోని రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ క్రమంలో ఆదిలాబాద్ జిల్లా తాంసీ మండలం బండ్లనాగాపూర్ గ్రామానికిచెందిన రైతు మహేందర్‌తో సిఎం రేవంత్ ముచ్చటించారు.

వారి మధ్య సంభాషణ ఇలా... సిఎం: ఎంత భూమి మహేందర్? మహేందర్: ఎకరం భూమి ఉంది. సిఎం: రుణం ఎంత?మహేందర్: రూ.50వేలు ఉంది సర్, ఏకకాలంలో రుణం తీరుతున్నందుకు సంతోషంగా ఉంది, సిఎం: రైతుల కష్టాలు, ఆదివాసుల కష్టాలు తెలుసుకుంటుందనే సీతక్కను మీ జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వేశాం, సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉన్నావా? మహేందర్:ఉన్నాను, సిఎం: రైతుల రుణమాఫీ గురించి సోషల్ మీడియా ద్వారా చెబుతావా? మహేందర్: చెబుతాను, సిఎం: ధన్యవాదాలు మహేందర్, మీ జిల్లాలో ప్రాణహితపై తుమ్మిడిహెట్టిపై వద్ద ప్రాజెక్టు కట్టి నీళ్లు ఇస్తాం అని సిఎం హామీ ఇచ్చారు.

**వరంగల్ సభకు రైతులను తీసుకొస్తా: సిఎం రేవంత్‌తో రైతు ఎల్లయ్య**

వరంగల్‌లో నిర్వహించనున్న రాహుల్‌గాంధీ కృతజ్ఞత సభకు తాను రావడంతో పాటు ఇతర రైతులను తీసుకువస్తానని వరంగల్‌కు చెందిన రైతు ఎల్లయ్య సిఎం రేవంత్‌రెడ్డికి తెలియజేశారు. ఏకకాలంలోరూ.2లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే పండుగ రోజులా కనిపిస్తోందని ఎల్లయ్య పేర్కొన్నారు. వరంగల్ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో రాహుల్‌గాంధీ వచ్చిన సభలో రుణమాఫీ డిక్లరేషన్ చేశారని, వరంగల్‌లో సభ పెట్టి రాహుల్‌గాంధీని పిలిచి కృతజ్ఞత తెలుపుదామన్నారు. వరంగల్ జిల్లా అంటేనే రైతులు సభకు నాతో పాటు రైతులను వరంగల్ సభకు తీసుకొస్తానన్నారు.

**పిల్లలను మంచిగా చదవించాలి: ఖమ్మం జిల్లా రైతు సీతారాంతో సిఎం రేవంత్**

ఇప్పటికే అప్పుల్లో ఉన్నానని, రుణమాఫీతో ఎంతో సంతోషంగా ఉందని, ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన రైతు కుతుంబాక సీతారం తెలిపారు. నాలుగున్నర ఎకరాల భూమి ఉందని, రూ.78వేల అప్పు ఉందని, మొత్తం రుణమాఫీ అవుతుందని చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పిల్లలను మంచిగా చదివించాలని సిఎం రేవంత్... సీతారాంకు సూచించారు.

**గత ప్రభుత్వాల తీరుతో నమ్మకం పోయింది: సిఎంతో బోధన్ రైతు రవి**

రుణమాఫీతో ఎంతో సంతోషంగా ఉందని రైతులందరి తరఫున పాదాభివందనం చేస్తున్నానని సిఎం రేవంత్‌రెడ్డితో బోధన్ రైతు రవి అన్నారు. గత ప్రభుత్వాల తీరుతో నమ్మకం పోయిందని, ఇప్పుడు నమ్మకం కలిగిందని మరో రాజశేఖర్‌రెడ్డిలో రేవంత్‌రెడ్డిని చూస్తున్నామన్నారు. నాట్లు వేసుకుంటూ మిఠాయిలు పంచుకున్నామని చెప్పారు. నిజామాబాద్ జిల్లాకు రూ.225 కోట్లు రణమాఫీ కింద ఇస్తున్నామని సిఎం చెప్పారు.



# స్టాలిన్ వారసుడికి ఉపముఖ్యమంత్రి పదవి!

**చెన్నై, జులై 18:** తమిళనాడులోని అధికార డిఎంకెప్రభుత్వంలో శరవేగంగా మార్పులు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కుమారుడుప్రస్తుత రాష్ట్రమంత్రి దయానిధి స్టాలిన్‌కు ఉపముఖ్యమంత్రి హోదా కల్పించనున్నట్లు సమాచారం. ప్రభుత్వంలో ఇకపై దయానిధి సెకండ్ ఇన్ కమాండ్‌గా వ్యవహరిస్తారని డిఎంకె పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ పదోన్నతివల్ల అటు పార్టీలో యువ కేడర్‌ను ఉత్తేజపరచడంతోపాటు పార్టీని మరింత బలోపేతంచేసేందుకు సైతం ఉపకరిస్తుందని డిఎంకె సీనియర్లు చెపుతున్నారు. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో ఉదయనిధి కీలకపాత్రపోసించారు. ఆయనరాష్ట్రవ్యాప్తంగా వెల్లువలాంటిప్రచారం నిర్వహించడంవల్లనే డిఎంకె అన్ని స్థానాల్లోను గెలిచిందని పార్టీశ్రేణులు చెపుతున్నాయి. అందుకే ఆయన కృషికి గుర్తుగానే ఇపుడు ఆయనకు డిప్యూటి సిఎం పదవి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు పార్టీసైతం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు సమాచారం.

### శునకాల జీవితకాలం పెంపు కోసం

# కొత్త డ్రగ్ తయారీ

### ఎఫ్డీయే ఆమోదం పొందిన లాయల్ ఔషధ సంస్థ

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 18:** జంతువుల్లో జీవన కాలాన్ని పెంచేందుకు అనువైన ఔషధాన్ని విడుదలచేసేందుకు శాన్‌ఫ్రాన్సిస్కోకు చెందిన ఒక మందుల కంపెనీ పరిశోధనలు చేస్తోంది. లాయల్ అనే ఈ బయోటెక్ కంపెనీ శునకాల్లో జీవనకాలం పెంచేందుకు ఔషధాలను తయారుచేసేందుకు విస్తృత పరిశోధనలుచేస్తోంది. ఎఫ్‌డిఎ కూడా ఇందుకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఔషధం తయారీకి సాంకేతికపరంగా ఎఫ్డీయే ఆమోదం తెలిపింది. అయితే ఈ ఔషధాన్ని ఇప్పటికిప్పుడు విక్రయించ లేమని లాయల్ కంపెనీ సిఇఒ సిలైన్ హాలియోవా తెలతిపారు. భద్రతాపరమైన పరిశోధనలు పూర్తిచేయాలని, ఈ ఔషధం నూరుశాతం పనిచేస్తుందా అనేందుకు ఎఫ్డీయే అనుమతులు కూడా అవసరమని, ఈ సంక్లిష్టమైన పరిశోధనలు పూర్తయినత ర్వాతనే తయారీ ఉంటుందని ఆయన చెప్పారు. పెద్దపెద్ద జాగిలాల్లో జీవన కాలాన్ని విపరీతంగాపెంచుతుందని, లాయ్ 001 ఎక్కువగా పెద్దసైజు శునకాలకే పనిచేస్తుందని కంపెనీ సిఇఒ తెలిపారు. 2026 నాటికి లాయల్ 001కు అనుమతులు లభించగలవని సిఇఒ ఆశాభావం వ్యక్తంచేసారు. జంతువులపై ప్రయోగాలకు మాత్రం వెనువెంటనే ఆమోదం లభించింది. దీనితో కంపెనీ ఒక పెద్ద బ్యాచ్ శునకాలను రప్పించి ముందు వాటిపై ప్రయోగాలను ప్రారంభించింది. పశువైద్యులే ఈ టీకాను అమలుచేస్తారు. లాయ్002 అన్ని సైజుల్లో పెద్దవయసు శునకాలకు వినియోగిస్తారు. లాయ్ 003 అనేది ఒక పిల్ రూపంలో ఉంటుందని హాలియోవా తెలిపారు.




# అమూల్ బట్టర్‌మిల్క్‌లో పురుగులు!

### కస్టమర్‌కు క్షమాపణలు చెప్పిన సంస్థ

**ముంబయి, జులై 18:** దేశవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందిన అమూల్ సంస్థ సరఫరాచేసిన ప్రొటీన్ మజ్జిగతోపాటు అమూల్ కంపెనీ ఉచితంగా పురుగులను కూడా పంపిస్తోందంటూ కస్టమర్లు తీవ్రనిరసన వ్యక్తంచేస్తున్నారు. ఒక కొనుగోలుదారుడు తాను కొనుగోలుచేసిన బటర్‌మిల్క్ ప్యాక్‌ను వాటిలో తిరుగుతున్న పురుగులను ఫోటోలు, విడియోతీసి సోషల్‌మీడియాలో అప్‌లోడ్‌చేసాడు. దీనితో ఈపోస్టు వైరల్ అయింది. గంతల వ్యవధిలోనే లక్షలాదిమంది ఈ పోస్టునుచూసారు. అమూల్



కంపెనీ తీరుపై నెటిజన్లు దుమ్మెత్తిపోసారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఏంచేస్తున్నారంటూ ప్రశ్నలు వర్షం కురిపించారు. గజేంద్రయాదవ్ అనే వ్యక్తి తాను అమూల్ బట్టర్‌మిల్క్‌ను ఆన్‌లైన్ వేదికగా ఆర్డర్‌చేసానని, అయితే కంపెనీనుంచి వచ్చిన ప్యాకెట్‌ను విప్పిచూసాక షాక్ తగిలిందన్నాడు. ప్యాకెట్‌లోపురుగులు కనిపించడమే కారణమన్నారు. ఆయన పోస్టుకు లక్షల్లో వ్యూస్ రావడంతోపాటు అమూల్ ఉత్పత్తులు ఎవ్వరూ కొనుగోలుచేయవద్దంటూ కామెంట్లు కూడా వెల్లువలా వచ్చాయి. అయితే అమూల్ కంపెనీ వెంటనే స్పందించింది. వైరల్ అయిన విడియోలు, ఫోటోలు పరిశీలించామని చెపుతూ కస్టమర్‌కు క్షమాపణలు చెప్పింది. మరోసారి లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని కస్టమర్‌కు హామీ ఇస్తూ ట్యాగ్‌చేసింది.

# డిఎస్‌సి పరీక్షల నిలిపివేతకు హైకోర్టు నిరాకరణ

### కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

### తదుపరి విచారణ 28కి వాయిదా


**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభమైన డీఎస్‌సీ-2024 పరీక్షలను నిలిపివేయాలని దాఖలైన పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. పరీక్షల నిలుపుదలకు నిరాకరించింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్‌సీ పరీక్షలను నిలిపివేసేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, విద్యా శాఖను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడానికి విద్యాశాఖ ఈ ఏడాది ఫిబ్రవరిలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పుల్లా కార్తిక్ విచారణ చేపట్టారు.

డీఎస్‌సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం పరీక్షలకి సన్నద్ధం కావడానికి తగిన సమయం ఇవ్వలేదని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టుకి తెలిపారు. సిలబస్ ఎంతో కిష్టంగా ఉందని.. అభ్యర్థులు చదువుకోవడానికి సరైన సమయం ఇవ్వలేదన్నారు. ఇది విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధమని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ నెల 18 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఆగస్టు 5 వరకు కొనసాగుతాయని తెలిపిన పిటిషనర్లు.. పరీక్షలు నిర్వహించకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. వాదనలు విన్న న్యాయస్థానం..పరీక్షలను నిలిపివేయడానికి నిరాకరిస్తూ తదుపరి విచారణను 28వ తేదికి వాయిదా వేసింది. రాష్ట్రంలోని 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ జారీ చేసింది. పరీక్షలకి 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. గురువారం నుంచి రాష్ట్రంలో డీఎస్‌సీ-2024 పరీక్షలు ప్రారంభమయ్యాయి.

# విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టిన నారాయణ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** 45 యేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో లక్షలాది విద్యార్థుల కలలను సాకారం చేసిన నారాయణ ఇప్పుడు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపైన ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టింది. కేవలం చదువే కాకుండా విద్యార్థులకు ఎదురయ్యే మానసిక సమస్యలను సమర్థవంతంగా అధిగమంచేలా చర్యలు చేపట్టింది. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎలా నడుచుకోవాలి? వారి మానసిక ఆరోగ్యాన్ని ధృడంగా ఎలా తీర్చిదిద్దాలి? అనే అంశాలపై నిపుణులతో లోతుగా చర్చించి అవసరమైన సలహాలు, సూచనలతో యూట్యూబ్ వేదికగా మొదటి సీజన్లఒ మొదటి ఎపిసోడ్‌ను గైడ్‌కాస్ట్ పేరుతో రిలీజ్ చేసింది నారాయణ. దీనిలో భాగంగా విద్యార్థుల మానసిక స్థితి, దానిపై ప్రభావం చూపే అంశాల గురించి లోతుగా చర్చించి వాటిని అధిగమించేందుకు విలువైన సలహాలు, సూచనలు అందించటం జరిగింది.

అంతేకాకుండా విద్యార్థి రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నిపుణుల సూచనలు అందించడం జరిగింది. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి నారాయణ దిశ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2017లో శ్రీమతి విజయలక్ష్మి నేతృత్వంలో మొదలైన ఈ కార్యక్రమం గణనీయమైన సేవలు అందిసోతనంది. 100 మందికి పైగా మనస్తత్వవేత్తలతో 283 పాఠశాలలు, మరియు 279 కాలేజీల్లో దిశ సేవలు అందించింది. సంవత్సరానికి 3500 మందికిపైగా విద్యార్థులతో ముఖాముఖి చర్చలు నిర్వహించింది. గత సంవత్సరం 3 లక్షల మంది విద్యార్థులకు మద్ధతుగా నిలిచింది. సుమారు 15,000 మందికి వ్యక్తిగతంగా సేవలు అందించింది. నారాయన విద్యా సంస్థల డైరక్టర్ డాక్టరన పి సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విద్యా ప్రమాణాల్లో విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. నారాయణ పిల్లల అకడమిక్ పనితీరు ఎంత ముఖ్యమో వారి మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం అని నమ్ముతున్నామని తెలిపారు. గైడ్‌కాస్ట్ అనేది ప్రతి విద్యార్థికి విద్యాపరంగానే కాకుండా వ్యక్తిగతంగా మానసిక పరిణతికి, ఆత్మస్థైర్యాన్ని పెంపొందిచటంలో ఎతో సహాయకారిగా ఉంటుందన్నారు. మరో డైరక్టర్ శరణి నారాయణ మాట్లాఉడూ ఈ గైడ్‌కాస్ట్ అనేక రకాల అంశాలను గురించి అనేక కోణాల్లో చర్చించటం జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఉండవలసిన సంబంధబాంధవ్యాలు, భావోద్వేగ సమయంలో అందించల్సిన మద్ధతు, డిపెండెన్సీ, ఆందోళన వంటి మొదలైన అంశాలను కవర్ చేస్తుందన్నారు. అలాగే రాబోయే ఎపిసోడ్‌లలో వివిధ అంశాలను కవర్ చేయటం జరుగుతుందన్నారు. ఈ గైడ్‌కాస్ట్ తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య వారధిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా ఈ గైడ్‌కాస్ట్‌ని విని ఆచరించాలని సూచించారు.






# సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి జాతరపై శైలజా రామయ్యర్, హనుమంతరావు సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** ఆషాఢ మాసం బోనాలు సందర్భంగా ఈనెల 21,22 తేదీలలో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి జాతరను వైభవంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ కోరారు. దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయంలో జోగినీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జోగినిలతో ప్రభుత్వం మొదటిసారి ఇటువంటి సమావేశాన్ని నిర్వహించింది, ప్రభుత్వం చేపట్టే చర్యలకు పూర్తిగా సహకరిస్తామని జోగినీలు ముక్తకంఠంతో అంగీకరించారు. శాంతిభద్రతలు కాపాడటం చాలా ముఖ్యమని గమనించాలని జోగినిలకు అధికారులు సూచించారు. జోగినులు, శివశక్తులతో పాటు గరిష్టంగా ఐదుగురిని అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ దేశంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన బోనాలు జాతరలో జోగినిల పాత్రను ప్రశంసించారు. మహంకాళి జాతరను వైభవంగా నిర్వహించుటకు పటిష్టమైన బారీ కేడ్లు, తాగునీటి వసతి, క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుధీప్ దురిశెట్టి, అడిషనల్ సీపీ విక్రంసింగ్ మాన్, నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ పాల్గొన్నారు.

# కొడంగల్ ఇరిగేషన్ పనుల పురోగతిపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** కొడంగల్ ఇరిగేషన్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం నివాసంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాసాగు నీటి ప్రాజెక్టులపైన ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సిఎం సూచించారు. కొడంగల్ ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై సిఎం పలు సూచనలు చేశారు. ఇక నుంచి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై పతీ నాలుగు వారాలకోసారి రివ్యూ చేస్తానని సిఎం చెప్పారు.



# సిఎం రేవంత్‌ను కలిసిన అమెచ్యూర్ షూటర్ ఇషాసింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** ఇండియన్ అమెచ్యూర్ షూటర్ ఇషా సింగ్... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారంనాడు కలిశారు. ప్యారిస్‌లో జరగబోయే ఒలింపిక్స్‌లో 10మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారతదేశం తరపున ఇషాసింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# రైతుబంధు నిధులనే దారి మళ్లించారు

### మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్ట్ చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు.

40లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014,2018లో కెసిఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు.

2014లోనే కెసిఆర్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని... సుమారు 35లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# పదవులు.. రాజీనామాలు నాకు కొత్తకాదు: మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 18:** ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారంటీలు సంపూర్ణంగా అమలు చేసి చూపించాలని బిఆర్ఎసన ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ, హామీలు అమలు చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని, చేయని పక్షంలో మీరు రాజీనామా చేసేందుకు సిద్ధమా? అంటూ ఎక్స్ వేదికగా సిఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి, ఎమ్మెల్యే పదవులను తృణప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది. నాకు పదవులు రాజీనామాలు కొత్తేం కాదు, ప్రజలకు నావల్ల మంచి జరుగుతుందంటే.. నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడను' అని పేర్కొన్నారు.

# ఆగస్టు 2న 'బడ్డీ' రిలీజ్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న 'బడ్డీ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఒక కొత్త అటెంప్ట్‌గా 'బడ్డీ' సినిమా ఉండబోతోంది. ఈ సినిమాకు హిప్ హాప్ తమిళ అందించిన సాంగ్స్ ఇప్పటికే రిలీజై ఛాట్ బస్టర్స్ అయ్యాయి. బడ్డీ సినిమా ట్రైలర్ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి భారీ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఆగస్టు 2న రిలీజ్ కాబోతున్న బడ్డీ సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. నటీనటులు: అల్లు శిరీష్, గాయత్రి భరద్వాజ్, అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేష్ కుమార్, అలీ తదితరులు టెక్నికల్ టీమ్: ఎడిటర్: రూబెన్, సినిమాటోగ్రఫీ: కృష్ణన్ వసంత్, ఆర్ట్ డైరెక్టర్: ఆర్ సెంథిల్, మ్యూజిక్: హిప్ హాప్ తమిళ, బ్యానర్: స్టూడియో గ్రీన్ ఫిలింస్, పిఆర్‌ఓ: జిఎస్‌కె మీడియా, కో ప్రొడ్యూసర్: నేహా జ్ఞానవేల్ రాజా, ప్రొడ్యూసర్: కేఈ జ్ఞానవేల్ రాజా, అధన్ జ్ఞానవేల్ రాజా, రచన, దర్శకత్వం: శామ్ ఆంటోన్.



# మంచి ఎంటర్‌టైనర్ మూవీ 'డార్లింగ్'

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్' అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో ప్రియదర్శి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**కమెడియన్‌గా మొదలైన సీరియస్ కథలు చేస్తూ డార్లింగ్‌లో లవర్‌బాయ్‌గా వస్తున్నారు.. ఎలా అనిపిస్తోంది?**

ఐ ఫీల్ వెరీ హ్యాపీ. కంటెంట్‌కి మంచి రోజులు వచ్చాయని భావిస్తారు. కొత్త కథలు, వినూత్నమైన ఆలోచనలని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. మల్లేశం, బలగం, సేవ్ ది టైగర్స్‌కి వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే.. ఫ్యామిలీ డ్రామాకి ఎప్పుడూ స్పేస్ వుందని నిరూపించాయి. ఫ్యామిలీ డ్రామాలు ఇండియన్ సొసైటీలో ఎవర్‌గ్రీన్. నటుడిగా నేర్చుకోవడానికి ఎంతో అవకాశం దొరుకుతుంది. రిలేట్ చేసుకునే కథలు చెప్పడంలో మజా వేరుగా వుంటుంది.

**డార్లింగ్ ఆన్ పేపర్ సీరియస్ కథలా అనిపిస్తోంది, దాని హ్యూమర్ అండ్ ఎంటర్‌టైనింగ్ చెప్పడం ఛాలెంజింగ్‌గా అనిపించిందా?**

జనరల్‌గా మ్యారేజ్‌ని చాలా స్టీరియోటిపికెల్ అప్రోచ్‌లో చూస్తాం. డార్లింగ్ విషయానికి వస్తే, విమన్ క్యారెక్టర్ స్ప్లిట్ పర్సనాలిటీ అనే స్పెషల్ కండీషన్ వుంటుంది. దీన్ని ప్రజెంట్ చేసిన తీరు చాలా వైవిధ్యంగా వుంటుంది. రెండు క్యారెక్టర్‌లు సీరియస్‌గా బాధపడుతుంటే ప్రేక్షకుడికి నవ్వొస్తుంది.

**డార్క్ కామెడీలో వున్న మ్యాజిక్ ఇది. డార్లింగ్‌లో అది చాలా అద్భుతంగా ఎక్స్‌ప్లోర్ చేశాం. కంటెంట్ పీక్ చేయడానికి మీకు టీం ఉందా?**

లేదండీ. స్క్రిప్ట్ ఛాయిస్ నాదే. స్క్రిప్ట్ క్లియర్‌గా చదువుతాను. కొన్నిసార్లు డౌట్స్ వున్నప్పుడు రాహుల్, విష్ణు, నా మెంటర్ సీతా రామ్‌తో చర్చిస్తాను. సీతారామ్ డార్లింగ్‌కి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా చేశారు.

**నభానటేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నభా నటేష్‌తో లాంటి యాక్టర్‌తో నేనెప్పుడు పని చేయలేదు. నాలాంటి యాక్టర్‌తోనూ ఎప్పుడూ వర్క్‌చేయలేదు. మా ఇద్దరి పెయిరింగ్ చాలా ఫ్రెష్‌గా వుందని చాలామంది అన్నారు ఆనంద్‌సామి అనే యాక్టింగ్ ట్రైనర్‌తో ఒక వర్క్‌షాప్ చేశాం. 15రోజులపాటు ప్రతి రోజు స్కూల్‌కి వెళ్లి నేర్చుకున్నట్లుగా మంచి ఎక్స్‌పీరియన్స్ అది. ఇందులో నా క్యారెక్టర్, నభా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా వుంటాయి.




**ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

మేము కథ తీసుకువెళ్లే సమయంలో హనుమాన్ ప్రోమో బయటికి వచ్చింది. డార్లింగ్ స్టార్ట్ అయ్యే సమయానికి హనుమాన్ ఫుల్‌పోస్ట్ ప్రొడక్షన్ నడుస్తోంది. డార్లింగ్‌ని చేయాలనే నిర్ణయం ముందే తీసుకున్నారు.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ గురించి?**

సందీప్ కిషన్ 'ఏ వన్ ఎక్స్‌ప్రెస్' షూటింగ్ సమయంలో ఫస్ట్ టైం అశ్విన్‌ని కలిశాను. తను ఈ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. అశ్విన్ మంచి లీడర్ షిప్ క్యాలిటీస్, కమ్యూనికేషన్ స్కిల్, క్లియర్ విజన్ వున్న దర్శకుడు. రానున్న రోజుల్లో పెద్ద డైరెక్టర్ అవుతాడు.

**డార్లింగ్ టైటిల్ పెట్టడం ప్రెషర్ అనిపించిందా?**

ప్రెషర్ వుంది. అయితే స్క్రిప్ట్ మీద నమ్మకం వుంది. ఈ సినిమాకి పెర్ఫెక్ట్ టైటిల్ ఇది. డార్లింగ్ అనే టైటిల్ చాలా ప్రేమతో పెట్టాం.

**నానిలానే మీరు కూడా డిఫరెంట్ స్క్రిప్ట్స్ ఎంచుకుంటారు కదా ఆయన ప్రభావం మీపై ఎంతవరకు వుంది?**

దసరా లాంటి మాస్ మసాలా సినిమా చేసిన తర్వాత హాయ్ నాన్న లాంటి సినిమా చేయడం మామూలు విషయం కాదు.

# 'తుఫాన్' 'ఇతడెవరు' లిరికల్ సాంగ్



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. తుఫాన్ సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'ఇతడెవరు' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇతడెవరు లిరికల్ సాంగ్‌ను విజయ్ ఆంటోనీ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, భాష్యశ్రీ గుర్తుండిపోయే సాహిత్యాన్ని అందించారు. సంతోష్ హరిహరన్ ఆకట్టుకునేలా పాడారు. 'ఇతడెవరు ఇతడెవరు తెలియని ఓ చరితో, లోతైన ఓ కడలో..తను గాథో ఎద బాధో.. తను ఉరుమో లేక పిడుగో' అంటూ కథానాయకుడి ఫ్లాష్ బ్యాక్ నేపథ్యంలో పవర్‌ఫుల్‌గా సాగుతుందీ పాట. 'ఇతడెవరు' లిరికల్ సాంగ్‌ను థియేటర్స్‌లో ప్రేక్షకులు ఎంజాయ్ చేయబోతున్నారు. నటీనటులు: విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్.

# ఆగస్ట్ 9న 'భవనమ్'

అనేక బ్లాక్ బస్టర్ చిత్రాలని అందించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'భవనమ్'. సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్‌బిచౌదరి, వాకాడ అంజన్‌కుమార్ వీరేంద్ర సీర్వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ 'భవనమ్' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఆగస్ట్ 9న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. 'ది హాంటెడ్ హౌస్' అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ చిత్రంలో సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు హ్యూమర్, ఫ్యామిలీ ఫన్ కూడా ఉండబోతుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా ఎక్సయింట్ కంటెంట్‌తో ఈ సినిమా



తీర్చిదిద్దారు. సప్తగిరి ధనరాజ్, షకలశంకర్, తాగుబోతు రమేష్, బిత్తిరిసత్తి వీరి పాత్రలన్నీ చాలా అద్భుతమైన ఎంటర్ టైనర్‌మెంట్‌ని అందించబోతున్నాయి. ఈ చిత్రంలో గెటప్ శీను, మరళీగౌడ్, జీవన్‌నాయుడు, శ్రవణ్, నాగమహేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి మరళీమోహన్ రెడ్డి ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. ఎన్టీఆర్ ఎడిటింగ్ నిర్వహిస్తుండగా వరతై ఆంటోని ఆర్ట్‌డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: సప్తగిరి, ధనరాజ్, షకలకశంకర్, తాగుబోతు రమేష్, బిత్తిరిసత్తి, అజయ్, ప్రభాకర్ (బాహుబలి), గెటప్‌శీను, మరళీగౌడ్, జీవన్ నాయుడు, శ్రవణ్, నాగమహేష్, మాళవిక సతీషన్, స్నేహఉల్లాల్, స్నిగ్ధా, మణిచందన, క్రాంతి, హాన్విక, హారిక తదితరులు. సమర్పణ: సూపర్ గుడ్ ఫిల్మ్ పివిటి లిమిటెడ్, నిర్మాతలు: ఆర్ బి చౌదరి, వాకాడ అంజన్‌కుమార్, వీరేంద్ర సీర్వి, రచన, దర్శకత్వం: బాలాచారి కూరెళ్ల, డిఓపి: ఎన్టీఆర్.




# మీ అందరి సపోర్ట్‌కి చాలా థాంక్స్

'హైదరాబాద్ నాకు సెకండ్ హోమ్. మీరంతా నాకు చాలా సపోర్ట్ చేశారు. మీ సపోర్ట్ ఇలానే ఉండాలి' అన్నారు వరలక్ష్మి శరత్‌కుమార్. తన భరతననికోలై సచ్‌దేవ్‌తో కలిసి హైదరాబాద్‌లో మీడియాతో ఇంటరాక్ట్ అయ్యారు వరలక్ష్మి శరత్‌కుమార్. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ, నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. మీ సపోర్ట్ ఇలానే ఉండాలి. నా హస్బెండ్‌తో కలిసి




ఫస్ట్ టైం మీతోమీట్ కావడం చాలా ఆనందంగాఉంది. ఇప్పుడే స్టార్ట్ అయ్యాను. ఇంకా చాలా సినిమాలు చేస్తాను. నన్ను మీ ఫ్యామిలీగా యాక్సప్ట్ చేసినందుకు థాంక్స్ అన్నారు. నికోలై సచ్‌దేవ్ మాట్లాడుతూ, మీఅందరినీకలవడం చాలా ఆనందంగా ఉంది. మై వైఫ్ అమేజింగ్ యాక్ట్రెస్. గ్రేట్‌హ్యూమన్ బీయింగ్. తనని మ్యారేజ్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. మీరంతా తనని ఎంతగానో సపోర్ట్ చేశారు. ఒక ఫ్యామిలీలా చూసుకున్నారు. మీ సపోర్ట్ ఇలాగే ఉండాలి అన్నారు.

# 'తంగలాన్' 'మనకి మనకి..' పాట రిలీజ్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్.' ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. 'తంగలాన్' సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'తంగలాన్' సినిమా నుంచి 'మనకి మనకి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'మని మనకి..' లిరికల్ సాంగ్‌ను



జీవీ ప్రకాష్‌కుమార్ మంచి బీట్‌తో కంపోజ్ చేశారు. ఈ పాట భాస్కరభట్ల సాహిత్యాన్ని అందించగా సింధూరి విశాల్ ఎనర్జిటిక్‌గా పాడారు. 'మనకి మనకి మనలో మనకి పండగ వచ్చిందే చాన్నాళ్లకి.. అలికీ అలికీ ఊరే అలికీ.. ముగ్గులు ఏసేద్దాం ముంగిళ్లకీ..' అంటూ సాగుతుందీ పాట. ఓ శుభవార్త విన్న గూడెం ప్రజలంతా సంతోషంలో తేలిపోతున్న సందర్భంలో ఈ పాటను రూపొందించారు.

రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'తంగలాన్' సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అయ్యింది. 'తంగలాన్' మూవీ మీద ఉన్న క్రేజ్‌ను ట్రైలర్‌కు వచ్చిన రెస్పాన్స్ చూపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే 'తంగలాన్' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

నటీనటులు : చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరవోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై తదితరులు.

టెక్నికల్ టీమ్: సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, స్టంట్స్: స్టన్నర్ సామ్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ – శ్రీనివాస్), బ్యానర్స్: స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్, నిర్మాత: కేఈ జ్ఞానవేల్ రాజా, దర్శకత్వం: పా రంజిత్ తదితరులు.

# దీపావళికి 'అమరన్'

రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ (ఆర్‌కెఎఫ్‌ఐ) అండ్ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ 'అమరన్' 31 అక్టోబర్ 2024 ఈ దీపావళికి ప్రేక్షకుల ముందుకు రాబోతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. రాజ్‌కుమార్ పెరియసామి రైటింగ్, డైరెక్షన్ చసిన ఈ చిత్రం కాశ్మీర్ నేపథ్యంలో యాక్షన్ ఎమోషన్ డ్రామాగా తెరకెక్కుతుంది. ప్రిన్స్ శివకార్తికేయన్ 'అమరన్'లో మునుపెన్నడూ చూడని అవతార్, ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. సాయిపల్లవి స్క్రీన్‌ని పంచుకోవడం, సినిమాకు డీప్ ఎమోషన్స్‌ని యాడ్ చేస్తోంది. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పనిచేస్తోంది. జివి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్, సినిమాటోగ్రాఫర్ సిహెచ్ సాయి, ఎడిటర్ ఆర్. కలైవానన్, అన్బరివ్ మాస్టర్స్‌తో పాటు స్టీఫన్ రిక్టర్ యాక్షన్ డైరెక్టర్లుగా వున్నారు. ఉలగనాయగన్ కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని 'మేజర్ వరదరాజన్' చాప్టర్ ఆధారంగా రూపొందించారు. 2022 బ్లాక్ బస్టర్ హిట్ 'విక్రమ్' తర్వాత ఆర్‌కెఎఫ్ఐ నుంచి వస్తున్న అమరన్ బౌండరీస్ దాటి దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది.



# ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ ట్విన్ విన్స్‌ని సెలబ్రేట్ చేసిన టీమ్

వెరీ ట్యాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి అరుదైన ఘనత సాధించారు. ఒకే ఏడాది రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులని అందుకున్నారు. 68వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2023లో విరాటపర్వం, గార్గి చిత్రాలలో తన నటనకుగాను ఉత్తమ నటి అవార్డ్ విజేతగా నిలిచారు. దీంతో సాయిపల్లవి కెరీర్‌లో గెలుచుకున్న ఫిల్మ్ ఫేర్ అవార్డుల సంఖ్య ఆరుకి చేరింది. ఈ సందర్భంగా యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ అవైటెడ్ మూవీ 'తండేల్' టీం సాయిపల్లవిని సత్కరించింది. నిర్మాతలు అల్లూ అరవింద్, దర్శకుడు చందూ మొండేటితో పాటు చిత్ర యూనిట్ ఆమెను అభినందిస్తూ సెట్స్‌లో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేశారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. మ్యాసీవ్ బడ్జెట్‌తో గ్రాండ్‌లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్ మార్క్‌లను సెట్ చేయనుంది. నాగచైతన్య, సాయిపల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి- గ్లామరస్ అవతార్‌లలో కనిపిస్తారు. దర్శకుడు చందూ మొండేటి పాత్రల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, ప్రాంతీయ యాస ప్రామాణికంగా ఉండేలా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. షామ్‌దత్ సినిమాటోగ్రాఫర్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్‌నూలి ఎడిటర్, శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం విజువల్‌గా ప్రేక్షకులు మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది.



# ఈ కాలంలో వ్యాధులను ఎదుర్కోవాలంటే !



కాలం మారుతున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంలపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు,కాయగూరలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు-చేర్పులు చేసుకోవడం అవసరం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాల గురించి తెలుసుకుందాం..

**.రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు!........** వర్షాకాలంలో తీగ జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి,కాకర, బీరకాయలతోపాటు క్యారట్, చిలగడదుంప, చేమదుంప.. వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవనీనన జీర్ణాశయలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో ఆపటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

**గింజలు-చిరుధాన్యాలు...** వర్షాకాలంలో రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు..వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతాల్లో లభించే సంప్రదాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించచ్చు.



ఇక అన్నం, జొన్నలు, గోధుమలను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు.

**పప్పుల్లో పోషకాలెన్నో...** కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో-ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలన్నీ అందిస్తాయి. ఇక వీటిలో మొలకెత్తినవి తీసుకుంటే మరీ మంచిది. పప్పులతో తయారు చేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి



అప్పడాలు.. ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు తోడ్పడతాయి.

**వాడిన నూనె వద్దు ....** ఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా



కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిగా బజ్జీలు, పకోడీలు లాంటివి తినాలనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాలు తయారీకి వాడకూడదు. మన తీసుకునే ఆహారంలో విటమిన్‘డి’ అత్యవసర కొవ్వులుండేలా చేసుకోవాలి. ఎందుకంటే అత్యవసర కొవ్వులురక్తంలో చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడానికి తోడ్పడతాయి.

# కాలుష్య బ్యాగ్‌లకు ప్రత్యామ్నాయం

**టిక్.. టిక్..టిక్.. టైంబాంబ్! ఎక్కడో లేదు. మీ చేతుల్లోనే ఉంది! అదిరిపడినా.. ఎలా అని ఆశ్చర్యపోయినా వాస్తవం అదే. అది మరేదో కాదు..నిత్యావసరాల కోసం మనం ఉపయోగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగ్. ఎన్నో కాలుష్యాలకు కారణమవుతోన్న వీటికి ప్రత్యామ్నాయం ఆలోచించి పెడుతున్నారీ మహిళలు..**

అది కలహారి ఎడారి. అక్కడ ఓ తెగ నివాసం ఉంటోంది. ఓ రోజు వాళ్లకి గాల్లో వెళ్తునన విమానం నుంచి కోలా బాటిల్ ఒకటి కింద పడి దొరుకుతుంది. అక్కడున్న జంతువులు, ఎడారి చెట్ల మాదిరిగానే ఇది కూడా దేవుడిచ్చిన ప్రసాదం అనుకుని జాగ్రత్తగా చూసుకుంటారు ఆ తెగ ప్రజలు. తర్వాతనతర్వాత ఆ సీసాతో వాళ్లలో కలహం రాజుకుంటుంది. అది భగవంతుడే ఇచ్చినా సరే తన జాతికి హాని చేసే ఆ సీసా వద్దనుకుని దూరంగా పారేసి వస్తాడు ఆ తెగ నాయకుడు. ‘గాడ్స్ మస్ట్ బి క్రేజీ’ అనే పాత ఇంగ్లిష్ సినిమా కథ ఇది. ప్లాస్టిక్‌తో వచ్చే సమస్యలన్నీ మనకి తెలిసినా మనం మాత్రం వాళ్లలా వదిలించుకోకుండా ఇంకా వాటిని పట్టుకుని వేలాడుతున్నాం. కానీ ఈ మహిళలు మాత్రం ప్రత్యామ్నాయాలు చూపిస్తున్నారు.

**గుర్రపు డెక్కతో.....** చెరువులు, కాలువల నిండా అల్లుకునే కలుపుమొక్క గుర్రపు డెక్క గురించీ, అది వ్యసాయానికి చేసే నష్టం గురించి తెలియని వారుండరు. వాటితోనే అందమైన బ్యాగులు తయారు చేస్తున్నారు నరతిసూర్‌లోని కిడ్స్ (కొట్టాపురం ఇంటగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ) అనే సంస్థకు చెందిన 600 మంది మహిళలు. అలప్పుళ జిల్లాలోని నీలమ్‌పూర్ పంచాయతీకి చెందిన వీళ్లు ఎన్నో ఏళ్లుగా గుర్రపు డెక్కల సేకరణనే వృత్తిగా ఎంచుకున్నారు. వీటని ఎండబెట్టి కిలో పది రూపాయలకు అమ్ముతున్నారు. మొగలి, తాటాకులనీ సేకరిస్తుంటారు. వీటిని తమిళనాడుకు చెందిన మహిళలు అందమైన బ్యాగులుగా మారుస్తున్నారు. కొవిడ్ సమయంలోనూ ఈ బ్యాగులకు డిమాండ్ తగ్గలేదు. మరోపక్క గుర్రపుడెక్క తొలగింపుతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులనూ అడ్డుకుంటున్నారు. అలాగే ఫిలిఫ్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాల్లోనూ బ్యాక్టు బాస్కెట్, హైప్యాక్ వంటి సంస్థలు గుర్రపుడెక్కతోనే సంచులని తయారుచేస్తున్నాయి. ప్యాకింగ్‌లోనూ వీటిని వాడుతున్నారు.



సుప్రియాసాహు.

**పసుపు బ్యాగు ఉద్యమం...** ఇప్పుడంటే ప్లాస్టిక్ సింగిల్ యూజ్ బ్యాగులు వాడుతున్నాం కానీ. గతంలో బయటకు వెళ్లేటప్పుడు చేతిలో ఒక సంచీ పెట్టుకుని వెళ్లేవాళ్లం. తమిళనాడులో అయితే తప్పనిసరిగా ఓ పసుపు సంచీ వెంటబెట్టుకుని వెళ్లేవారు. తిరిగి ఆ పద్ధతి వస్తే ప్లాస్టిక్‌ని తగ్గించుకోవచ్చని తమిళనాడులో ‘మీండుమ్ మంజాపై’ ఉద్యమం లేవనెత్తారు ఐఎఎస్ అధికారిణి సుప్రియాసాహు. బీచ్‌ల దగ్గర ప్రత్యేకంగా వీటికోసం కియోస్‌లనీ ఏర్పాటు చేశారు. కాయిన్ వేస్తే సంచి చేతికొస్తుంది.

**వైరు బ్యాగులతో..** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు లేని రోజుల్లో మనలో చాలామంది వైరు బుట్టలు అల్లేవారు. ఎక్కడికెళ్లినా అది చేతిలో ఉండేది. ఇప్పుడా వైరు బుట్టలే మళ్లీ ఫ్యాషన్ అయ్యాయి. తమిళనాడుకు చెందిన అత్తాకోడళ్లు సరస్వతీ, అబీలు స్థానిక మహిళలకు ఉపాధినిస్తూ.. ఈ వైరు బుట్టల్ని సారస్ పేరుతో దేశవ్యాప్తంగా విక్రయిస్తున్నారు. బలంగా, ఎక్కువ కాలం మన్నే ఈ బుట్టలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.



అబీ

**కరువు నేర్పిన పాఠంతో...** చిత్తూరులోని చిన్న గ్రామం పాలగుట్టపల్లె. గతంలో ఆ ఊరు ఎక్కడుందో గూడుల్‌లో వెతికినా దొరికేది కాదు. అలాంటిది ఇప్పుడు పాలగుట్టపల్లె గురించి నలుగురికీ తెలిసిందంటే కారణం అక్కడ వస్త్రంతో చేసే సంచుల వల్లే. కొన్నేళ్ల క్రితం అక్కడ కరవు వల్ల వ్యవసాయంలో నష్టాలు పలకరించాయి. మరో దారిలేని అతివలు తమకు తెలిసిన కుట్టుపనినే ఉపాధిగా మార్చుకుని బ్యాగులు కుట్టడం ప్రారంభించారు. వాళ్లు కుట్టే టొటే, కాన్వాస్ బ్యాగులకి ఎంత పేరు వచ్చిందంటే ఆ ఊరి పేరుతోనే పాలగుట్టపల్లె బ్యాగులని పిలవడం మొదలు




పెట్టారు. సస్టెయినబుల్ మెటీరియల్‌తో తయారుచేసిన ఈ బ్యాగులు బాగా మన్నుతాయి. కాయగూరల మార్కెట్‌కి వెళ్లినప్పుడు కొత్తిమీరకో కవరు, కాకరకాయలకో కవరు అని కాకుండా అన్నింటినీ విడివిడిగా వేసుకోవడానికి వీలుగా ఆరు కంపార్ట్‌మెంట్లున్న కాన్వాస్ బ్యాగులు దొరుకుతున్నాయి. వీటిని వాడితే ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గించుకోవచ్చు.

**చెలి చిట్కా**

జామాకులను మెత్తగా నూరి కట్టుటవలన కీళ్లనొప్పులు తగ్గుతాయి

# పచ్చసొనను వేరుచేస్తుంది



పొద్దున్నే బ్రెడ్ టోస్ట్, అనే ఆమ్లెట్, ఆపైనపొరటు.. ఇలా ఏది చేయాలన్నా గుడ్లే కదా కావాలి. కానీ కేక్స్ లాంటి వాటిల్లో తెల్ల సొన వరకే అవసరం. అలాంటప్పుడు పచ్చసొనను చితకకుండా వేరుచేయడం కొంచెం కష్టమైన వ్యవహారమే. ఆ శ్రమను తగ్గించడానికే ‘యోక్ సెపరేటర్’ వచ్చింది. రెండు అరల టిఫన్ డబ్బాలా ఉంటుందీ పరికరం. పై డబ్బా మధ్యలో క్రాకర్ టూల్ ఉంది. కొనదేలి ఉన్న దాని మీద గుడ్డు పగలగొడితే చాలు తెల్లసొన కిందికి జారి, యోక్



మిగులుతుంది. ఇలా ఒక్కోసారి ఐదింటిని విడగొటవచ్చు. గుడ్లు ఉపయోగించే ప్రతి ఇంట్లో ఉండాల్సిన సాధనం ఇది.

# కొత్తిమీరలో ఎన్నో సుగుణాలు ..

కొత్తిమీరను ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు. ఆ పరిమళం అలాంటిది. కూర, చారు, పచ్చడి.. ఎందులో వేసినా.. దాని రుచి రెట్టింపైపోతుంది. ఇది రుచికే కాదండోయ్, ఆరోగ్యానికి మంచిదే. కొత్తిమీర తినడం వల్ల ఎన్ని లాభాలు చేకూరతాయో తెలుసుకుందాం.

కొత్తిమీర మంచి పోషకాహారం. విటమిన్లు, ఐరన్, క్యాల్షియం,



మెగ్నీషిమం, భాస్వరం విస్తారంగా ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, మలబద్ధక సమస్యలను నివారిస్తుంది. ఇందులోని ఎ-విటమిన్ కళ్లకు మేలుచేస్తే, సి-విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇ-విటమిన్ కంటి కింది నల్లటి వలయాలను పోగొడుతుంది. రోజూ కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమం కలుగుతుంది. దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ఓస్టియోపొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తవు. ఇది ఒంట్లో వేడిని తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్లజబ్బులు తగ్గుతాయి. కొత్తిమీర నరాలకు కాలేయానికి, ఊపరితిత్తులకు మంచిది. ఇది నోటిపూతను, మూత్రపిండాల్లో రాళ్లను నిరోధిస్తుంది. దీనివల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తప్రసరణ బాగుంటుంది. చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువ. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మతిమరుపును రాన్విదు. క్యాన్సర్‌ను మాత్రం నివారించే ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇన్ని సుగుణాలున్న కొత్తిమీరను ఏదో రూపంలో తరచూ తిందాం, ఆరోగ్యంగా ఉందాం.

# పారేయక.. ఫ్యాషన్ చేద్దాం !

**ఆన్‌లైన్ ఆకట్టుకు నేలా డ్రెస్ కనిపిస్తే చాలు.** క్లాత్ మార్కెట్‌కి వెళ్లి ఆ వస్త్రాన్ని వెతికేయడం.. అలాంటి తరహాదే సొంతంగా డిజైన్ చేయించుకోవడం.. ఈ తరం అమ్మాయిలు అనుసరిస్తున్న మార్గమే ఇది! మన కొలతలకు సరిపడా వస్త్రాన్నే తీసుకుంటాం. కానీ.. కటింగ్‌లో ఎంతోకొంత వస్త్రం మిగులుతూనే ఉంటుంది. చాలావరకూ అది అయ్యేది చెత్తపాలే! మన కొత్త డ్రెస్ మురిపెం భూమిపై ఎంత వృథాకి కారణమవుతోందో కదా! దాన్ని



చేయించు



తగ్గంచాలన్న ఆలోచన ఉంటే దానికి మార్గం చూపే బ్యాగులే ఇవి. ఇవన్నీ వస్త్రంతో రూపొందించినవే. వీటి స్ఫూర్తితో మీరూ క్లచ్, ట్వీడ్ పర్స్, హ్యాండ్‌బ్యాడ్, బటువా.. ఇలా ఎన్నో తయారు కోవచ్చు. వాటికి కావాల్సిన బకెల్స్ మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వాటిని తెచ్చుకుంటే నచ్చిన బ్యాగు సిద్ధమై పోతుంది. డ్రెస్సుకు తగ్గ మ్యాచింగ్ బ్యాగును వెతుక్కోవాల్సిన పనీ ఉండదు. ఆ మాకంత ఓపిక, సమయం ఎక్కడిదీ అంటారు. ఆన్‌లైన్‌లో భిన్న వస్త్రాలతో రూపొందించిన బ్యాగులు దొరుకుతున్నాయి. వాటిని తెచ్చుకుంటే సరి. వీటిలో చాలావరకూ మిగిలిన వస్త్రాలతో రూపొందించినవేనట! అలానూ వృథా అరికట్టొచ్చు. వస్త్రాలవి కాబట్టి ఎక్కువ కాలమూ మన్నుతాయి. ఏమంటారు?

# మొక్కలకు సాయమిద్దాం !

తోట, బాల్కనీలో మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి ఎరువులెలా వేస్తామో, అవి సవ్యంగా ఎదిగేలా చేయడానికి సాయాన్నీ ఇవ్వాలి. ఇందుకోసం మార్కెట్‌లో పలురకాల ‘గార్డెన్ స్టేక్స్’ లభ్యమవుతున్నాయి.



**రింగ్ ఏర్పాటుతో..** ఇనుము లేదా ప్లాస్టిక్‌తో తయారయ్యే ఈ స్టేక్స్ పొడవుగా ఉండి చివరలో రింగ్ ఉంటుంది. అవుట్‌డోర్ క్రోటన్స్, లిల్లీజాతి మొక్కలు, ఇండోర్ స్నేక్ ప్లాంట్ వంటివి నిటారుగా పెరగడానికి ఇవి సాయపడతాయి. మొక్క చివర్లో పూసే పూల కంకులు, చిగుర్లను స్టేక్‌కు చివర ఉన్న రింగ్‌లో సర్దితే పక్కకు వాలవు. అవసరమైనప్పుడు దీని పొడవును పెంచుకోవచ్చు కూడా. అలా మొక్క ఎదిగేకొద్దీ ఇది సాయపడుతుంది. అలాగే తీగజాతి పూలమొక్కలు తొట్టె నుంచి ఒకే ఎత్తులో పెరిగేలా చేయడానికి కంచెలా ఉండే స్టాండులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. దీంతో పూలతోపాటు మొక్క దీని లోపలే పెరుగుతూ చూడముచ్చటగా ఉంటుంది. ఇదేరకమైన స్టేక్స్‌ను టొమాటో మొక్కను పెంచుతున్న తొట్టెకూ అమర్చొచ్చు.



**ఇండోర్‌లో...** మనీప్లాంట్ వంటి ఇండోర్ మొక్కలకు ఆసరా ఇవ్వడానికి ఇనుము, ప్లాస్టిక్ లేదా వెదురుతో తయారయ్యే స్టేక్స్ వస్తున్నాయి. గుండ్రని, జిగ్‌జాగ్, తేనెపట్టు తదితర డిజైన్లలో ఉంటాయివి. ఈటిని తొట్టెలో గుచ్చి మొక్క తీగలను అనుసంధానం చేస్తే చాలు. మొక్క అందంగా అల్లుకుంటూ పెరుగుతుంది. దాని ఎదుగుదలా సరైన రీతిలో సాగుతుంది. అలాగే పెద్ద పెద్ద ఆకులున్న క్రోటన్ మొక్కకు కాండాలవద్ద గుండ్రని రింగ్‌లాంటిది అమర్చొచ్చు. దీనివల్ల ఆకులన్నీ దగ్గరగా ఉండి చక్కగా పెరుగుతాయి. ఇండోర్‌ప్లాంట్స్‌లో తీగజాతి





మొక్కలను గోడపై అందంగా పెంచడానికి బ్రాస్ చెయిన్ దొరుకుతోంది. గది గోడలకు పైనుంచి ఈ గొలుసును వేలాడదీసి, దీనికి మొక్కను అటాచ్ చేస్తే చాలు. ఇంట్లో కావాల్సినచోట మొక్క అందంగా పాకుతుంది. వీటితోపాటు మెటల్ ప్లాంట్ ట్రెల్లీస్ ఇప్పుడు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. గులాబీ, మల్లె, మనీప్లాంట్, టొమాటో వంటి మొక్కలన్నింటికీ, వీటిని ఉపయోగించుకోవచ్చు.

## ఆధ్యాత్మికం

# కన్యకా పరమేశ్వరీదేవి

వాసవీకన్యక వివాహ విషయంలో చర్చ జరుగునప్పుడు ఆమె సభాసదులను జూచి, దైవ స్వరూపులైన తండ్రులారా! ప్రియసోదరులారా! వివాహ విషయమున వ్యక్తికి గల స్వాతంత్ర్యమును హరించు అధికారం ఎవ్వరికిని లేదు. నా హృదయము పరాంబిక పాదార్చనకు సమర్పితము. నేను వివాహమనే వాంఛించుటలేదు. బ్రహ్మచారిణిగ నుండుటకు నిశ్చయించుకొన్న దానను, అని పలికినది. దీన్ని బట్టి చూస్తే చాలామంది అనుకునేట్టు విష్ణువర్ధన మహారాజు క్షత్రియుడు కాబట్టి, తాను వైశ్యకులానికి చెందినది కాబట్టి ఆయనను వివాహము చేసుకోవటానికి ఆమె నిరాకరించలేదు. కులాన్ని పరిగణించి వారి వివాహానికి ఇతరులు అభ్యంతరం తెలిపి ఉండవచ్చు కానీ వాసవి తిరస్కరించినది వివాహాన్నే గానీ కులాన్ని కాదు. ఒక వేళ ఏదీ ఒక వైశ్యుడే ముందుకు వచ్చి నిన్ను వివాహము చేసికొంటానని వాసవితో చెప్పి ఉంటే కూడా ఆమె తిరస్కరించి ఉండేది. సాక్షాత్తు ఆదిపరాశక్తే వాసవి కాబట్టి ఆమెకు కుల, మత భేదాలుంటా యనుకోవటంలో వ్యక్తి స్వేచ్ఛను హరించే అధికారము ఎవరికీ లేదన్నది వాసవీదేవి అభిప్రాయము. దాని గమనించాలి. బలాత్కారముగా వాసవిని తీసుకెళ్ళి వివాహమాడుతానని విష్ణువర్ధన మహారాజు చెప్పి పంపితే ఆ రాజుతో తలపడి యుద్ధం చేయటానికి సిద్ధపడ్డారు ఆమె సోదరుడు విరూపాక్షుడు, మరి కొందరు యువకులు వాసవీ కన్యక వారితో ఆర్యులారా! దుష్టత్వమును శిక్షించు నెపముతో యుద్ధములను వరించి దారుణ మారణ కాండలు జరిపి ప్రపంచమున ఈర్ష్యా ద్వేషములను భయంకర రక్త దాహమును పెంచిరేకాని యుద్ధోన్మాదులు యిప్పటివరకు సాధించిన ఫలితము లేమియున్నవి? ఒక్కరి స్వార్థమునకై లెక్కకు మికినకలియైన వారు బలియై పోవుట, ఎక్కడ చూచినను భీతి, అశాంతి ఆక్రందనలు నిండి పోవుటయే కదా. ఏ విజేతయైనను విగత జీవులైన సైనికులను మరలా నబ్రతికించగలడా? నా రక్షణకై రణము జరుగుటకు నేను అంగీకరింపను. శాంత్య హింసలకు అలవాట మైన వైశ్యజాతికి యీ దారుణ రణాసక్తి వాంఛనీయ ముకాదు. మీరందరుశాంతింపుడు అని గంభీరముగా పలికెను.

రాచమడుగు శ్రీనివాసులు

# పాలక్ కట్‌లెట్ ..

రోజూ చేసే మామూలు వంటలతో పాటు కొన్నిసార్లు వంటల ప్రోగ్రాములు చూసి. కొన్ని మార్పులతో ప్రయోగాలు చేస్తుంటాను. అలా పాలక్ కట్‌లెట్ ప్రయత్నించాను. మా వాళ్లందరికీ చాలా నచ్చింది. ఎలా చేయాలంటే.. ముందుగా పాలకూర, కొత్తిమీర ఒక్కో కట్ట చొప్పున తీసుకుని.. కడిగి, తరగాలి. ఒక పాత్రలో కప్పున్నర శనగపిండి, అర కప్పు బియ్యప్పిండి, తగినంత



ఉప్పు వేసి.. కొద్దికొద్దిగా నీళ్ల పోస్తూ.. ఉండలు కట్టకుండా పకోడీ పిండిలా కలపాలి. అందులో పావు చెంచా గరం మసాలా, అర చెంచా పసుపు, ఒక చెంచా కారం, ఇంకో చెంచా ధనియాల పొడి, రెండు స్పూన్ల నువ్వులు వేసి బాగా కలిపి.. పక్కనుంచుకోవాలి.కడాయి అయితే పిండి అడుగంటుతుంది కనుక నాన్‌స్టికన ప్యాన్‌లో రెండు చెంచాల నూనె కాగనిచ్చి. నావు చెంచా ఇంగువ, చెంచా జీలకర్ర, చెంచా పచ్చిమర్చి ముద్ర వేసి వేయించాలి. అవి దోరగా వేగి..కమ్మటి వాసన వస్తున్నప్పుడు పాలకూర, కొత్తిమీర తరుగు వేయాలి. వాటిలో ఉన్న చెమ్మ ఇంకిపోయి.. పచ్చివాసన పోయే వరకూ వేగనివ్వాలి. అందులో శనగపిండిని జతచేసి కలియతిప్పుతూ వేయించాలి. చక్కగా వేగిందనుకున్నాక.. దించేయాలి. ఈ మిశ్రమాన్ని నేతితో గ్రీస్ చేసిన పళ్లెంలోకి తీసి సమంగా సర్దాలి. పైన కొన్ని నువ్వులు, కాసిని చిల్లీ ఫ్లేక్స్ చల్లి.. నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయాలి. చల్లారిన తర్వాత తింటుంటే. అద్భుతం అనకుండా ఉండలేరు.

ఆట



## ప్రక్షాళన దిశగా పాక్

### వరల్డ్‌కప్ ఘోర ప్రదర్శనతో జట్టులో మార్పులు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024లో ఘోర ప్రదర్శనతో తీవ్ర అవమానాల పాలైన పాకిస్థాన్ జట్టుకు ఇప్పుడు మరో ఎదురు దెబ్బ ఎదురైంది. పాకిస్థాన్ క్రికెట్ జట్టును ప్రక్షాళన చేసే దిశగా పాక్ క్రికెట్ బోర్డు అడుగులు వేస్తోంది. ఇప్పటిక తమ జట్టు చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్, సెలక్టర్ అబ్దుల్ రజాక్‌పై వేటు వేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తదుపరి ఇప్పుడు జట్టు కెప్టెన్సీ మార్పుపై దృష్టి కేంద్రీకరించింది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు పాకిస్థాన్ జట్టు పగ్గాలను తిరిగి చేపట్టిన బాబర్ అజాం, మరోసారి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నీలో జట్టును విజయవంతంగా నడిపించడంలో విఫల్యం చెందాడు. ఈ మెగా టోర్నీ గ్రూప్ స్టేజిలోనే పాక్ ఇంటి ముఖం పట్టింది. ఈ క్రమంలో బాబర్‌ను పాక్ కెప్టెన్సీ నుండి తప్పించాలని పాక్ దేశ మాజీ క్రికెటర్ల నుండి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ జాబితాలోకి తాజాగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సల్మాన్ ఒట్ చేరాడు. పరిమితి ఓవర్లలో పాకిస్థాన్ కెప్టెన్సీ స్టార్ బ్యాటర్ షాన్ మసూద్‌కు అప్పగించాలని ఒట్ ఆదేశ క్రికెట్ బోర్డుకు సూచించాడు కాగా మసూద్ ప్రస్తుతం టెస్టుల్లో పాక్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు.

మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ కాస్త గందరగోళంలో కొట్టుమిట్లాడుతోంది. జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నప్పటికీ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నారు. బాబర్‌కు కెప్టెన్సీ స్కిల్స్ పెద్దగా లేవు. ఫీల్డ్‌లో వ్యూహాలు రచించడంలో తరచూ విఫలమవుతున్నాడు. పాకిస్థాన్ తిరిగి విన్నింగ్ ట్రాక్‌లోకి రావాలంటే జట్టు కెప్టెన్సీని మార్చడం ఒక్కటే మార్గమని చెబుతున్నారు.

# పతకాల వేటలో భారత్ రెజ్లర్స్

### ఒలింపిక్స్ 2008 నుండి పతకాల సందడి

**ఢిల్లీ:** త్వరలో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో రెజర్లు పతకాలను సాధించి పెడతారనే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి కూడా మనకు రెజ్లింగ్స్‌తో కచ్చితంగా మెడల్స్ వస్తాయనే భారీ అంచనాలున్న క్రీడల్లో ఒకటిగా ఉంది. ఈ పారిస్ ఒలింపిక్స్‌లో అమన్ సెహ్రావత్, వినేశ్ ఫోగట్, అంతిమ్ ఫంగల్, అన్షు మాలిక్, నిషా దహియా, రీతికా హుడాతో కూడిన ఆరుగురు రెజ్లర్లు పతకం సాధనకై పట్టుదలతో ఉన్నారు. మరోవైపు గత రెండేళ్లుగా భారత్ రెజ్లింగ్‌లో జరిగిన రచ్చ రెజ్లర్లకు మానసికంగా దెబ్బతీసిన నేపథ్యంలో బాక్సర్లు పతకాలను ఎంత వరకూ సాధిస్తారనేదానిపై ఒకింత అనుమానాలు కూడా ఉన్నాయి. ఇక ఈ ఒపింక్స్‌లో భారత్ నుండి కోటా



దక్కించుకున్న ఏకైక పురుష రెజ్లర్ అమన్ సెహ్రావత్ 50 కిలోల ఫ్రిస్టయిల్ విభాగంలో బరిలోకి దిగుతున్నాడు. గత ఒలింపిక్స్ మెడలిస్ట్ రవి దహియా స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు. సామర్థ్యం, ఓర్పు కలిగిన అమన్ ఆరు నిముషాల పాటు బౌట్‌లో నిలిచాడంటే అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు. అయితే వ్యూహాల అమలు, టెక్నిక్‌లో లోపంతో కాస్త ఇబ్బంది ఎదుర్కొంటుంటాడు. అలాగే భారత్ అత్యుత్తమ రెజ్లరలలో ఒకరిగా ఉండే వినేశ్ ఫోగట్ బలం ఆమె డిఫెన్స్‌తో పాటు, అంతే సమానంగా దూకుడుగా విరుచుకుపడే తత్వం ఉంది. ఈ ఏడాది ఆమె ఆశర్యకంగా తన బరువు విభాగాన్ని 53 కిలోల నుండి 50 కిలోలకు కుదించుకుంది. ఇది ఆమెకు పెద్ద సవాల్. గత ఏడాది రెజ్లర్ల పోరాటాన్ని ముందుండి నడిపించిన ఫోగట్‌కు తన కెరీర్ ముగింపు దశకు చేరుకుందన్న వార్తలు వినిపించినా, తర్వాత తనకు తాను మెరుగుపరచుకుని ఒలింపిక్స్ కోసం సిద్ధమైంది. అలాగే అన్షు మాలిక్ విషయానికి వస్తే జూనియర్ స్థాయిలో సంచలన విజయాలతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన తర్వాత దానిన్ని కొనసాగించ లేకపోయింది. గాయాలు ఆమెను తరచూ వేధించాయి. బౌట్ మొదలవగానే ప్రత్యర్థులపై దూకుడుగా అటాక్ చేయడం అన్షు బలం. అయితే ఒలింపిక్స్‌కు ముందే ఆమె భుజం గాయంతో బాధపడినట్లు ప్రచారం జరిగినా దాన్ని కొట్టిపారేసింది. ఇక ఫైర్ బ్రాండ్ రెజ్లర్‌గా గుర్తింపు దక్కించుకున్న యువ చిచ్చర పిడుగు అంతిమ్ ఫంగల్ భారత్ నుండి పారిస్ కోటా దక్కించుకున్న తలి రెజ్లర్. అంతిమ్ అతి పెద్ద బలం చుకుకుదనం, ప్రత్యర్థుల పట్టు నుండి తేలికగా తప్పించుకోవడం, సహజ లక్షణమైన దూకుడు. అయితే గాయం కారణంగా ఆమె ఆసియా క్రీడలతో పాటు, గత ఏడాది ముగిసిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లోనూ పాల్గొన లేదు. అలాగే అంచనాలు లేకున్నా నిషా దహియా పారిస్ బెర్తును దక్కించుకుంది. నిషా దూకుడైన ఆట శైలికి పెట్టింది పేరు. బౌట్‌లో బెరుకు లేకుండా ఉండటం కలిసొచ్చిన అంశం.

అయితే భారీ ఈవెంట్స్‌లో మాత్రం నిలకడగా రాణించ లేకపోవడం బలహీనతగా చెప్పవచ్చు. బౌట్ మొదలైనప్పుడు దూకుడుగా ఉండే నిషా ఆ తర్వాత పట్టు కోల్పోతూ గతంలో చాలా మ్యాచ్‌లను చేజార్చుకుంది. బౌట్ చిరికి చేరుకునే సమయానికి ప్రత్యర్థికి పాయింట్లు సమర్పించుకుంటుంది. కాగా ప్రత్యర్థుల ఎత్తును చిత్తు చేస్తూ వారిని ఓడించడం మరో రెజ్లర్ రితికా హుడాకు వెన్నతో పెట్టిన విద్య. అనుభవజ్ఞులైన రెజ్లర్లను సైతం తన పట్టులో బంధిచేస్తుంది. పవర్, టెక్నిక్స్ పుష్కలంగా ఉన్న రితికాకు బౌట్ చివరి నిముషాల్లో పాయింట్లు సాధించే అలవాటు ఉంది.

# ప్రారంభానికి ముందే పారిస్ ఒలింపిక్స్ పోటీలు

**ఢిల్లీ:** ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్-2024లో సత్తా చాటేదుకు భారత్ సిద్ధమైంది. టోక్యో 2020 ఒలింపిక్స్‌తో పోలిస్తే ఈ సారి భారత్ మరిన్ని ఎక్కువ పతకాలను సాధిస్తుందనే ఆశాభావంతో ఉంది. టోక్యో 2020లో జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా స్వర్ణం సహా ఏడు పతకాలతో భారత్ చారిత్రాత్మక మైలు రాయిని సాధించింది. ఇక భారత్ తరఫున 100 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు.



పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ పోటీల షెడ్యూల్‌ను తాజాగా ప్రకటించింది. ఈ నెల 26న అధికారికంగా ఒలింపిక్స్ ప్రారంభం కానున్నప్పటికీ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్లలో అర్చర్లు పోటీ పడటంతో భారత్ పోరు ఒక రోజు ముందుగానే ప్రారంభం కానుంది. ఈ నెల 25న అర్చరీ విభాగంలో మహిళ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్, పురుషుల వ్యక్తిగత ర్యాకింగ్ రౌండ్ ప్రారంభం కానుంది. 26వ తేదీన పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు, 27న హాకీలో భారత్-న్యూజిలాండ్ మధ్య పోటీ, అలాగే బ్యాడ్మింటన్‌లో పురుషుల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, పురుషుల డబుల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల డబుల్స్ గ్రూప్ స్టేజ్, బాక్సింగ్‌లో ప్రిలిమ్స్ రౌండ్ ఆఫ్ 32 రోయింగ్- పురుషుల సింగిల్ స్కల్ప హీట్స్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫై, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మోడల్ మ్యాచ్‌లు, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫై, టేబుల్ టెన్నిస్‌లో పురుషుల, మహిళల సింగిల్స్ ప్రిలిమ్స్, రౌండ్ ఆఫ్ 64 టెన్నిస్-1 రౌండ్ మ్యాచ్‌లు-పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, 28వ తేదీన అర్చరీలో మహిళల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ, రోయింగ్‌లో పురుషుల సింగిల్ స్కల్స్ పెవెచేజ్ రౌండ్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఉమెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల ఫైనల్, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఉమెన్స్ ఫైనల్, స్విమ్మింగ్‌లో పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ హీట్స్, పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ సెమీ ఫైనల్, మహిళల 200 మీటర్ల ఫ్రిస్టైల్ హీట్స్, మహిళల 200 మీటర్ల ఫ్రిస్టైల్ సెమీ ఫైనల్, ఈనెల 29వ తేదీన అర్చరీ పురుషుల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ ఇలా అగస్టు 11వ తేదీ వరకూ వివిధ పోటీల్లో భారత్ పాల్గొన నుంది.



### ఐసిసి ఉమెన్స్ టి 20ల్లో..

## హర్మన్ ప్రీత్, షెఫాలి మెరుగైన ర్యాంకింగ్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ 20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, ఓపెనర్ షెఫాలీ వర్మ ర్యాంకులు మరింత మెరుగయ్యాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో ముగిసిన సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనతో ఐసీసీ టీ 20 ర్యాంకింగ్స్‌లో హర్మన్ ప్రీత్ 12వ స్థానానికి, షెఫాలీ వర్మ 15వ స్థానానికి చేరుకుంది. హర్మన్ ప్రీత్ కౌర్ 613 రేటింగ్ పాయింట్లు ఉండగా, మూడు స్థానాలు ఎగబాకి 12వ స్థానానికి చేరుకుంది. షెఫాలీ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 605 రేటింగ్ పాయింట్లతో 15వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కేర్, ఇంగ్లండ్‌కు చెందిన డానీ వ్యాట్‌లతో కలిసి షెఫాలీ 15వ స్థానంలో ఉంది. ఇక టీమిండియా మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన 5వ స్థానంలో కొనసాగుతోంది. టాప్-10 ర్యాంకుల్లో కేవలం టీమిండియా క్రీడాకారిణుల్లో స్మృతి మంధాన ఉన్నది. బౌలర్ల జాబితాలో వెటరన్ దీప్తి శర్మ 3వ స్థానంలో కొనసాగుతోంది. రాధా యాదవ్ 8 స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి, పూజా వస్త్రాకర్ 6 స్థానాలు ఎగబాకి 23వ ర్యాంక్‌కు, శ్రేయాంక పాటిల్ 9 స్థానాలు ఎగబాకి 60వ ర్యాంక్‌కు చేరుకున్నది. ఇక ఇంగ్లండ్ స్పిన్నర్ సారా గ్లైన్ 768 పాయింట్లతో కెరీర్‌లో 2వ స్థానంలో ఉంది.

## వరల్డ్ కప్‌కు ఇంగ్లండ్ మహిళా టీమ్ రెడీ

### న్యూజిలాండ్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లిషు జట్టు



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా క్రికెట్‌జట్టు దుమ్ము రేపింది. సొంతగడ్డపై ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ఐదో టీ 20లోనూ విజయం సాధించింది. లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. తద్వారా 5-0తో వైట్ వాష్ చేసి ఇంగ్లండ్ సత్తా చాటింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆఖరి టీ20లో టాస్‌గెలిచిన న్యూజిలాండ్ మహిళా జట్టు తొలుత బౌలింగ్ చేసింది. పర్యాటక జట్టు అహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. హీదర్ నైట్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ 31 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన కారణంగా ఈ మేరకు స్కోరు చేయగలిగింది. మిగిలిన వాళ్లలో ఇలిస్ కాప్సీ 25 పరుగులు, చార్లీ డీన్ 24 పరుగులతో రాణించారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్‌కు శుభారంభం లభించ లేదు ఓపెనర్లు సుజీ బేట్స్ 16 పరుగులు, జార్జియా ప్లిమర్ 8 పరుగులు చేసి విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ అమేలియా కెర్ 42 పరుగుల ఇన్నింగ్స్‌తో చక్కదిద్దగా, బ్రూక్ హాలిడే 25 పరుగులతో ఆమెకు సహకారం అందించింది. అయితే మిగిలిన వాళ్లెవరూ బ్యాట్ ఝుళిపించ లేకపోయారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులకే పరిమితమైన న్యూజిలాండ్ జట్టు ఇంగ్లండ్ చేతిలో ఓడి క్వీన్‌స్వీప్‌నకు గురైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, సారా గ్లెన్ ప్లేయర్ ఆఫన ది సిరీస్ అవార్డును అందుకుంది. కాగా ఈ ఏడాది అక్టోబరు నెలలో బంగ్లాదేశ్ వేదికగా ఇండియన్ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వుమెన్స్ టీ 20 వరల్డ్ కప్-2024 జరగనుంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌పై ఇలాంటి విజయం తమకు మంచి బూస్ట్‌ను ఇచ్చిందిన ఇంగ్లండ్ జట్టు భావిస్తున్నట్లు ఈ సందర్భంగా కెప్టెన్ నైట్ పేర్కొంది. మెగా టోర్నీకి ముందు అజేయంగా నిలవాలని భావించామని, దూకుడైన ఆటతో ఆ కలను నెరవేర్చుకున్నట్లు తెలిపింది. వరల్డ్ కప్‌కు సన్నాహకాల్లో భాగంగా ముందుగా తాము అబుదాబుకి వెళతామని, అక్కడి నుండి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు పేర్కొంది. కాగా గత నెల 26వ తేదీన ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ మహిళా జట్టు వన్డే సిరీస్‌ను కూడా 0-3తో ఆతిధ్య జట్టుకు కోల్పోయింది. అక్కడా కూడా వైట్‌వాష్ ఎదుర్కొంది.

## తగ్గనున్న కీలక వడ్డీరేట్లు!

**వాషింగ్టన్, జులై 18:** బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆగస్టు 1న బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కీలక వడ్డీరేట్లలో కోత విదిస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం రెండు శాతం దరిదాపుల్లో స్థిరంగా ఉంటున్న నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 2021 జులైలో బ్రిటన్‌లో చివరిసారిగా ద్రవ్యోల్బణం రెండుశాతంగా నమోదైంది. కానీ క్రమంగా అది పెరుగుతూ 2022 నాటికి 11 శాతానికి చేరింది. దాంతో కీలక వడ్డీరేట్లను పెంచుతూ వచ్చారు. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో క్రూడాయిల్ ధర పెరగడంతో వడ్డీరేట్లలో మార్పులు చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ఖర్చులూ అధికమయ్యాయి. అయితే కొంతకాలం నుంచి క్రమంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతూ వస్తోంది. ప్రస్తుతం బ్రిటన్ ద్రవ్యోల్బణం 2శాతానికి దరిదాపుల్లోకి రావడంతో ఆగస్టు 1న



వడ్డీరేట్లను తగ్గిస్తారని నిపుణులు భావిస్తున్నారు. బ్రిటన్‌లో 5.25శాతం వడ్డీరేటు ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు ఛైర్మన్ జెరోమ్ ఫావెల్ మీడియాతో మాట్లాడుతూ, యుఎస్‌లో కీలకవడ్డీరేట్లను పెంచే పరిస్థితులు కనిపిం చడం లేదన్నారు. అయితే తగ్గిస్తారా? అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ వడ్డీ రేట్లను తగ్గించాలంటే మరికొన్ని నివేదికలు అవసరమన్నారు. జులైలో 30-31న జరిగే ఫెడ్ సమావేశంలో దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని మార్కెట్ భావిస్తుంది.

# తెలంగాణలో విన్‌ఫాస్ట్ కంపెనీ పెట్టుబడులు..


**న్యూఢిల్లీ, జులై 18:** తెలంగాణలో పెట్టుబడులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. అనేక సంస్థలతో చర్చలు జరుపుతోంది. సిఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దావోస్ పర్యటన సందర్భంగా పలు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. ఆ తర్వాత కూడా చాలా కంపెనీలతో ప్రభుత్వం చర్యలు జరుపుతోంది. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహానాల తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆసక్తి చూపుతోంది. బుధవారం తెలంగాణ సెక్రటేరి యట్‌లో విన్‌ఫాస్ట్ కంపెనీ భారత సిఇఒ ఫామ్ సాన్హ చౌ నేతృత్వం లోని ప్రతినిధుల



బృందం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో సమావేశం అయింది. హైదరాబాద్‌లో పెట్టుబడులపై వారు చర్చించారు. ప్రభుత్వ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, అర్బన్ మొబిలిటీలో సొల్యూషన్స్, భవిష్యత్‌లో నగరాల అభివృద్ధిపై మంత్రి వారితో మాట్లాడినట్లు తెలిసింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని శ్రీధర్ బాబు అన్నారు. వచ్చే 15 యేళ్లలో తెలంగాణ జనాభాలో సగం జనాభాకు హైదరాబాద్ నిలయంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్‌లో మౌలిక సదు పాయాలను అభివృద్ధి చేయడా నికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విశ్వ సనీయమైన భాగస్వాముల కోసం చూస్తున్నట్లు చెప్పారు. తాము హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు విన్‌ఫాస్ట్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. విన్‌ఫాస్ట్ ఇటీవలే తమిళనాడు లో ఎలక్ట్రిక్‌వాహనాల ఉత్పత్తి సంస్థను రూ.4వేల కోట్ల పెట్టుబడులతో ప్రారంభించిన విషయం విదితమే. తదుపరి విస్తరణలో భాగంగా తెలంగాణపై సంస్థ దృష్టిసా రించింది.

## 'నజారా'కు రూ.1,120 కోట్ల నోటీసులు!

**ముంబై, జులై 18:** ఇప్పటికే జిఎస్‌టి విధింపుతో గేమింగ్ కంపెనీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. తాజాగా నజారా టెక్నాలజీస్ కంపెనీకి చెందిన రెండు అనుబంధ సంస్థలు నోటీసులు అందుకున్నాయి. రూ.1,120 కోట్ల జిఎస్‌టి బకాయిల చెల్లింపునకు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జిఎస్‌టి డిమాండ్ నోటీసును స్వీకరించడం గురించి కంపెనీ తెలియ చేసింది. తమ రెండు అనుబంధ సంస్థలైన ఓపెన్ ప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, హలాప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమి టెడ్‌లకు ఈ నోటీసు అందిందని కంపెనీ తెలిపింది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇతో రెగ్యులేటరీ ఫైలింగ్‌లలో, కంపెనీ తన అనుబంధ సంస్థ ఓపెన్‌ప్లే టెక్నాలజీస్ 2017-18 నుంచి 2022-23 కాలానికి సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, కోల్‌కతా నుంచి 845.72 కోట్ల రూపా యల జిఎస్‌టి రీఫండ్‌ను అందుకుంది. కంపెనీకి చెందిన ఇతర అనుబంధ సంస్థ హాలాప్లే టెక్నాలజీస్ కూడా అదే కాలానికి రూ.274.21 కోట్ల జిఎస్‌టి బకాయిల కోసం కోల్‌కతాలోని జిఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ నుంచి నోటీసును అందుకుంది. రెండు అనుబంధ సంస్థలు తమ న్యాయ సలహాదారులు, పన్ను సలహాదారులతో భవిష్యత్తు చర్యలకు సంబంధించి నోటీసుపై చర్చిస్తున్నాయని కంపెనీ తన బిఎస్ఇ ఫైలింగ్‌లో తెలిపింది.




## ఆర్థికవృద్ధికి మేక్ ఇన్ ఇండియా..

**న్యూఢిల్లీ, జులై 18:** అంతర్జాతీయ వేదికపై భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో మేక్ ఇన్ ఇండియా చొరవ అనన్య సామన్యమని, ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. స్థానిక ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎలా ప్రభావం చూపుతున్నాయో అని చెప్పే విషయాన్ని మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దీనిని మోడీ రీ పోస్ట్ చేశారు. మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో ఫోటో షేర్ చేస్తూ, లోకల్ క్రాఫ్ట్ నుంచి గ్లోబల్ ఇంపాక్ట్ వరకు మేడ్ ఇన్ ఇండియా సక్సెస్ స్టోరీ అని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఉత్పత్తులు అద్భుతమైన ఆదరణ పొందుతున్నాయి. సైకిల్స్ నుంచి డిజిటల్ చెల్లింపుల వరకు ఇండియా వేగంగా దూసుకెళ్తోంది అంటూ ట్వీట్ చేసింది. మేక్ ఇన్ ఇండియా అనేది భారతదేశంలో ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి, సమీకరించడానికి పెట్టుబడులను ప్రోత్సహించడానికి కంపెనీలను రూపొందించడానికి, ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే ప్రారంభమైన ఓ చొరవ. ఈ కార్యక్రమం ఉద్యోగ కల్ప, నైపుణ్య పెరుగుదల కోసం 25 ఆర్థిక రంగాలను లక్ష్యంగా చేసుకుంది. అంతే కాకుండా భారతదేశాన్ని ప్రపంచ రూపకల్పన, ఉత్పత్తుల ఎగుమతులకు కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రారంభమైంది. 2014లో ప్రారంభమైన మేక్ ఇన్ ఇండియా తయారీ రంగం వృద్ధిరేటును సంవత్సరానికి 12 శాతం నుంచి 14శాతానికి పెంచడం. 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో మిలియన్ల అదనపు ఉత్పాదక ఉద్యోగాలను సృష్టించడం వంటి వాటిని లక్ష్యంగా పెట్టుకుంది. అనుకున్న విధంగానే తయారీ రంగంలో భారత్‌వేగంగా దూసుకుపోతోంది. దీన్ని మోడీ ప్రశంసించారు. ఒకప్పుడు ఇండియా 80శాతం మొబైల్ ఫోన్లను ఇతర దేశాల నుంచి దిగుతి చేసుకునేది. ఇప్పుడు 99.9శాతం మన దేశంలోనే తయారవుతున్నాయి. యూకే, ఆస్ట్రేలియా, ఇటలీ, సౌత్ ఆఫ్రికా మొదలైన దేశాలకు మేడ్ ఇన్ ఇండియా ఫోన్స్ ఎగుమతి అవుతున్నాయి. రక్షణ రంగాలకు సంబంధించిన ఉత్పత్తులు, స్పేస్, ఎలక్ట్రిక్ వెహికల్ సెక్టార్, సెమీ కండక్టర్ మొదలైన రంగాలలో గణనీయమైన పెట్టుబడులు సమకూరుతున్నాయి. బీహార్ రాష్ట్రంలో తయారైన బూట్లు, రష్యన్ ఆర్మీ ఉపయోగిస్తోంది. ఇది కూడా మేక్ ఇన్ ఇండియా చొరవతో భాగమే. గతేడాది బీహార్ ఏకంగా 10 లక్షల కంటే ఎక్కువ జతల బూట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.